LGTV

# లోకల్ గైడ్ తెలంగాణ

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com



లోకల్ గైడ్ తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో, నూతన ఆధునిక ఓరవడితో రెండు తెలుగు రాష్ట్రాల్లో విశేష పాఠకాదరణ పొందుతున్న లోకల్ గైడ్ - న్యూస్ పేపర్లో పనిచేయుటకు ఆసక్తి, అనుభవం గల స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, నియోజకవర్గ,మండల రిపోర్టర్లు కావలెను.

8977761499/ 8977761491



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 138, | పేజీలు -12 | శుక్రవారం - 04 - ఏప్రిల్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## చైనా ఆక్రమిస్తోందన్న రాహుల్.. ఒక్క ఇంచు పోలేదన్న ఎంపీ ఠాకూర్



భారత భూభాగానికి చెందిన 4 వేల చదరపు కిలోమీటర్ల స్థలాన్ని చైనా ఆక్రమించింది

అమెరికా విధిస్తున్న దిగుమతి సుంకాల వల్ల భారతీయ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుంది

2

## చెన్నైలో కార్ల్ మార్క్స్ విగ్రహం: సీఎం స్టాలిన్



2

కార్ల్ మార్క్స్ కాలంలోనే లేబర్ ఉద్యమం ఓ శతాబ్దం పాటు సాగింది

అసెంబ్లీలో రూల్ 110 కింద సుమోటో ప్రకటన

ప్రపంచ నేత కార్ల్ మార్క్స్‌కు ద్రవిడ మోడల్ ప్రభుత్వం నివాళి

## థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ



2

థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు

ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటన

ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' కూటమి సమావేశం

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై విచారణ ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా



2లో

- 400 ఎకరాల భూములపై హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం
- కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కోరిన అడ్వొకేట్ జనరల్
- మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ

## వక్ఫ్ బిల్లును లోక్‌సభలో 'బుల్‌డోజ్' చేశారు

- వక్ఫ్ బిల్లు విషయంలో తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉంది
- 12 గంటల పాటు చర్చించినప్పటికీ ప్రతిపక్షాల సభ్యులకు ఎక్కువగా మాట్లాడే అవకాశం ఇవ్వలేదు
- ఈ బిల్లు దేశ ప్రయోజనాలు, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మారుతుందంటూ ఆందోళన వ్యక్తం
- రాజ్యాంగాన్ని కేవలం కాగితానికి పరిమితం చేస్తూ మోదీ ప్రభుత్వం దేశాన్ని అగాధంలోకి నెడుతోంది



(లోకల్ గైడ్): ఢిల్లీ: వక్ఫ్ బిల్లును లోక్‌సభలో 'బుల్‌డోజ్' చేశారని కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా గాంధీ విమర్శించారు. వివాదాస్పద పరిస్థితులు, ఉద్రిక్త వాతావరణం మధ్య లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు- 2024 ఆమోదం పొందిందని అన్నారు. వక్ఫ్ బిల్లు విషయంలో తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందని సోనియా తెలిపారు. ఈ బిల్లును రాజ్యాంగంపై దారుణమైన మిగతా 2లో




## వక్ఫ్ సవరణ బిల్లు-2025 లోక్‌సభ ఆమోదం!

- అందరూ అంగీకరించాల్సిందే: అమిత్ షా
- యూపీఏ ప్రభుత్వ తప్పిదమే కారణం: కిరెణ్ రిజిజు
- ఈ బిల్లుకు అనుకూలంగా 288 మంది సభ్యులు ఓటు వేయగా, 232 మంది వ్యతిరేకించారు
- ఈ బిల్లుపై దాదాపు 12 గంటల పాటు సుదీర్ఘమైన చర్చ
- హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సభలోనే బిల్లు కాపీని చించేశారు

(లోకల్ గైడ్): ఢిల్లీ: నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న వక్ఫ్ (సవరణ) బిల్లు - 2025 లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ బిల్లుకు అనుకూలంగా 288 మంది సభ్యులు ఓటు వేయగా, 232 మంది వ్యతిరేకించారు. అంతకుముందు ఈ బిల్లుపై దాదాపు 12 గంటల పాటు సుదీర్ఘమైన చర్చ జరిగింది. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని విపక్ష ఇండియా కూటమి ఆరోపించగా, ప్రభుత్వం మాత్రం పారదర్శకత కోసమే ఈ బిల్లును తీసుకువచ్చామని సమర్థించుకుంది. మధ్యాహ్నం 12 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు జరిగిన వాడివేడి చర్చలో ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర పన్నిందని విపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సభలోనే బిల్లు కాపీని చించేశారు. అధికార ఎన్డీయే కూటమి ఎంపీలు మాత్రం ఈ బిల్లును సమర్థించారు. విపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని వారు ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. మిగతా 2లో



2లో

## హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా దంచికొడుతున్న వానలు

- సంగారెడ్డి, సిద్ధిపేట, నిజామాబాద్‌లోనూ కుంభవృష్టి
- భారీ వర్షం కారణంగా ప్రజలు ఉక్కపోత నుంచి ఊరట పొందుతున్నప్పటికీ.. అకాల వర్షంతో రైతన్నలు మాత్రం తీవ్ర ఇబ్బందులు

## ఇది హెచ్‌సీయూ విద్యార్థుల విజయం..



2లో

కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీం తీర్పుపై కేటీఆర్

విద్యార్థుల నిస్వార్థ నిరంతర స్ఫూర్తివంతమైన పోరాటం వల్లనే ఈ సానుకూల తీర్పు

400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ

## మంగళగిరిని టీడీపీ కంచుకోటగా మార్చుతా

- ఇచ్చిన మాట ప్రకారమే పేదలకు 'పట్టా'భిషేకం
- పేదలకు ఉచితంగా శాశ్వత గృహ పట్టాలు
- గోవిందు అనే వ్యక్తి కుటుంబానికి స్వయంగా పట్టా అందించిన మంత్రి లోకేశ్
- ముఖ్యమైన హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందని వెల్లడి



(లోకల్ గైడ్): మంగళగిరి: రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఉండవల్లిలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు ఉచితంగా శాశ్వత గృహ పట్టాలను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా, 15 సంవత్సరాలుగా కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న రాజమండ్రి గోవిందు కుటుంబానికి స్వయంగా వారి ఇంటికి వెళ్లి కొత్త బట్టలు పెట్టి శాశ్వత పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు 'పట్టా'భిషేకం చేస్తున్నామని, ముఖ్యమైన హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో అటవీ, దేవాదాయ, రైల్వే, ఇరిగేషన్ భూముల్లో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న ప్రజల కష్టాలను చూశానని, వారికి శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించానని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు మూడు విడతలుగా శాశ్వత పట్టాలు ఇవ్వాలని నిర్ణయించామని, మొదటి విడతలో 150 గజాల్లోపు ఉంటున్న 3 వేల మందికి పట్టాలు ఇస్తున్నామని, రెండో విడతలో ఎండోమెంట్స్, రైల్వే భూముల్లో నివసించేవారికి, మూడో విడతలో మిగిలిన వారందరికీ పట్టాలు అందజేస్తామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవడానికి గత ఐదేళ్లుగా తన సొంత నిధులతో 26 సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినట్లు లోకేశ్ తెలిపారు. ఉచిత తాగునీటి ట్యాంకర్లు, గ్రావెల్ రోడ్ల మిగతా 2లో

## 'గతంలో చంద్రబాబు బిల్లి రావుకు అప్పనంగా 400 ఎకరాలు కట్టబెట్టాడు...

- హెచ్‌సీయూ విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తాం
- వర్సిటీలో విద్యార్థులపై పోలీసులు దుందుడుకుగా వ్యవహరించవద్దు
- హెచ్‌సీయూకు సంబంధించిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదని స్పష్టం



(లోకల్ గైడ్): ఢిల్లీ: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని తెలిపారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. వర్సిటీలో విద్యార్థులపై పోలీసులు దుందుడుకుగా వ్యవహరించవద్దని సూచనలు చేశారు. అలాగే, హెచ్‌సీయూకు సంబంధించిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోదని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో మాట్లాడుతూ..'గతంలో చంద్రబాబు బిల్లి రావుకు అప్పనంగా 400 ఎకరాలు కట్టబెట్టాడు. భారత్ ఐఎంజీ బోగస్ మిగతా 2లో



## ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

- అనురాగ్ ఠాకూర్ చేసిన ఆరోపణలు తన ప్రతిష్టను దెబ్బతీశాయి
- నిరాధారమైన ఆరోపణలను నిరూపించాలని లేకుంటే ఠాకూర్ రాజీనామా చేయాలి
- వక్ఫ్‌బోర్డులు అవినీతి కేంద్రాలుగా మారాయని, వాటిని మార్చాల్సిన సమయం ఆసన్నమైంది

2లో

## అందుకే రెడ్ బుక్ పేరెత్తాను



- మంగళగిరిలో పట్టాల పంపిణీ కార్యక్రమం
- పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- రెడ్ బుక్ పేరు చెబితే వైసీపీ నేతలు బెంబేలెత్తుతున్నారని ఎద్దేవా



## మమతా బెనర్జీకి కోర్ట్ లో గట్టి ఎదురుదెబ్బ

- నియామక ప్రక్రియ పూర్తిగా అవకతవకలతో నిండిపోయిందని ధర్మాసనం స్పష్టం
- కలకత్తా హైకోర్టు రద్దు చేసిన 25,753 ఉపాధ్యాయ నియామకాలను సుప్రీం కోర్టు కూడా చెల్లనివిగా ప్రకటించింది
- మూడు నెలల్లోగా కొత్త నియామక ప్రక్రియ చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశం

2లో

## రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

- రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు
- వక్ఫ్ ఆస్తుల నిర్వహణపై కేంద్ర మంత్రి రిజిజు స్పష్టీకరణ
- వక్ఫ్ బోర్డులలో మహిళలకు ప్రాధాన్యం
- గిరిజన ఆస్తులకు రక్షణ కల్పిస్తూ వక్ఫ్ బిల్లు సవరణ
- ఇప్పటికే లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం

2లో



(లోకల్ గైడ్): ఢిల్లీ: కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నేడు రాజ్యసభలో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 12 గంటల సుదీర్ఘ చర్చ అనంతరం ఆమోదం పొందిన మరుసటి రోజే ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ పాటను ఆవిష్కరించిన పార్టీ అధినేత కేసీఆర్

- బండెనక బండి కట్టి - గులాబీల జెండ పట్టి బీఆర్ఎస్ రజతోత్సవ పాట
- రచయిత, గాయకుడు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి గానం
- నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు, కళారూపాల్ని రూపొందించాలి

2లో

## సునీతను ఏమైనా చేస్తారనే భయం నాలో ఉంది

- వివేకా హత్య కేసులోని నిందితులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారన్న షర్మిల
- అవినాశ్ బెయిల్ పై ఉండటం వల్లే సునీతకు న్యాయం జరగడం లేదని వ్యాఖ్య
- హత్య జరిగినప్పుడు అక్కడ అవినాశ్ రెడ్డి ఉన్నారన్న షర్మిల



(లోకల్ గైడ్): అమరావతి: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు గురించి ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి బెయిల్ పై బయట ఉంటూ సాక్షులను బెదిరిస్తున్నారని అన్నారు. వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా 2లో

# చైనా ఆక్రమిస్తోందన్న రాహుల్.. ఒక్క ఇంచు పోలేదన్న ఎంపీ ఠాకూర్

**(లోకల్ గైడ్):** న్యూఢిల్లీ: భారత భూభాగానికి చెందిన 4 వేల చదరపు కిలోమీటర్ల స్థలాన్ని చైనా ఆక్రమించినట్లు రాహుల్ గాంధీ ఆరోపించారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. అమెరికా విధిస్తున్న దిగుమతి సుంకాల వల్ల భారతీయ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిననున్నట్లు తెలిపారు. ఈ అంశాలపై ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని రాహుల్ డిమాండ్ చేశారు. జీరో అవర్‌లో ఎంపీ అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. బీజేపీ పాలనలో చైనాకు ఇంచు స్థలాన్ని కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే భారత భూభాగాన్ని చైనా ఆక్రమించినట్లు ఆరోపించారు. భారత్, చైనా మధ్య జరుగుతున్న 75వ దౌత్య వార్షికోత్సవ సంబరాలను రాహుల్ గాంధీ తప్పుపట్టారు. 4 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగంపై చైనా అడుగు వేసిందని, చైనీస్ అంబాసిడర్‌తో కలిసి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొనడం షాక్‌కు గురిచేసిందని, చైనా ఆక్రమించిన ఆ స్థలంలో ఏం జరుగుతోందని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. మన భూభాగాన్ని మనం వెనక్కి తీసుకోవాలన్నారు. అమెరికా విధిస్తున్న సుంకాల వల్ల ఆటో, ఫార్మా, వ్యవసాయ పరిశ్రమలపై ప్రభావం పడనున్నట్లు చెప్పారు. చైనా ఆక్రమించిన భూమి గురించి కానీ, అమెరికా విధిస్తున్న సుంకాల గురించి కానీ ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నదో ప్రభుత్వం వెల్లడించాలని రాహుల్ అడిగారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ కౌంటర్ ఇచ్చారు. ఎవరి హయాంలో ఆక్సాయ్ చిన్ ప్రాంతాన్ని చైనా ఆక్రమించిందని ప్రశ్నించారు. హిందీ-చీనీ భాయ్ భాయ్ అంటూనే వెన్నుపోటు పొడిచిందెవరని ప్రశ్నించారు. డోక్లామ్ సమయంలో చైనీస్ అధికారులతో సూప్ తాగిందెవరని అడిగారు. చైనా నుంచి డబ్బులు తీసుకున్న ఫౌండేషన్ ఎవరిదని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌కు ఆ డబ్బు వెళ్లిందా లేదా తెలియదన్నారు. మోదీ సర్కారు .. డోక్లామ్ వివాదానికి గట్టి సమాధానం ఇచ్చిందన్నారు. ఇండియన్ ఆర్మీ ఎదురుదాడి చేసిందన్నారు. సరిహద్దుకు వెళ్లి ప్రధాని అక్కడి బలగాల్లో మనోధైర్యం నింపారన్నారు. రక్షణ మంత్రి కూడా వెళ్లినట్లు చెప్పారు. ఇంచు స్థలం కూడా ఎవరూ ఆక్రమించలేదన్నారు. రాజకీయ లబ్ధి కోసం చైనాతో కుమ్మక్కై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు.

# చెన్నైలో కార్ల్ మార్క్స్ విగ్రహం: సీఎం స్టాలిన్

**(లోకల్ గైడ్):** చెన్నై: జర్మన్ తత్వవేత్త, సోషలిస్టు నేత కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని చెన్నైలో ప్రతిష్టించనున్నట్లు తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. కార్ల్ మార్క్స్ కాలంలోనే లేబర్ ఉద్యమం ఓ శతాబ్దం పాటు సాగింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సభ్యుడు పీకే మూకియా థీవర్ స్మారక భవనాన్ని మధురై జిల్లాలో నిర్మించనున్నట్లు సీఎం స్టాలిన్ చెప్పారు. అసెంబ్లీలో రూల్ 110 కింద సుమోటో ప్రకటన చేశారు. ప్రపంచ నేత కార్ల్ మార్క్స్‌కు ద్రవిడ మోడల్ ప్రభుత్వం నివాళి అర్పించనున్నట్లు తెలిపారు. మార్క్స్ ఓ విజనరీ నేత అని, ఉద్యమకారుడని, కమ్యూనిజం ఫిలాసఫీని రూపొందించారని, ప్రపంచ కార్మికులను ఏకం చేశారని ఆయన అన్నారు.

# థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ

**(లోకల్ గైడ్):** ఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం థాయ్ రాజధాని బ్యాంకాక్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానికి అక్కడ ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం లభించింది. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్ర ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ థాయ్ పర్యటకు వెళ్లారు. ఆ దేశంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఇక థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

### కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై

# విచారణ ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా

**(లోకల్ గైడ్):** హైదరాబాద్: హైదరాబాద్ నగరంలోని కంచ గచ్చిబౌలి భూములపై తదుపరి విచారణను తెలంగాణ హైకోర్టు ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది. 400 ఎకరాల భూములపై ప్రభుత్వానికి, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)కు మధ్య వివాదం నెలకొన్న విషయం విదితమే. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లపై నిన్న వాదనలు విన్న హైకోర్టు, ఒక్కరోజు పనులను నిలిపివేయాలంటూ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. విచారణను నేటికి వాయిదా వేసింది. ఈ పిటిషన్లపై ఈరోజు మరోసారి విచారణ చేపట్టింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని అడ్వొకేట్ జనరల్ న్యాయస్థానాన్ని కోరారు. అడ్వొకేట్ జనరల్ విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు కంచ గచ్చిబౌలి భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని నిన్న జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా దంచికొడుతున్న వానలు

**(లోకల్ గైడ్):** హైదరాబాద్: తెలంగాణలో పలు జిల్లాలలో వాతావరణం ఒక్కసారిగా మారింది. గురువారం మధ్యాహ్నం నుంచి ఉరుములతో, మెరుపులతో భారీగా వర్షం ఎడతెరిపి ఇవ్వకుండా దంచికొడుతోంది. దీంతో రోడ్లపై నీరు ఏరులై పారుతోంది. భారీ వర్షం కారణంగా ప్రజలు ఉక్కపోత నుంచి ఊరట పొందుతున్నప్పటికీ.. అకాల వర్షంతో రైతన్నలు మాత్రం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల్లో భారీ వర్షం పడుతుండగా.. సంగారెడ్డి, సిద్ధిపేట, నిజామాబాద్‌లోనూ కుంభవృష్టి కురిసింది. హైదరాబాద్‌లో భారీ వర్షం కారణంగా రోడ్లు నీట మునిగాయి. పంజాగుట్ట-ఖైరతాబాద్ ప్రధాన రహదారిపై మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలిపోయింది. అయితే ఈ ప్రమాదం నుంచి ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. భూ ఉపరితలం వేడెక్కడం, ద్రోణి ప్రభావంతో క్యుములో నింబస్ మేఘాలు ఏర్పడి వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ ముందస్తు ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఉత్తర తెలంగాణతో పాటు పలు జిల్లాల్లో వానలు పడుతున్నాయి. నిజామాబాద్ జిల్లాలో చాలా చోట్ల ఏకధాటిగా రెండు గంటలపాటు వాన కురవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. శ్రీశైలంలోనూ నాన్ స్టాప్‌గా వానపడడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. మరోవైపు నాగర్‌కర్నూల్‌లో పిడుగు ధాటికి ఇద్దరు మహిళలు మృతి చెందారు. మరో మూడు నుంచి నాలుగు రోజులపాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. అయితే క్యుములో నింబస్ కారణంగా.. ఉత్తర తెలంగాణకు వడగండ్లు, ఉరుములు మెరుపులతోనూ వానలు పడొచ్చని హెచ్చరిస్తోంది. అకాల వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని రైతులకు అధికారులు ముందస్తు సూచనలు చేశారు. అయినప్పటికీ కొన్ని చోట్ల పంటలు నాశనం కాగా, కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దైనట్లు తెలుస్తోంది.

# ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

**(లోకల్ గైడ్):** న్యూఢిల్లీ : బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ తనపై చేసిన భూకబ్జా ఆరోపణలు నిరూపిస్తే.. తాను రాజీనామా చేస్తానని రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జునఖర్గే సవాల్ విసిరారు. అనురాగ్ ఠాకూర్ చేసిన ఆరోపణలు తన ప్రతిష్టను దెబ్బతీశాయని.. తనపై చేసిన నిరాధారమైన ఆరోపణలను నిరూపించాలని లేకుంటే ఠాకూర్ రాజీనామా చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. కాగా, బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ వక్ఫ్ సవరణ బిల్లుపై లోక్‌సభలో చర్చ సందర్భంగా కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శించారు. వక్ఫ్‌బోర్డులు అవినీతి కేంద్రాలుగా మారాయని, వాటిని మార్చాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. భూముల్ని కాంగ్రెస్ వక్ఫ్‌బోర్డులకు అప్పనంగా అప్పగించందని ఠాకూర్ విమర్శించారు. తాజాగా ఈ అంశంపై కాంగ్రెస్ మరోసారి దేశంలో గందరగోళ వాతావరణాన్ని సృష్టిస్తోందని ఆరోపించారు.

# మమతా బెనర్జీకి కోర్ట్ లో గట్టి ఎదురుదెబ్బ

**(లోకల్ గైడ్):** ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో మమతా బెనర్జీ సర్కారుకు సుప్రీంకోర్టు భారీ షాక్ ఇచ్చింది.ఆ కేసులో దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. గతంలో కలకత్తా హైకోర్టు రద్దు చేసిన 25,753 ఉపాధ్యాయ నియామకాలను సుప్రీం కోర్టు కూడా చెల్లనివిగా ప్రకటించింది. నియామక ప్రక్రియ పూర్తిగా అవకతవకలతో నిండిపోయిందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ పోస్టులకు సంబంధించి చేపట్టిన నియామక ప్రక్రియ మలినపడిందని ధర్మాసనం ఆక్షేపించింది.ఆలోచించి ఆ నియామకాల ద్వారా కొలువులు సాధించిన దివ్యాంగులు యథావిధంగా తమ ఉద్యోగాలు చేసుకోవచ్చని తీర్పునిస్తున్నట్లు తెలిపింది. మూడు నెలల్లోగా కొత్త నియామక ప్రక్రియ చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది.

సెలక్షన్ టెస్ట్

ఈ కుంభకోణంపై గతేడాది ఏప్రిల్‌లో కలకత్తా హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ (ఎస్ ఎల్ ఎస్ టి ) టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియామక ప్రక్రియ చెల్లదని స్పష్టం చేసింది. ఆ పరీక్షతో జరిపిన నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించింది. అంతేగాక, దీనికింద ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు తమ వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలని వెల్లడించింది. ఈ క్రమంలోనే తీర్పుపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ నేపథ్యంలోనే దీనిపై విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం ఫిబ్రవరి 10న తీర్పును రిజర్వ్‌లో పెట్టి తాజాగా వెలువరించింది. ఇక, ఈ కుంభకోణంపై మరింత సమగ్ర దర్యాప్తు జరపాలని గతంలోనే హైకోర్టు సీబీఐని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ దీదీ సర్కారు పిటిషన్ దాఖలు చేసింది.

సెలక్షన్ పరీక్ష

ఎయిడెడ్,ప్రభుత్వ ప్రాయోజిత, పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష చేపట్టింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా పరీక్ష రాశారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చారు. కానీ, ఈ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, దీనిపై దర్యాప్తు చేపట్టాలని న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి.కుంభకోణానికి సంబంధించిన కేసులో మాజీ విద్యాశాఖ మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత పార్థా ఛటర్జీని ఈడీ అరెస్టు చేసింది.ముఖ్యంగా సీజేఐ సంజీవ్ ఖన్నా,జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం.ఈ కేసులో వాస్తవాలను పరిశీలించామని, మొత్తం ఎంపిక ప్రక్రియలో అవకతవకలు, మోసం ఉన్నాయని పేర్కొంది.

# మంగళగిరిని టీడీపీ కంచుకోటగా మార్చుతా

మొదటి పేజి తరువాయి



ఉచిత తాగునీటి ట్యాంకర్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణం, కరోనా సమయంలో ఆక్సిజన్, టెలీ మెడిసిన్ సేవలు, ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథాలు, యువత కోసం క్రీడా పోటీలు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రజలు తనపై నమ్మకంతో 91 వేల భారీ మెజారిటీతో గెలిపించారని, ఇది తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. మంగళగిరిలో 50 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం ద్వారా పార్కులు, రైతు బజార్లు అభివృద్ధి చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పైప్ లైన్ ద్వారా గ్యాస్ వంటి ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయని, శ్మశాన వాటికలు అభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. త్వరలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని, చేనేతలకు కామన్ ఫెసిలిటీ సెంటర్, స్వర్ణకారులకు జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్కు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంగళగిరిని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఇది హెచ్‌సీయూ విద్యార్థుల విజయం..

**(లోకల్ గైడ్):** హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి పర్యావరణ పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల విజయం. విద్యార్థుల నిస్వార్థ నిరంతర స్ఫూర్తివంతమైన పోరాటం వల్లనే ఈ సానుకూల తీర్పు వచ్చింది. కంచ గచ్చిబౌలి భూముల పరిరక్షణ కోసం మద్దతు ఇచ్చిన ఉద్యమకారులు, సెలబ్రెటీలు, పర్యావరణ ప్రేమికులు, మీడియా, సోషల్ మీడియా.. ప్రతి ఒక్కరికీ విద్యార్థుల తరపున ధన్యవాదాలు అని కేటీఆర్ పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది. ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నెల 16న తదుపరి విచారణ చేపట్టనుంది సుప్రీంకోర్టు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగిన సంగతి తెలిసిందే. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొద్దని ఆదేశించిన కోర్టు.. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరారు. ఈ మేరకు కోర్టు కేసును వాయిదా వేసింది.

# అందుకే రెడ్ బుక్ పేరెత్తాను

**(లోకల్ గైడ్):** మంగళగిరి: రెడ్ బుక్ పేరు చెప్పగానే వైసీపీ నాయకులు బెంబేలెత్తుతున్నారని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఒకరికి గుండెపోటు వచ్చిందని, మరొకరు బాత్రూమ్ లో పడి చేయి విరగ్గొట్టుకున్నారని వ్యంగ్యం ప్రదర్శించారు. తాను రెడ్ బుక్ పేరెత్తితే వైసీపీ నేతలు గగ్గోలు పెడుతున్నారని, చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుందని లోకేశ్ స్పష్టంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేసిందని, తాము అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. తాము ప్రతిపక్ష నేత ఇంటి గేటుకు తాళ్లు కట్టలేదని, తప్పుడు కేసులు బనాయించడం లేదని వ్యాఖ్యానించారు.

తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే రెడ్ బుక్ పేరు చెప్పా

కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35 వేల మంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్టచేతబట్టుకొని వలసలు వెళ్లారు. యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాటమేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సీబీజీ ప్లాంటు ఏర్పాటుచేశాం. అక్కడ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50 వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమ రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దానిపై రిలయన్స్ డైరక్టర్ స్పందించి 50 ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరవు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి ప్రాజెక్టులు తెస్తుంటే వైసీపీ వారికి కడుపు మంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిని రెడ్ బుక్ లోకి ఎక్కిస్తానని చెప్పా.

జగన్ కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు

సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ సెక్యూరిటీ జగన్ కు కల్పించాం. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు, ప్రతిపక్షంలోకి వెళ్ళిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్ కు లేదు. ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కడుంది? ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్లు ఆయన నివసించే ప్రాంతంలో ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు? పైగా ఆయన ఇంటిదారి కోసం పేదోళ్ల ఇళ్లను కూల్చారు. పేదలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదని స్పష్టంచేశారు.

### బీఆర్ఎస్ రజతోత్సవ పాటను

# ఆవిష్కరించిన పార్టీ అధినేత కేసీఆర్

హైదరాబాద్ : బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. రచయిత, గాయకుడు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి గానం చేసిన బండెనక బండి కట్టి - గులాబీల జెండ పట్టి బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత కేసీఆర్ గురువారం ఎర్రవెల్లి నివాసంలో ఆవిష్కరించారు. నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు, కళారూపాల్ని రూపొందించాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ రసమయికి సూచించారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లును లోక్‌సభలో 'బుల్‌డోజ్' చేశారు

మొదటి పేజి తరువాయి



ఈ బిల్లును రాజ్యాంగంపై దారుణమైన దాడిగా ఆమె అభివర్ణించారు. దేశ రాజకీయాల్లో తీవ్ర వివాదానికి కారణమైన వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎగువ సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమైంది. గురువారం ఉదయం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోనియా గాంధీ మాట్లాడారు. లోక్‌సభ ప్రొసీడింగ్స్‌ను బుల్‌డోజ్ చేశారని ఆరోపించారు. 12 గంటల పాటు చర్చించినప్పటికీ ప్రతిపక్షాల సభ్యులకు ఎక్కువగా మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. ఈ బిల్లు దేశ ప్రయోజనాలు, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మారుతుందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. నేడు ఈ బిల్లు ఎగువ సభ ముందుకు రాబోతోందని.. ఇక్కడ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పార్టీ సభ్యులకు సూచించారు. ప్రతిపక్ష పార్టీల సమన్వయంతో రాజ్యసభలో ఈ బిల్లును తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కేవలం కాగితానికి పరిమితం చేస్తూ మోదీ ప్రభుత్వం దేశాన్ని అగాధంలోకి నెడుతోందని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడమే బీజేపీ ప్రధాన ఉద్దేశమని సోనియాగాంధీ ఆరోపించారు. భారత దేశాన్ని తమ నిఘా నేత్రంగా మార్చుకోవాలని మోదీ ప్రభుత్వ ఉద్దేశాన్ని బహిర్గతం చేయాలని నేతలకు సూచించారు. కాగా, వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించిన విషయం తెలిసిందే. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ఈ బిల్లును కేంద్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో ప్రవేశపెట్టగా.. 12 గంటల పాటు అంటే అర్ధరాత్రి 12 వరకూ దీనిపై చర్చ సాగింది. అనంతరం ఓటింగ్ జరిగింది. ఈ బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు వేశారు. 232 మంది దీన్ని వ్యతిరేకించారు. అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఈ బిల్లుకు ఓటింగ్ ద్వారా ఆమోదం లభించింది. నేడు రాజ్యసభ ముందుకు ఈ బిల్లు రాబోతోంది.

### 'గతంలో చంద్రబాబు బిల్లి రావుకు అప్పనంగా

# 400 ఎకరాలు కట్టబెట్టాడు...

మొదటి పేజి తరువాయి



'గతంలో చంద్రబాబు బిల్లి రావుకు అప్పనంగా 400 ఎకరాలు కట్టబెట్టాడు. భారత్ ఐఎంజీ బోగస్ కంపెనీ అని నాటి ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆ భూములను రద్దు చేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడారు. ఆ వెంటనే భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకోకుండా, ప్రైవేటు వారికి లాభం కలిగేలా ఉపేక్షించింది. ప్రైవేటు వారికే ఆ భూములు కట్టబెట్టేలా బీఆర్ఎస్ పని చేసింది. మేం అధికారంలోకి రాగానే హైకోర్టు, సుప్రీంకోర్టులో పోరాటం చేసి 400 ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోగలిగింది. ఆ భూములతో హైటెక్ సిటీ ప్రాజెక్టును విస్తరించి ఐటీ కంపెనీలకు అప్పగిస్తాం. హెచ్‌సీయూకు సంబంధించిన ఇంచు భూమిని కూడా మేము తీసుకోము. పర్యావరణాన్ని, జీవజాలాన్ని కాపాడుతాం. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తాం. విద్యార్థులపై పోలీసులు అనుచితంగా వ్యవహరించవద్దు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో అక్కడున్న విద్యార్థులను కొందరు రెచ్చగొడుతున్నారు. అభివృద్ధి కోసమే భూములను వినియోగిస్తాం. హెచ్‌సీయూకు ఇప్పటికే వేరే భూములను బదలాయించారు' అని చెప్పుకొచ్చారు.

# రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



మొదటి పేజి తరువాయి

వక్ఫ్ ఆస్తులను ముస్లిమేతరులు నిర్వహిస్తారనే తప్పుడు అభిప్రాయాన్ని ప్రతిపక్షాలు వ్యాప్తి చేస్తున్నాయని, అందులో నిజం లేదని రిజిజు స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు భారీ భూ బ్యాంకును కలిగి ఉన్నప్పటికీ ముస్లిం సమాజం ఎలా బాధపడుతోందో సచార్ కమిటీ నివేదిక పేర్కొన్న వైనాన్ని ఆయన ఉటంకించారు. రాజ్యసభలో రిజిజు మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2013లో వక్ఫ్ బిల్లుకు సవరణలు చేసిందని, ఆ తప్పులను తాము తాజాగా చేసిన సవరణలు ఎలా సరిదిద్దుతాయో కూడా వివరించి చెప్పారు. వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని 2013లో సెలెక్ట్ కమిటీ అంగీకరించిందని, దేశంలోనే ఇది మూడవ అతిపెద్ద భూ యజమానిగా ఉన్నప్పటికీ, మైనారిటీ వర్గానికి ప్రయోజనం చేకూర్చేందుకు వనరులను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైందని అన్నారు. వక్ఫ్ బోర్డుల కూర్పు గురించి వివరిస్తూ... కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో వక్ఫ్ బోర్డుల పాలకవర్గాల్లో మహిళా సభ్యులను చేర్చడానికి సంబంధించి ఒక ముఖ్యమైన సంస్కరణను తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. కేంద్ర వక్ఫ్ మండలిలో 10 మంది సభ్యులు ఉంటారని, అందులో ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని, నలుగురు వ్యక్తులు భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి వంటి జాతీయ స్థాయి ప్రముఖులు ఉంటారని కిరణ్ రిజిజు వివరించారు. రాష్ట్రాల్లోని వక్ఫ్ బోర్డులో 11 మంది సభ్యులు ఉంటారని, అందులో ముగ్గురు ముస్లిమేతరులు ఉండవచ్చని, ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు. వక్ఫ్ బోర్డులోని సెక్షన్ 40ను రద్దు చేశామని, దీని ద్వారా ఏ ఆస్తి అయినా తమదేనని మతపరమైన సంస్థ క్లెయిమ్ చేసే అధికారం ఉండేదని తెలిపారు. ప్రభుత్వ భూమిని వక్ఫ్ క్లెయిమ్ చేయకూడదని, షెడ్యూల్డ్ తెగల ఆస్తులను మార్చడానికి వీల్లేదని, వాటిని వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించకూడదని స్పష్టం చేశారు. ఈ మేరకు రెండు పెద్ద సవరణలను చేశామని రిజిజు రాజ్యసభకు తెలియజేశారు.

# సునీతను ఏమైనా చేస్తారనే భయం నాలో ఉంది

మొదటి పేజి తరువాయి





వివేకా హత్య కేసులోని సాక్షులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివేకా కూతురు సునీత ప్రాణాలకు కూడా రక్షణ లేదని షర్మిల అన్నారు. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు సునీతను ఏమైనా చేస్తారనే భయం తమలో ఉందని చెప్పారు. ఇటీవల తనకు కొన్ని విషయాలు తెలిశాయని... అవి తనను ఆలోచింపజేస్తున్నాయని అన్నారు. సునీతకు ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పారు. అవినాశ్ బెయిల్ రద్దు చేయాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ లో పలు విషయాలను పేర్కొందని షర్మిల తెలిపారు. విచారణ అధికారులను అవినాశ్ పిలిపించుకుని బెదిరించినట్టు అఫిడవిట్ లో ఉందని... తప్పుడు రిపోర్టుపై అధికారులతో అవినాశ్ సంతకాలు చేయించినట్టు ఉందని చెప్పారు. అవినాశ్ బెయిల్ పై ఉండటం వల్లే సునీతకు న్యాయం జరగడం లేదని అన్నారు. వివేకాను సునీత, ఆమె భర్త చంపించినట్టు తప్పుడు రిపోర్టు ఇచ్చారని తెలిపారు. హత్య జరిగినప్పుడు ఘటనాస్థలిలో ఉన్నది అవవినాశ్ రెడ్డేనని చెప్పారు.

# వక్ఫ్ సవరణ బిల్లు-2025 లోక్‌సభ ఆమోదం!

మొదటి పేజి తరువాయి

ఎగువ సభలో దీనిపై చర్చ కోసం 8 గంటల సమయం కేటాయించారు. అనంతరం ఓటింగ్ నిర్వహించనున్నారు. రాజ్యసభలో కూడా ఎన్డీయేకు తగినంత మెజారిటీ ఉండటంతో ఈ బిల్లు అక్కడ కూడా సులువుగా ఆమోదం పొందే అవకాశం ఉంది.

- యూపీఏ ప్రభుత్వ తప్పిదమే కారణం: కిరెణ్ రిజిజు

వక్ఫ్ (సవరణ) బిల్లు -%2025ను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు బుధవారం మధ్యాహ్నం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన చర్చలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి మధ్య తీవ్రమైన వాగ్వాదం చోటుచేసుకుంది. ముస్లింల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎన్డీయే పేర్కొనగా, ఈ బిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు తీవ్రంగా ఆక్షేపించాయి. ఈ బిల్లు పేరును ఉమ్మీద్ (యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫీషియన్సీ అండ్ డెవలప్‌మెంట్ -యూఎంఈఈడీ)గా మారుస్తున్నట్లు రిజిజు ప్రకటించారు. చర్చను ప్రారంభిస్తూ తాము ప్రతిపాదించిన సవరణలు లేకపోతే పార్లమెంటు భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా పరిగణించాల్సి వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ఆలిండియా ముస్లిం డెమొక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్) చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్, పార్లమెంటు భవనం.. దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తుల్లో భాగమేనని వ్యాఖ్యానించిన నేపథ్యంలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లు కేవలం వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు సంబంధించినదని, ముస్లింల మత విశ్వాసాల్లో ఎలాంటి జోక్యం చేసుకోబోదని రిజిజు స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ సంఘం (జేపీసీ) ద్వారా సుదీర్ఘంగా చర్చలు జరిపామని, జేపీసీ సూచించిన అనేక సవరణలను అంగీకరించామని ఆయన తెలిపారు. అయినప్పటికీ, విపక్షాలు అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన విమర్శించారు. యూపీఏ హయాంలో వక్ఫ్ చట్టానికి చేసిన మార్పుల వల్లనే ఈ సమస్యలు వచ్చాయని, ఆ చట్టాన్ని ఇతర చట్టాలకు అతీతంగా మార్చేశారని, అందుకే ఈ సవరణలు తప్పనిసరి అయ్యాయని రిజిజు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏ మత సంస్థల వ్యవహారాల్లోనూ జోక్యం చేసుకోదని ఆయన హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో వక్ఫ్ ఆస్తులు భారతదేశంలోనే ఉన్నాయని, వాటిని పేద ముస్లింల సంక్షేమానికి మాత్రమే ఉపయోగించాలని, అలా జరిగేలా చూడటమే ఈ బిల్లు లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నవారెవరో, వ్యతిరేకిస్తున్నవారెవరో దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ తరఫున గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ రిజిజు వాదనను తీవ్రంగా ఖండించారు. ఈ బిల్లు రాజ్యాంగ మౌలిక స్వరూపంపై దాడి అని ఆయన అభివర్ణించారు. రిజిజు చర్చకు సమాధానమిస్తూ మైనారిటీలకు భారతదేశం కంటే సురక్షితమైన దేశం ప్రపంచంలో లేదని అన్నారు. అత్యల్ప సంఖ్యాకులైన పార్సీలు కూడా ఇక్కడ సగర్వంగా జీవిస్తున్నారని ఆయన ఉదాహరించారు.

- అందరూ అంగీకరించాల్సిందే: అమిత్ షా

వక్ఫ్ బిల్లు విషయంలో దేశంలో గందరగోళం సృష్టించేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. ముస్లింలను భయపెట్టి వారిని ఓటు బ్యాంకుగా మార్చుకున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ బిల్లు ముస్లింల మత సంబంధిత అంశాల్లో జోక్యం చేసుకుంటుందన్న ఆరోపణలను ఆయన ఖండించారు. భారత ప్రభుత్వం మరియు పార్లమెంటు చేస్తున్న చట్టాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. యూపీఏ నిర్ణయం వల్ల ఢిల్లీలోని ల్యూటెన్స్ జోన్‌లో కేవలం 25 రోజుల్లో 123 ఆస్తులు వక్ఫ్ ఆస్తులుగా మారిపోయాయని ఆయన తెలిపారు. ఇలాంటి అవకతవకలను సరిదిద్దడం, వక్ఫ్ భూములు మరియు ఆస్తుల నిర్వహణ పూర్తిగా ప్రజాస్వామికంగా మరియు పారదర్శకంగా జరిగేలా చూడటమే ఈ తాజా బిల్లు యొక్క ఉద్దేశ్యం అని ఆయన స్పష్టం చేశారు. ఓటు బ్యాంకు కోసం చట్టాలు చేయడం మోదీ ప్రభుత్వానికి అలవాటు లేదని ఆయన తేల్చిచెప్పారు. పౌరుల వ్యక్తిగత మరియు ప్రభుత్వ ఆస్తులన్నింటినీ పరిరక్షించడం తమ బాధ్యత అని ఆయన అన్నారు. కేవలం వక్ఫ్ ఆస్తి అని ప్రకటించినంత మాత్రాన ఎవరి భూమీ వక్ఫ్ భూమిగా మారకుండా తగిన రక్షణలను ఈ బిల్లు కల్పిస్తుందని ఆయన వివరించారు. అనంతరం బీజేపీతో పాటు విపక్షాల నుంచి పలువురు సభ్యులు అర్ధరాత్రి వరకు బిల్లుపై మాట్లాడారు. ఓటింగ్ ద్వారా బిల్లు ఆమోదం పొందిన తర్వాత విపక్షాలు ప్రతిపాదించిన అనేక సవరణలు ఒక్కొక్కటిగా వీగిపోయాయి. - చర్చకు రాహుల్ గైర్హాజరు కీలకమైన వక్ఫ్ (సవరణ) బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చకు .. ఓటింగ్‌కు విపక్ష నేత రాహుల్ గాంధీ హాజరు కాలేదు. ఆయన సోదరి , వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా బుధవారం సభకు రాలేదు. ఉదయం సభలో ఆయన పార్టీ ఎంపీలతో బిల్లుపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించినప్పటికీ, చర్చలో పాల్గొనరాదని రాహుల్ నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్‌కు కేటాయించిన సమయంలో గౌరవ్ గొగోయ్, ఇతర పార్టీ ఎంపీలు మాట్లాడారు.

## జగిని టెక్స్ టైల్స్ వారి "చలివేంద్రం " ప్రారంభం..




నల్లగొండ జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్ ) : జగిని టెక్స్ టైల్స్ మరియు జగిని దంత వైద్య శాల సంయుక్తగా నిర్వహిస్తున్న చలివేం ద్రాన్ని 12 వ బె టాలియన్ ప్రాంగణం నందు కే.వీరయ్య కమాండెంట్ ప్రారంభించారు. కమాండెంట్ మాట్లాడుతు జగిని వెంకన్న సామాజిక సేవల పట్ల,మా ఆఫీస్ ప్రాంగణం లో విజిటర్స్ కూర్చోవటానికి బెంచీలు ఏర్పాటు చేయటం కూడా వారి సేవల గురించి హర్షం వ్యక్తపరుస్తు అభినందనించారు. జగిని టెక్స్ టైల్స్ అధినేత వెంకన్న మాట్లాడుతు గత పదమూడు సంవత్సరాలనుండి పట్టణ ప్రధాన కూడళ్ళలో పదకొండు చలివేంద్రంలు నిర్వహిస్తున్నమని మరియు ఇతర సామాజిక సేవలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.. మా జగిని దంత వైద్య శాల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేస్తునమని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఆదిత్య, అసిస్టెంట్ కమాండెంట్.వెంకన్న నర్సింగ్, మరియు ఆంజనేయ రెడ్డి, ఆర్ ఐ లు కృష్ణ అర్జున్ రావు,రాజు,యుగంధర్,ప్రవీణ్,%=ూ×% లు,నాగరాజు,కృష్ణ మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

## సామాజిక న్యాయ సాధన వారోత్సవాలను జయప్రదం చేయండి-సిఐటియు



నల్లగొండ జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్ ) : భారత కార్మికోద్యమ నేత కామ్రేడ్ బీటీ రణదీవే వర్ధంతి ఏప్రిల్ 6 నుండి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సమాజంలో స్వేచ్ఛ సమానత్వం కుల వివక్షకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుల వర్ధంతి జయంతుల సందర్భంగా ఏప్రిల్ 6 నుండి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో సామాజిక న్యాయ సాధన కార్యక్రమాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. అందులో భాగంగా నల్గొండ జిల్లాలో అన్ని యూనియన్లు మండల కేంద్రాల్లో ఏప్రిల్ 6 బీటీ రణదీవే వర్ధంతి, 8,910 తేదీల్లో సామాజిక సంఘీభావ పండ్ సేకరణ, 10న విమల రణదీవే జయంతి, 11న మహాత్మా జ్యోతిబాపులే జయంతి, 13న సామాజిక న్యాయసాధన బైక్ ర్యాలీలు,14న అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించాలని కోరారు.

## యూనివర్సిటీ భూములను అక్రమంగా లాక్కోవడం ప్రభుత్వానికి తగదు

నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ) : యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామనే పేరుతో యూనివర్సిటీ భూములను అక్రమంగా లాక్కోవడం ప్రభుత్వానికి కళ%శీ%కమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు. డోర్నకల్ సిపిఐ మండల కార్యవర్గ సమావేశం పట్టణ కేంద్రం లోని అశోక భవన్ లో జరగగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన నాలుగు వందల ఎకరాల భూమిని అమ్మి యువతకు ఉద్యోగాల కల్పన చేస్తామని ,సాంకేతిక అంశాలను అడ్డం పెట్టుకుని భూమిని లాక్కోవడం అన్యాయమని ,కొన్ని వందల సంవత్సరాల క్రితం నుండి ఉన్నటువంటి మొక్కలను ,జంతువులను, పక్షులను తొలగించి పర్యావరణానికి తీవ్ర విఘాతాన్ని కలిగించడం ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనమని ఈ ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని,విద్యార్థులపై అమానుషంగా లాటి చార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు, అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిజంగా పేదవాడి కడుపు నింపుతుందని దీని పట్ల సిపిఐ హర్షం ప్రకటిస్తూ ,రీసైక్లింగ్ బియ్యం పంపిణీ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పథకాన్ని నిరంతరం కొనసాగించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు మండల కార్యదర్శి తుర్క రమేష్, కే ప్రబేష్, జన్నె స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఆటిజం అవగాహన దినోత్సవం అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రోజు, ఇది ఏటా ఏప్రిల్ 2న జరుపుకుంటారు



హైదరాబాద్, ప్రతినిధి. (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 3: దీనిని ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ ఏ ఎస్ డిఅని కూడా పిలుస్తారు. ఇది ప్రజలు ఎలా సంభాషిస్తారో, నేర్చుకుంటారో మరియు ప్రవర్తిస్తారో ప్రభావితం చేస్తుంది. ఏ ఎస్ డి ఉన్న వ్యక్తుల మెదడు పనితీరులో తేడాలు ఉంటాయి, అవి వారి ప్రవర్తన సామాజిక పరస్పర చర్యలను ప్రభావితం చేస్తాయి. ఆటిజం 3 సంవత్సరాల వయస్సు ముందు కనిపిస్తుంది మరియు ఒక వ్యక్తి జీవితాంతం కొనసాగుతుంది. నీలోఫర్ ఆసుపత్రిలో ప్రపంచ ఆటిజం దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం సమాజానికి ఆటిజం గురించి అవగాహన కల్పించడం. ఇది పిల్లలలో ఆటిజం లక్షణాలను ముందుగానే గుర్తించడంలో కుటుంబాలకు సహాయపడుతుంది, ఇది వీలైనంత త్వరగా చికిత్స ప్రారంభించడానికి వీలు కల్పిస్తుంది. జరిగిన కార్యక్రమంలో ఆటిజంతో బాధపడుతున్న పిల్లలతో వారి మెదడులను ఉత్తేజపరిచే కార్యకలాపాలను చేయించారు. వాటిని సాధన చేయడం వల్ల వారు మెరుగుపడతారు, ఇది వారి రోజువారీ కార్యకలాపాలు మరియు జీవనశైలిని నిర్వహించడానికి సహాయపడుతుంది. నీలోఫర్ ఒక ప్రధాన ఆసుపత్రి కాబట్టి, ఈ ఆసుపత్రిలో ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా మందికి అవగాహన కల్పించడంలో ఉపయోగపడుతుంది. ఇది తల్లిదండ్రులు తమ ఆటిజం పిల్లలకు సరైన మార్గంలో ఎలా సహాయం చేయాలో నేర్చుకోవడానికి సహాయపడింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తల్లిదండ్రులందరూ నీలోఫర్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమము నేలపరు ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగింది

# దేవస్థానం ఆదాయం ఆలయ అభివృద్ధికా..?కమిటీలకా..?

- పాత, కొత్త కమిటీలు గ్రామస్తులకు లెక్కలు చెప్పకపోవడానికి ఆంతర్యం ఏంటి..?

- ప్రభుత్వ పెద్దలు, ఎమ్మెల్యే, అధికారులు పట్టించుకోని దేవాలయం ఆదాయం, ఆలయ అభివృద్ధికి తోడ్పడే విధంగా చూడాలి



వరంగల్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ) : వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవుని కళ్యాణం, పట్నాలు ఒగ్గు పూజారులచే నిర్వహించబడును. అదేవిధంగా ఈ సంవత్సరం 2025 సంక్రాంతి కూడా జాతర నిర్వహించడం జరిగినది. అయితే ఈ ఆలయానికి గత పది సంవత్సరాల నుండి గ్రామంలోని పెద్దలచే కమిటీ వేసి ఆ కమిటీ ఆధ్వర్యంలోజాతర నిర్వహించడం జరుగుతుంది. గడచిన పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం చేత బీఆర్ఎస్ నాయకులే కమిటీ అధ్యక్షునిగా కొనసాగినారు కానీ ఆలయానికి సంబంధించిన లెక్కలు గ్రామానికి, గ్రామ ప్రజలకు తెలియపరచలేదు. గత సంవత్సరం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామంలోని కాంగ్రెస్ పెద్దలు కమిటీ కోసం ఎమ్మెల్యే దగ్గర కుస్తీ పడి బీఆర్ఎస్ నాయకులతో గొడవపడి కాంగ్రెస్ పార్టీ నాయకున్ని కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకొని కాంగ్రెస్ నాయకులు కమిటీ సభ్యులుగా రెండు సంవత్సరాల నుండి కొనసాగుతున్నారు. వారు కూడా ఆలయానికి సంబంధించిన లెక్కలు గ్రామ ప్రజలకు తెలియపరచలేదు. కనీసం ఈ సంవత్సరం ఒగ్గు పూజారులకు ఇచ్చే వాటా విషయంలో కూడా స్పష్టత లేకుండా వారికిచ్చే వాటా మొత్తం కూడా ఇవ్వలేదనే ఆరోపణ కూడా గ్రామస్తుల నుండి వినబడుతున్నది. ఈ సంవత్సరం ఉగాది పర్వదినం రోజు కూడా దేవాలయ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయకుండా,భక్తులు అసౌకర్యాల నడుమ భక్తులు దర్శనం చేసుకుంటుంటే మళ్లీ ఒగ్గు పూజారులే కలగజేసుకొని ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఇప్పటికైనా వర్ధన్నపేట ఎమ్మెల్యే కలగజేసుకొని కొత్త కమిటీని నియమించేటప్పుడు ఎంత శ్రద్ధ చూపారో అదే విధంగా దేవుని సొమ్మును దేవుని ఆలయ అభివృద్ధికి చెందే విధంగా గ్రామస్తులకు లెక్కలు చూపి ఆలయ అభివృద్ధి చేయాలని గ్రామస్తులు,భక్తులు వేడుకుంటున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్, (లోకల్ గైడ్ ) : జిల్లాలోని వర్ని మండలం జాకోరా, జలాల్పూర్ గ్రామాలలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని సేకరించారు, ట్రక్ షీట్స్ వచ్చాయా, బిల్ టాగ్ అయ్యిందా, కొత్త గన్నీ బ్యాగులు అందాయా అని ఆరా తీశారు. గత ఏడాది ఇదే సీజన్ లో ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు, ఈసారి రైతులు ఎన్ని బస్తాల



ధాన్యం తరలించేందుకు అవకాశం ఉంది అని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నుండి వివరాలు సేకరించారు. కొనుగోలు కేంద్రాలకు కాకుండా రైతులు ఎవరైనా ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్నారా? అని కలెక్టర్ ప్రశ్నించగా, అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉండడంతో కొంతమంది రైతులు ధాన్యం తడిచిపోతుందనే ఉద్దేశ్యంతో పచ్చి ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారని, అత్యధిక మంది కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తెస్తున్నారని స్థానిక అధికారులు సమాధానం ఇచ్చారు. తేమ కొలిచే యంత్రం ద్వారా ధాన్యం తేమ శాతాన్ని, క్యాలిపర్ సహాయంతో ధాన్యం నిర్ణీత కొలతలతో కూడి ఉన్నదా లేదా అని స్వయంగా పరిశీలించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా, సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని, అన్ని కేంద్రాలకు అవసరమైన మేర తూకం యంత్రాలను సమకూర్చాలని, గన్నీ బ్యాగుల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం నిల్వలను వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించేందుకు సకాలంలో లారీలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను



ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో నమోదు చేయాలని అన్నారు. తరుగు, కోతలు వంటి వాటికి ఆస్కారం లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని, ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. కాగా, రోడ్లపై పెద్ద ఎత్తున ధాన్యం ఆరబెట్టడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం, కుప్పలుగా చేసి నిలువ ఉంచడం వల్ల ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఖాళీ స్థలాలు, మైదాన ప్రాంతాలలో ధాన్యం ఆరబెట్టుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఒకవేళ ఖాళీ స్థలాలు అందుబాటులో లేని పక్షంలో, ధాన్యం కోతలు పూర్తయిన వరి చేలను ధాన్యం ఆరబెట్టుకునేందుకు వినియోగించుకునేలా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్, (లోకల్ గైడ్ ) : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సంద ర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సంద ర్శన జరి పారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందో బస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తది తరులు ఉన్నారు.

## రేషన్ దుకాణాలలో స్టాక్ వివరాల పట్టికను విధిగా ప్రదర్శించాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నిజామాబాద్, (లోకల్ గైడ్ ) : చౌక ధరల దుకాణాలలో స్టాక్ వివరాలతో కూడిన పట్టికను విధిగా ప్రదర్శించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. గురువారం ఆయన వర్ని మండలం జలాల్పూర్ గ్రామంలోని 8 వ నెంబర్ రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. మొత్తం ఎన్ని కుటుంబాలు ఆహార భద్రతా కార్డులు కలిగి ఉన్నాయి, ఇప్పటివరకు ఎంతమందికి బియ్యం పంపిణీ పూర్తయ్యింది, ఇంకా ఎంతమందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాల గురించి రేషన్ డీలర్ కాశీరాంను ప్రశ్నించి, స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. రేషన్ షాపులోని బియ్యం నిల్వలు, వాటి నాణ్యతను పరిశీలించారు. స్టాక్ వివరాల పట్టిక కనిపించకపోవడంతో కలెక్టర్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేద కుటుంబాల వారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్న నేపథ్యంలో పారదర్శకత కోసం రేషన్ దుకాణాలలో తప్పనిసరిగా స్టాక్ వివరాల పట్టికను ప్రదర్శించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ షాపులలో విధిగా దీనిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని తన వెంట ఉన్న డీఎస్ఓ అరవింద్ రెడ్డిని ఆదేశించారు. ఆయా షాపులకు ఎంత పరిమాణంలో బియ్యం నిల్వలు కేటాయించబడినాయి, ఎంత మంది కార్డులు కలిగి ఉన్నారు, ఎంత మందికి బియ్యం పంపిణీ పూర్తయ్యింది, ఇంకనూ ఎంత పరిమాణంలో బియ్యం స్టాక్ మిగిలి ఉంది తదితర అన్ని వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించేలా చూడాలన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు, అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, స్థానిక అధికారులు ఉన్నారు.

## దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ముందుకెళ్లాలి

బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



నిజామాబాద్, ఏప్రిల్ 03 (లోకల్ గైడ్ ) ::దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి అందరికీ అనుసరణీయమని వక్తలు పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. కలెక్టరేట్లో ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకలకు అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు దొడ్డి కొమురయ్య పోరాట తెగువ అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సహాయ అధికారి నర్సయ్య, సి. గంగాధర్, కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి తొండకూరు దేవన్న,సలహాదారు మోపాల్ నరసయ్య, గంగాధర్, మోహన్, అశోక్, శ్రీనివాస్, గణేష్ష, మాయావర్ రాజేశ్వర్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయిన వృద్ధ మహిళను వారి కుటుంబానికి అప్పగించిన నల్గొండ టూ టౌన్ పోలీసులు




నల్లగొండ జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్ ) : నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మతిస్థిమితం కోల్పోయిన వృద్ధ మహిళ కనబడింది. స్థానికుల సమాచారంతో స్పందించిన పోలీసులు ఆమెను తమ సంరక్షణలోకి తీసుకున్నారు. నల్గొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు ప్రాథమిక విచారణలో ఆమె తన కుటుంబ సభ్యుల వివరాలను గుర్తించలేకపోవడంతో సామాజిక మాధ్యమం ద్వారా పోలీసుల కృషి ద్వారా కుటుంబ సభ్యులను గుర్తించి, మహిళను వారికి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారి కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ సందర్భంగా నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ ఎర్ర సైదులు మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు సేవలో అంకితభావంతో పనిచేస్తూ, ఇలాంటి సందర్భాల్లో సహాయం అందించేందుకు ముందుంటారని అన్నారు. ఎవరైనా ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న వ్యక్తులను గమనించినట్లయితే, తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఉమా, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరావు , సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి



నల్లగొండ జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్ ) : దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం, యాదవ సంఘం, కుల సంఘాలు వివిధ పార్టీల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో అశోక్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల యాదవ్ లు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం రైతాంగ పోరాటం చేసిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య నల్లగొండ జిల్లా వాసి అన్నారు .ఇప్పుడు జనగామ జిల్లాలు జన్మస్థలం, వారు తెలంగాణ తొలి అమరుడు, తెలంగాణకు స్ఫూర్తి ప్రదాత కావడం గర్వకారణంగా ఉందని అన్నారు. దడ్డు కొమురయ్య జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఎల్వి యాదవ్ బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అల్లి సుభాష్ యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య గారి జయంతిని అధికారికంగా నిర్వహించడం అర్హనీయమే కానీ దాన్ని నామ్ మాత్రం చేయడం ఇది సబబు కాదు ఇప్పటికైనా ఇకనుంచి ఇలాంటి తప్పిదాలు చేయకూడదని ఇకనుంచి ప్రభుత్వాలు కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు వారు మార్గదర్శకులుగా ఈ తెలంగాణకు దిక్సూచిగా ఉన్నటువంటి వారి జయంతి నీ నామ్ మాత్రం చేయడం ఇది సరైన పద్ధతి కాదు అనడం జరిగింది ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ బీసీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి పద్మ యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్ జిల్లాయువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ల కృష్ణ శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ బహిష్కృత్ భారత్ కు నేటికి 98 ఏళ్ళు...

### జర్నలిజంలో తిరుగులేని అంబేద్కర్ పాత్ర...


बहिष्कृत भारत.

(లోకల్ గైడ్ ) : భారత దేశంలో స్వతంత్ర ఉద్యమ కాలంలో అంబేద్కర్ పోరాటంపై పత్రికలు చేస్తున్న దాడులు చేస్తున్న కాలం. ఆలా అంబేద్కర్ కొత్త పత్రిక ఏర్పాటు కు సన్నద్ధం అయ్యారు. 1927 ఏప్రిల్ 3న బహిష్కృత భారత్ పక్ష పత్రిక ను మారాఠి భాషలో తీసుకు వచ్చారు. ఇలా ఈరోజు తో 98 ఏళ్ళు పూర్తి అయ్యాయి. అంతకు ముందే మొట్ట మొదటిసారి 1920 జనవరి 31 న మూక్ నాయక్ పత్రిక ను స్థాపించారు. నాలుగేళ్ల పాటు కొనసాగింది. ఆ తరువాత 1927 ఏప్రిల్ 3న మరాఠి భాషలో బహిష్కృత భారత్ పక్ష పత్రిక ను ఏర్పాటు చేసారు. ఈ పత్రిక కూడా రెండేళ్ల పాటు నడిచి అప్పుల కారణంగా ఆగిపోయింది. ప్రభాకర్ గాజబియే సంపాదకత్వంలో మొదలు అయిన ఈ పత్రిక చివరి సంచిక 1929 నవంబర్ 19 న విడుదల అయింది. ఆలా అంబేద్కర్ మార్గదర్శకత్వంలో 1928 జూన్ 29 న సమత పక్ష పత్రిక 1930 నవంబర్ 24న జనతా పక్ష పత్రిక లు నడిచాయి. చివరకు అంబేద్కర్ సారథ్యంలో 1956 ఫిబ్రవరి 4న ప్రబుద్ధ భారత్ పత్రిక ను మొదలు పెట్టారు. ఇదే చివరి పత్రిక అయింది. ఇలా అంబేద్కర్ జర్నలిస్టుగా 1920 నుంచి 1956 వరకు 36 సంవత్సరాలు పాటు నిరంతరాయంగా కొనసాగింది.

బహిష్కృత భారత్ పాత్ర...

అంబేద్కర్ 1927 లో చేసిన ఉద్యమాలు దేశంలోనే రెండు వైపుల చరిత్రకి ఎక్కాయి. ఒకటి బ్రిటిష్ పాలన, రెండోది బ్రాహ్మణ పాలన కు సవాల్ గా మారాయి. 1927 జనవరి 1న భీమా కోరేగావ్ లో మహార్ పోరాట వీరుల చరిత్ర వెలికి తియ్యడం, మహాడ్ చెరువు సత్యాగ్రహంతో మహాడ్ చెరువు నీళ్లు తాగడం, మనుస్మృతిని దహనం చేయడం, అదే ఏటా బొంబాయి శాసన మండలికి ఎంపిక కావడం లాంటి కీలక పరిణామాలు జరిగాయి. వీటి ప్రభావంతో ద్విజుల నియంత్రణలో ఉన్న పత్రికల్లో అంబేద్కర్ పై, అయన ఉద్యమాలపై తప్పుడు ప్రచారం మొదలు పెట్టాయి. వీటికి విరుగుడుగా అంబేద్కర్ అంబేద్కర్ బహిష్కృత భారత్ పత్రికను ఏర్పాటు చేసి తన ఉద్యమాలు, బ్రిటిష్ పాలన, దేశంలో పరోక్షంగా బ్రాహ్మణ పాలన గురుంచి రచనలు చేశారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### – వర్ధన్నపేట ఎస్సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్



వరంగల్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ) : రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎస్సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్ అన్నారు. ఈ సందర్బంగా మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని అందుకే నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కింద రాజీవ్ యువ వికాసం పథకం తెచ్చి వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నామని , 6 వేల కోట్లతో చేపట్టనున్న ఈ పథకం ద్వారా 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీల నిరుద్యోగులకు లబ్ధి చేకూరనుంది అన్నారు. ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు ఋణం మంజూరు చెయ్యనున్నారని, 60 నుండి 80 శాతం వరకు రాయితీ తో ఈ ఋణాలను మంజూరు చేయనున్నారని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గత ఏ ప్రభుత్వాలు చేయని విధంగా నిరుద్యోగ యువత ఉపాధి కోసం ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి,జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,సీతక్క కు ,సురేఖ కు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తహసిల్దార్ విజయసాగర్



వరంగల్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ) : ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ డీలర్లు సన్న బియ్యాన్ని పంపిణీ చేయాలని సూచించారు. గురువారం రోజున వర్ధన్నపేట మండలంలోని రామారం గ్రామంలోని 13,14 రేషన్ షాపులలో, ఇల్లంద గ్రామంలోని 18,19 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వర్ధన్నపేట తహసిల్దార్ విజయసాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ కార్డులోని ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ డీలర్లు లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిబంధనల ప్రకారం పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ హసీఫ్, ఇల్లంద పంచాయతీ కార్యదర్శి రామారావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, కాంగ్రెస్ గ్రామల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

- రూ.870 కోట్ల నుండి రూ.2 వేల 229 కోట్లకు బ్యాంకు టర్నోవర్ ను పెంచాం.

ఉమ్మడి జిల్లాలో 19 శాఖలుగా ఉన్న డిసిసిబి బ్యాంక్ సేవలను, 32 శాఖలుగా సేవలు అందజేస్తున్నాం.

- టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు.




వరంగల్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ) : హన్మకొండ నక్కలగుట్టలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) కార్యాలయంలో తెలంగాణ సహకార శాఖ వారి ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలా ఆధారిత వ్యవస్థ పై, సహకార సంఘాల అభివృద్ధి పై నిర్వహించిన రెండు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా రవీందర్ రావు మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికై దేశ వ్యాప్తంగా కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సహకార శాఖ వారు నిర్వహించిన ఈ రెండు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో గర్వకారణం అన్నారు. సహకార సంఘాలు కూడా వ్యాపారాలు విస్తరించుకుని రైతు ఉత్పత్తిదారుల సంస్థ లాగా పని చేయాలని దీనిద్వారా సంఘాలు లాభాలను గడించాలని అన్నారు..సహకార సంఘాల సాధారణ సేవా కేంద్రాలుగా అన్ని సేవలు మీ సేవ మాదిరి అందిస్తూ రైతులకు దగ్గర కావాలని అన్నారు. దీర్ఘ కాళిక ఋణాలు అందించి అధిక ఆదాయాన్ని రైతులకు చేకూర్చే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రతిరోజూ డేటా ఎంట్రీ చేస్తూ ఆర్థిక క్రమశిక్షణను కలిగి ఉండాలని తెలిపారు. మా బ్యాంకు టర్నోవర్ 870 కోట్ల నుండి 2 వేల 229 కోట్లకు చేరడం జరిగింది. %చీూా% 7.55% నుండి 2.21% తీసుకుని రావడం జరిగింది. ఉమ్మడి జిల్లాలో 19 శాఖలుగా ఉన్న డిసిసిబి బ్యాంక్ సేవలను ఇప్పుడు 32 శాఖలుగా సేవలు అందజేస్తున్నాం. మా యొక్క నందనం సొసైటీ ద్వారా సూపర్ మార్కెట్ నీ విజయవంతంగా నడుపుతున్నాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని పథకాలను రైతులకు అందిస్తూ సంఘాల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ ఎండీ %ఖఎచీ% అన్నపూర్ణ,నాబార్డ్ డీడీఎం చంద్ర శేఖర్,ఉమ్మడి జిల్లా సహకార అధికారులు సంజీవ రెడ్డి,నీరజ, రాజేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,వాల్య నాయక్,వెంకటేశ్వర్లు, సర్దార్ సింగ్, డిసిసిబి సీఈఓ వజీర్ సుల్తాన్,డిసిసిబి డైరెక్టరు జగన్ మోహన్ రావు,హరి ప్రసాద్, యాదగిరి రెడ్డి,పాక్స్, డిసిసిబి అధికారులు,ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా పాలనలో విద్యార్థులపై లాఠీచార్జి సిగ్గుచేటు..

హెచ్‌సీయూ భూమిపై ప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే పోరాటం ముదురుతుందని హెచ్చరిక..

ప్రజా భూమి కాపాడే వరకు పోరాటం ఆగదంటూ..

ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ స్పష్టం..

పోలీసుల అదుపులో విద్యార్థి నాయకులు సెక్రటేరియట్ వద్ద ఉద్రిక్తత..



షాద్ నగర్ : (లోకల్ గైడ్ ) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) పరిధిలోని 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వేలం వేయకూడదని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహించిన "చలో సెక్రటేరియట్" కార్యక్రమంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరుతూ విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించగా, పోలీసులతో ఘర్షణ చోటుచేసుకుంది. విద్యార్థులు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేస్తూ, భూమిని యూనివర్సిటీకి రిజిస్టర్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఆందోళనను అణచివేయడానికి ప్రయత్నించగా, విద్యార్థి సంఘాల నాయకులు వారిని తీవ్రంగా ప్రశ్నించారు. ఈ క్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి రాథోడ్ ఆకాష్ నాయక్ సహా పలువురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి, బేగం బజార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ తీరును ఖండిస్తూ, ప్రజల ఆస్తిని వేలం వేయడం అన్యాయమని ఆరోపించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే 400 ఎకరాల భూమిని హెచ్‌సీయూకు రిజిస్టర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఉస్మానియా యూనివర్సిటీ విడుదల చేసిన అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేని యెడల ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుతాం అని హెచ్చరించారు. పోలీసుల లాఠీచార్జిపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. "మహిళలను కూడా చూడకుండా లాఠీచార్జి చేయడం సిగ్గుచేటు," అని వ్యాఖ్యానించారు. ఈ ఘటనలో కొంతమంది విద్యార్థులు స్పృహ తప్పి పడిపోయారని సమాచారం. ప్రజాస్వామ్యంలో విద్యార్థులపై దౌర్జన్యం జరగడం గర్హనీయమని వారు అన్నారు. ఈ ఆందోళనలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కుమార్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వంశి వర్ధన్ రెడ్డి, జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రావణి, ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ గౌడ్, చింత వెంకటేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చైతన్య, నల్గొండ జిల్లా కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి...

## వాల్మీడి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి (లోకల్ గైడ్ ) : జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వాల్మీడి గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈనెల 06న జరగబోయే శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఈరోజు ఆలయ పరిసరాల్లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అధికారులు, పోలీస్ శాఖ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, భక్త సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..వాల్మీడి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ప్రతి ఏడాది వేలాది మంది భక్తులను ఆకర్షించే పవిత్ర ఉత్సవమని, భక్తులు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.



హనుమకొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ) : మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా మండలం ల్యాదెళ్ల గ్రామంలో సాగునీటి పారుదల శాఖ భవనాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో వి- హబ్ సహకారంతో ఏర్పాటు చేయనున్న పరకాల స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ సందర్శించారు. మహిళల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో నెలకొల్పాల్సిన మౌలిక వసతులు, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని గురించి ఏర్పాట్లను గురించి డిఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ త్వరలో ప్రారంభించనున్న మహిళల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో కావాల్సిన అన్ని వనరులు, సదుపాయాలను అధికారులు త్వరగా సమకూర్చాలన్నారు. మహిళలకు వివిధ ఉపాధి అంశాల గురించి తెలియజేసేందుకు శిక్షణ కేంద్రంలో అనువుగా భవనం ఉండాలన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో మహిళలు ఆర్థిక పురోగతిని సాధించేందుకు శిక్షణా కార్యక్రమాలు అందించే ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, ఆర్డీవో డాక్టర్ కె నారాయణ తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని 18 మేకలు మృతి ..

### సోలిపూర్ బైపాస్ రైల్వే బిడ్జ్ సమీపంలోని చోటు చేసుకున్న ఘటన..



షాద్ నగర్ : (లోకల్ గైడ్ ) : రైలు ఢీకొని 18 మేకలు మృత్యువాతపడ్డాయి. ఈ సంఘటన సోలిపూర్ రైల్వే బైపాస్ బ్రిడ్జ్ సమీపంలోని బుధవారం సాయంత్రం జరిగింది. షాద్ నగర్ పురపాలిక పరిధిలో సోలిపూర్ గ్రామానికి చెందిన గడ్డం కృష్ణయ్య యాదవ్ కు చెందిన మేకలను బుధవారం మేత మేపటానికి తీసుకెళ్లారు..సాయంత్రం తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో రైలు వేగంగా వెళ్తుండటంతో ఆ శబ్దానికి భయపడిన మేకలు రైలు పట్టాలపైకి పరుగులు తీశాయి.ఆ రైలు ఢీకొనడంతో 18 మేకలు మృతి చెందాయి.. రైలుపట్టాలపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ఈ మేకల విలువ సుమారు రూ. 3లక్షలు వరకు ఉంటుందని గడ్డం కృష్ణయ్య యాదవ్ తెలిపారు. మేకలు చనిపోవడంతో తాను జీవనోపాధి కోల్పోయానని శోకసంద్రంలో మునిగిపోయారు.

## గుర్తు తెలియని వ్యక్తి కి రైలు ఢీ..చికిత్స పొందుతూ మృతి..



### వ్యక్తి యొక్క వివరాలు తెలిస్తే షాద్ నగర్ రైల్వే పోలీసులని సంప్రదించండి..

షాద్ నగర్ : (లోకల్ గైడ్ ) : గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీ కొన్న ఘటన కాశి రెడ్డిగూడా రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది..ఈ వ్యక్తి వయస్సు సుమారు 30 సంవత్సరాలు కలవు. నిన్న సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో కాచిగూడ వెళ్లే డెమో రైలు ఢీకొనగా తలకు బలమైన గాయాలు కావడంతో షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియాకు తరలించడంతో చికిత్స పొందుతూ కాసేపటి క్రితం మృతి చెందడం జరిగింది..ఇతడి యొక్క వివరాలు తెలిస్తే షాద్ నగర్ రైల్వే పోలీస్ లను సంప్రదించండి.. సెల్ నెంబర్ : 9848090 426...

## సోనియా, రాహుల్ గాంధీ లతో ప్రత్యేకంగా మాట్లాడిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్ : (లోకల్ గైడ్ ) : కాంగ్రెస్ అధినేతలు సోనియాగాంధీ రాహుల్ గాంధీ లను గురువారం టీ కాంగ్రెస్ నేతలు ప్రత్యేకంగా కలుసుకున్నారు. టీ కాంగ్రెస్ నేతల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈరోజు ఉదయం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ లను కలుసుకొని వారిని పలకరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కొండా సురేఖ అదేవిధంగా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తదితర ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కరాచలనం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ సోనియా గాంధీలు తెలంగాణ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ అభివృద్ధిపై పలువురాలను అడిగి తెలుసుకున్నారు..

# వామపక్ష విద్యార్థి సంఘంల ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో సెక్రటేరియట్ లో అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణిచివేయలేరు..

ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్..

యూనివర్సిటీ 400 ఎకరాల భూమి నీ యూనివర్సిటీ కి కేటాయించాలి...

ఉస్మానియా యూనివర్సిటీ లో ఇచ్చిన అప్రజాస్వామిక సర్కులర్ వెంటనే వెనక్కి తీసుకోవాలి..

చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో భాగంగా %ూఖ×% నాయకుల అరెస్ట్ లు..

అక్రమ అరెస్ట్ లతో ఉద్యమన్ని ఆపలేరు..



షాద్ నగర్ : (లోకల్ గైడ్ ) : 400 ఎకరాల భూమిని భవిష్యత్తు తరాలకు యూనివర్సిటీ అభివృద్ధి కోసం లేకుండా చేసి వేలకోట్ల రూపాయలకు అమ్మి రాష్ట్ర ఖజానా నింపుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యాహరిస్తుంది..దీన్ని అడ్డుకున్న నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం తీవ్రంగా కండిస్తున్నాము..400 ఏకరాలాల్లో మూగజీవాలు జాతీయ జంతువు రాష్ట్ర పక్షి జింకలు నెమల్లు ఇతర జీవా లు బుల్డోజర్ల సప్పుడుకు పరుగేడుతూ చావు బ్రతుకుల మధ్య కొట్టుమీట్టాడుతున్నవి లో వున్నా 400 ఎకరాల భూమిని యూనివర్సిటీ అభివృద్ధి కోసం కేటాయించాలి..


# యువతకు దొడ్డి కొమరయ్య ఆదర్శం కావాలి..

పోరాటయోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య..

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు..

కడ్తాలలో మాజీ మంత్రి హరీష్ రావుతో కలిసి కొమరయ్య చిత్రపటానికి నివాళులు..

నివాళులర్పించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..



షాద్ నగర్ : (లోకల్ గైడ్ ) : రంగారెడ్డి జిల్లా కడ్తాల మండల కేంద్రంలో మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సి నవీన్ రెడ్డి,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దొరలు, భూస్వాములు రైతులపై చేస్తున్న దౌర్జన్యానికి ఎదురునిలిచి, భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. కొమురయ్య జయంతిని గత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. నేటి యువత కొమురయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని అన్యాయంపై పోరాడాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య తెలంగాణలో దొరలు, భూస్వాముల దౌర్జన్యానికి ఎదురునిలిచి ప్రాణాలను అర్పించారన్నారు. తెలంగాణ సమాజంలో అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం మహనీయుల స్ఫూర్తితోనే వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఉప్పల వెంకటేష్ మాజీ జెడ్పిటిసి దశరథ్ ఎంపీపీలు తదితరులు నివాళులు అర్పించారు..

# నరేంద్రమోడీ ప్రవేశ పెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన..

బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కొక్కళ్ళ కుమారస్వామి గుప్త..




షాద్ నగర్ : (లోకల్ గైడ్ ) : కేశంపేట్ మండల పరిధిలో కొండారెడ్డిపల్లి గ్రామంలో ఉచిత పేదల సన్నబియ్యం పథకాన్ని బీజేపీ పార్టీ సీనియర్ నాయకు కొక్కళ్ల కుమారస్వామి గుప్తా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆరు సంవత్సరాల నుండి ఉచిత బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే పేదల ఆరోగ్యం కోసం ఆయుష్మన్ భారత్,యువత ఉపాధి కోసం పి ఎం జె వై గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకోసం ఉపాధి హామీ పథకంలో భాగంగా 307 రూపాయలు పెంచారు..పట్టణ ప్రాంత వీది వ్యాపారులకోసం ముద్రయోజన పథకం ఇలా ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకే చేందుతూన్నదని అలాగే ఎన్నో ఏళ్ళ కల రామమందిర నిర్మాణం ఆర్టికల్ 370 ఈమధ్య వాక్స్ బోర్డ్ బిల్లును లోక్సభలో ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈకార్యక్రంలో బీజేపీ నాయకులు పల్లె ఆంజయ్య, కానుగుల మహేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## జేపీసీ సభ్యులు ఎంపీ డీకే అరుణమ్మ కి ధన్యవాదాలు..

**తెలియజేసిన బీజేపీ రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి..**



షాద్ నగర్ : (లోకల్ గైడ్ ) : భారత ప్రధాని నరేంద్ర మోడీకి మరియు జేపీసీ కమిటీ సభ్యులు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినబీజేపీ రంగారెడ్డి జిల్లా నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ వక్స్ బోర్డ్ బిల్లు సవరణ ఆమోదం ఎంతో ఆనందనియమని వ్యక్తం చేశారు..భారతదేశంలో ప్రభుత్వ భూముల కన్నా వక్స్ బోర్డ్ భూములు మూడో స్థానంలో ఉందని. ఆ భూములను కొంతమంది మైనార్టీ పెద్దలు మాత్రమే అనుభవిస్తున్నారని బీద మైనార్టీలకు అన్యాయం జరుగుతూ వస్తుందని ఈ సవరణతో బీద మైనారిటీలకు కూడా న్యాయం జరుగుతుందని వ్యక్తం చేశారు.. భారతదేశంలో ఒకే న్యాయం అనే చట్టాన్ని విరుద్ధంగా బక్స్ బోర్డ్ వారికి అనుకూలంగా ఉన్నది..అప్పటి రాజకీయ స్వార్ధలకు అనుకూలంగా మైనార్టీలకు ప్రత్యేకమైన హోదా ఇవ్వడం ఎంతో దురదృష్టం..ఈ సవరణతో ప్రజలందరూ సంబరాలు జరుపుతూన్నారని అన్నారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే భూములు గుంజుకోవడం, ప్రాజెక్టులను ఆపేయడం..

కెసిఆర్ జిడిపి పెంచితే, రేవంత్ రెడ్డి గుండాయిజన్ని పెంచారు..

అమ్ముడు తప్ప, అభివృద్ధి లేదు..

కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్..

కడ్తాల్ లో దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావు..

పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..





షాద్ నగర్ : (లోకల్ గైడ్ ) : కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే భూములను గుంజుకోవడం, ప్రాజెక్టులను నిలిపివేయడం, పేద ప్రజల సొమ్మును దోచుకోవడం అని మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గాంధీ శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించినట్లు, కేసీఆర్ గారు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిందని చెప్పారు. అందుకే కేసీఆర్ 125 అడుగుల అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసారని పేర్కొన్నారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టారని,సేవాలాల్ మహరాజ్ ను ఎవ్వరూ పట్టించుకోలేదని,ఎస్టీల గురించి ఆలోచించలేదని, కేసీఆర్ సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ, ఏకైక నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. ఎస్టీ పిల్లలు చదువుకోవడానికి పది శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ ది అని, బంజారాహిల్స్ లో బంజారాభవన్ కట్టి ఆత్మగౌరవం పెంచింది కేసీఆర్ అని, తండాలను గ్రామ పంచాయతీలు చేసి మా తండాలో మా రాజ్యం నినాదాన్ని నిజం చేసిందని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ ఇంటింటికి నల్లా పెట్టి స్వచ్ఛమైన నీరు అందించి తెలంగాణ మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చి, మాయ చేసి అధికారంలోకి వచ్చిందని, ఏడాదిన్నర రేవంత్ పాలన చూస్తే అంతా సగం సగం ఆగం ఆగం మాదిరిగా ఉందని దుయ్యబట్టారు. ఒక్క పథకం అమలు కాలేదు, ఏది ప్రజలకు అందలేదు, అసెంబ్లీ బయట అబద్దాలు, అసెంబ్లీలో లోపల అబద్దాలు చెప్పిన రేవంత్ రెడ్డి,రుణమాఫీ ఏమైందని అడిగితే దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పాడని దుయ్యబట్టారు. రేవంతు ఓట్లు నుంచి గండి మైసమ్మ మాత్రం తప్పించుకునారు అని చమత్కరించారు. రేవంత్ మాటలు నమ్మిన రైతులు రెండు లక్షల రుణం తెచ్చుకొని మాఫీ కాకపోవడంతో మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లమల్ల అడవుల నుంచి వచ్చినోడివి అయితే నీ నిజాయితీ ఏమైందని, పాలమూరు బిడ్డవు అయితే నీ పౌరుషంఎక్కడికి పోయిందని, వానాకాలం రైతు బంధు 8వేలు ఎగ్గొట్టడం తో పాటు యాసంగిలో నాలుగు వేల కోట్లు ఎగ్గొటిందని తీవ్రస్థాయిలో ఆరోపించారు. కరోనా వచ్చినా కూడా కేసీఆర్ రైతు బంధు ఆపలేదనే విషయం రాష్ట్ర రైతులకు తెలుసని, నెలా నెలా పింఛన్ ఆపలేదని అన్నారు. కేసీఆర్ జిడిపి పెంచితే, రేవంత్ గుండాయిజం పెంచి పోషిస్తున్నాడని, కేసీఆర్ తలసరి ఆదాయం పెంచితే, ఆయన కుటుంబ ఆదాయం పెంచెందుకు ఆసక్తి చూపుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆదాయాన్ని లూటీ చేసి, అన్ని వర్గాల ప్రజలను రోడ్డున పడేశారని అన్నారు. శ్రీశైలం హైవే ఉండగా మహేశ్వరం కల్వకుర్తి నియోజకవర్గాలలో రోడ్డు విస్తరణ పేరుతో వేలాది మంది రైతుల భూములను కొల్లగొట్టడం దేనికి నిదర్శనం అని మండిపడ్డారు. పేద ప్రజల శ్రేయస్సు కోసం మిషన్ భగీరథ, కెసిఆర్ కిట్లు, ఆసరా పింఛన్లు, దళిత బంధు, బీసీ బంధు వంటి పథకాలతో పాటు రైతుల శ్రేయస్సు కోసం రైతుబంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ వంటి అత్యంత గొప్ప పథకాలను ప్రారంభించిన ఘనుడు కేసీఆర్ అని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్ర మహిళలకు గౌరవం లేకుండా పోయిందని, పండగ పూట ఓ బతుకమ్మ చీర కూడా ఇవ్వలేని దినస్థితికి చేరుతుందని మండిపడ్డారు. ఆడపరచుకు ఓ చీర ఇవ్వలేని సీఎం కోటీశ్వరులను ఎలా చేస్తారని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని విచ్ఛిన్నం చేసేందుకు రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తున్నారని, యూనివర్సిటీల భూములను ప్రవేట్ వ్యక్తులకు కట్టబెట్టి డబ్బులను దండుకునేందుకు కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పాలమూరు బిడ్డగా రైతులకు న్యాయం చేయవలసింది పోయి, వాళ్ల భూములనే కొల్లగొట్టడం సరికాదని హితవు పలికారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం తో పాటు అన్ని రకాల వ్యాపారాలు ముందుకు సాగడం లేదని, వ్యాపారులను మనోధైర్యంతో ముందుకు నడిపే సత్తా సీఎం రేవంత్ రెడ్డి లేదని చెప్పారు. మూసి ప్రక్షాళన, హైడ్రా పేరుతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారే తప్ప, వారి బాగు కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని, రాష్ట్రంలో రౌడీయిజం పెరిగిపోయి పేద ప్రజలు భయంతో బతుకుతున్నారని ఆవేద వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఉప్పల వెంకటేష్,మాజీ జడ్పిటిసిలు ఎంపిపిలు, మాజీ సర్పంచులు, నాయకులు,,కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం అందించాలనేదే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం..

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం లో కేంద్రం వాటా ఐదు కేజీలు..

రాష్ట్రం వాటా ఒక్క కిలో మాత్రమే..



షాద్ నగర్ : (లోకల్ గైడ్ ) : రాష్ట్ర ప్రభుత్వం నిజాలను దాచిపెట్టి కేంద్ర ప్రభుత్వం 5 కేజీల బియ్యం నిరుపేద ప్రజలకు అందిస్తున్న విషయాన్ని ఎక్కడ ప్రస్తావించకుండా నరేంద్ర మోడీ పేరు ఫోటో పెట్టకుండా అంత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నట్టు చేపడం చాలా బా ధాకరం..రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రేషన్ షాప్ ల వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోటో పెట్టడంతో పాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 5 కేజీల బియ్యం ఇస్తున్నట్టు బ్యానర్ వేయాలని డిమాండ్ చేస్తున్న బీజేపీ సీనియర్ నాయకులు కల్వకొలు తిరుపతి డిమాండ్ చేశారు..

# ఇన్ముల్ నర్వ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా కొత్తూరు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డికి ఆహ్వానం తెలిపిన ఇనుముల్నర్వా గ్రామస్తులు.



కొత్తూరు (లోకల్ గైడ్ ) : కొత్తూరు మండలంలోని ఇన్ మూన్ నర్వ గ్రామంలో జరిగే శ్రీరామనవమి ఉత్సవాలకు హాజరుకావాలని కొత్తూరు మండల మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డికి ఆహ్వానం తెలిపారు. ఆయన మాట్లాడుతూ దేవుళ్ళు గుళ్ళు అంటే తనకు ఎంతో ఇష్టమని తనకు దైవభక్తి అంటే ఇష్టమని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొంటానని తెలియజేశారు తన వంతు బాధ్యతగా ఏదైనా చేస్తానని చెప్పారు. అందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్



కొత్తూరు. (లోకల్ గైడ్ ) : కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శబరిమల దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కంటారు రాజి వారు తంత్రి స్వామి ఆశీస్సులు తీసుకున్న మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్. ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, ఎదిరా శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



మిడ్జిల్ ఏప్రిల్ 3:(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల పరిధిలోని మున్ననూరు దుందుభి వాగు పరిసర ప్రాంతాల్లో గురువారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మున్ననూర్ వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడం తో , పోలీసులు దుందిబి వాగు కు వెళ్లి చూడగా ఒక ట్రాక్టర్ ఇసుక లోడ్ తో ఉండగా, పటుకొని పిఎస్ కు తారలించి కేసు నామోదు చేయడం జరిగిందని ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. మండలంలోని ఎవరైనా అక్రమంగా ఇసుక రావణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

## 5 వ తరగగతి గురుకుల సెట్ 2025 ఫలితాలు విడుదల

హైదరాబాద్, ప్రతినిధి **(లోకల్ గైడ్ )** : సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 5 వ తరగతి నందు ప్రవేశం కొరకు గత నెల ఫిబ్రవరి 23 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వారి ఫలితాలను నేడు అనగా ఏప్రిల్ 03 వ తేదీ ( గురువారం) వెల్లడించామని టీజీ సెట్ 2025 చీఫ్ కన్వీనర్ డా. వి.ఎస్ .అలగు వర్షిణి గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రోజు అనగా గురువారం విడుదల చేసిన ఫలితాల్లో సీట్లు పొందిన ఎస్సి , ఎస్టీ , బిసి , ఓసి కేటగిరికి చెందిన విద్యార్థులు :: 36334

5 వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు : 89246

పరీక్షకు హాజరైన విద్యార్థులు :: 84672 .

ఈ రోజు అనగా గురువారం విడుదల చేసిన ఫలితాల్లో సీట్లు పొందిన ఎస్సి , ఎస్టీ , బిసి , ఓసి కేటగిరికి చెందిన విద్యార్థులు :: 36334

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకులాలో 5 వ తరగతి లో చేరేందుకు వున్నా సీట్ల సంఖ్య :: 51408 ట ఇదివరకే ప్రత్యేక కేటగిరికి చెందిన ( 1944 ) విద్యార్థుల ఫలితాలను వెల్లడించిన సంగతి విధితమేఊ ఇక మిగిలిన వివిధ కేటగిరీలకు చెందిన 13 ,130 సీట్లకు గాను ఫలితాలను దశల వారీగా విడుదల చేయడం జరుగుతుంది. %ళి6:37 గ్రావీ, 4/3/2025రి% ం91 99635 04970: రైతులు నేరుగా రైతుబజార్ లో కూరగాయలు అమ్ముకునేలా చర్యలు ... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు

## బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో.. హెచ్.సి.యు భూములను పరిరక్షించాలంటూ ఆందోళన



అశ్వారావుపేట (లోకల్ గైడ్) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలంటూ అశ్వారావుపేట బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతోపాటు ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యంగా పరిపాలిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కారు నియంత్రత్వ ధోరణితో వ్యవహరిస్తూ సమీకంగా పరిపాలిస్తుందని ఎద్దేవా చేశారు. వెంటనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో చేస్తున్న విధ్వంసాన్ని ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు వగ్గెల పూజ, అశ్వారావుపేట నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మోటూరి మోహన్, టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, మల్లాయిగూడెం పంచాయతీ మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్, యూత్ మండల అధ్యక్షుడు సోమాని రమేష్, శెట్టిపల్లి రఘురామ్, తగరం హరి, సాయి, ఆనంద్, దిలీప్, అమీర్, ప్రదీప్, బాలికిరణ్, బుజ్జిబాబు, గణేష్, కలపాల సురేష్, స్నేహిత్, శివ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్? నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ఆదేశించారు.





హైదరాబాద్ ,ప్రతినిధి **(లోకల్ గైడ్ )** : ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయం తో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు

## నదుల అనుసంధానం పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించింది

నిర్వాసితుల పునరావాసానికి సమగ్ర ప్రణాళిక ఆచరిస్తున్నారా..?

లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

సమాధానమిచ్చిన కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్. పాటిల్



ఖమ్మం:(లోకల్ గైడ్ ) : నదుల అనుసంధానం పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించిందో తెలపాల్సిందిగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం లోక్ సభలో ప్రశ్నించారు. నిర్వాసితుల పునరావసం కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించి..ఆచరిస్తున్నారా అని అడిగారు. దీనికి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్.పాటిల్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

**కేంద్ర జల శక్తి మంత్రి.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి తెలిపిన వివరాలు ఇలా..**

ఖమ్మం- (లోకల్ గైడ్) : భారత ప్రభుత్వం 1980లో జాతీయ దృక్పథ ప్రణాళిక (ఎన్ పీపీ)ని రూపొందించి, నదులను అనుసంధానం చేసే (ఐఎల్ ఆర్) పనిని నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్ డబ్ల్యూడీ ఏ) కి అప్పగించింది. 30 ఐ ఎల్ ఆర్ ప్రాజెక్టులు, పెనిన్సులర్ కాంపోనెంట్ కింద 16 లింక్ ప్రాజెక్ట్‌లు మరియు హిమాలయన్ కాంపోనెంట్ కింద 14 గుర్తించబడ్డాయి. జాతీయ దృక్పథ ప్రణాళిక కింద ఉన్న 30 ఐఎల్ ఆర్ ప్రాజెక్ట్‌లలో, 11 లింక్ ప్రాజెక్ట్‌ల యొక్క వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు, 26 లింక్ ప్రాజెక్ట్‌ల సాధ్యాసాధ్యాల, మొత్తం 30 లింక్ ప్రాజెక్ట్‌ల ప్రీ-ఫీజిబిలిటీ నివేదికలు పూర్తయ్యాయి. ఐదు ప్రాజెక్ట్‌లు ప్రాధాన్యత లింక్ ప్రాజెక్ట్‌లుగా గుర్తించబడ్డాయి. అవి..కెన్-బెట్వా లింక్ ప్రాజెక్ట్, గోదావరి-కావేరి లింక్ ప్రాజెక్ట్ (3 లింక్‌లను కలిగి ఉంటుంది) మరియు సవరించిన పర్బతి-కలిసింద్-చంబల్ (మార్పు చేయబడిన పీకేసీ) లింక్ ప్రాజెక్ట్. కెన్-బెట్వా లింక్ ప్రాజెక్ట్ మొదటి ఐఎల్ ఆర్ ప్రాజెక్ట్, దీని అమలు ప్రారంభమైంది. ఇక.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి గోదావరి (ఇచ్చంపల్లి) - కృష్ణా (నాగార్జున సాగర్) లింక్, ప్రత్యామ్నాయ గోదావరి (ఇచ్చంపల్లి)-బీ. కృష్ణా (నాగార్జున సాగర్) లింక్.. ప్రాజెక్ట్ నివేదికలు పూర్తయినట్లు తెలిపారు.ప్రాజెక్ట్ ప్రభావిత ప్రజల స్థానభ్రంశం మరియు వారి పునరావాస సమస్యలను వివరణాత్మక అధ్యయనంతో వేగవంతంగ%=% పరిష్కరిస్తున్నాం. భూ సేకరణ, మరియు భూ పరిహారం చట్టం అమలు చేస్తూ..కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పర్యవేక్షిస్తూ.. నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## ఇది విద్యార్థుల విజయం : జై స్వరాజ్ పార్టీ



హైదరాబాద్, ప్రతినిధి **(లోకల్ గైడ్ )** : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామమని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినపుడు దేశ అత్యున్నత న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభ పరిణామమని, ఇది తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుణపాఠం కావాలని ఆయన అన్నారు. ఇది విద్యార్థుల విజయమని, హెచ్సీయూ భూములు కాపాడుకునేందుకు ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు, తెలంగాణ సమాజానికి జై స్వరాజ్ పార్టీ అభినందనలు తెలుపుతోందని ఆయన అన్నారు. ఇక నుంచైనా సీఎం రేవంత్, తను ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి అని గుర్తెరగాలని కేఎస్ఆర్ గౌడ హితవు పలికారు.

## రవీంద్ర భారతిలో దొడ్డి కొమురయ్య 98వ జయంతి సభ

హాజరైన దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, షఫర్డ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ సత్యనారాయణ.



కొత్తూరు. **(లోకల్ గైడ్ )** : నేటితరం యువత దొడ్డి కొమరయ్య వారసత్వాన్ని అందించుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డి కొమరయ్య ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. దొడ్డి కొమరయ్య 98వ జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టింది. రవీంద్ర భారతి లో జరిగిన ఈ ఉత్సవాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కురుమ బాంధవులు ఆనాటి నుండి అంచవేతకు గురవుతున్నారని అన్నారు. కొమురయ్య జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కొమురయ్య త్యాగాలను గుర్తించిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆయన జ్ఞాపకాలు నెమరు వేసుకునేందుకు ఐదు ఎకరాల స్థలం ఐదు కోట్లు ఇవ్వడం గత ప్రభుత్వానికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కంచె ఐలయ్య, దొడ్డి కొమరయ్య ఉత్సవ కమిటీ రాష్ట్ర చైర్మన్ అరుణ్ కుమార్ కురుమ, ఉత్సవ కమిటీ సభ్యులు, రాష్ట్ర కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నేరుగా రైతుబజార్ లో కూరగాయలు అమ్ముకునేలా చర్యలు ...

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు

దళారులకు రైతు బజార్లో అవకాశం ఇవ్వకూడదు

మొక్కజొన్న పంట కొనుగోలుకు అవసరమైన చర్యలు చేపడతాం

44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో పున:నిర్మించిన రైతు బజార్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల



ఖమ్మం- (లోకల్ గైడ్) : రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా రైతు బజార్ లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం నగరం 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు 58.50 లక్షలతో షెడ్లు, ఫ్లాట్ ఫాంలను నిర్మించి రైతు బజార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ లో నేడు ఫ్లాట్ ఫాం, షెడ్లు నిర్మించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. పేద రైతుల కోసం కలెక్టర్ మంచి హృదయంతో ఈ పనులు పూర్తి చేశారని తెలిపారు. మార్కెట్ లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని, దళారులకు ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదని, ఖమ్మం చుట్టుపక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని, అప్పుడు రైతులకు ఒక రూపాయి మిగలడంతో పాటు స్థానిక ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరలోనే ప్రారంభించేలా మార్కెటింగ్ శాఖ సంచాలకులకు ఆదేశాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతుకు వచ్చే లాభాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రైతు బజార్ ప్రారంభించామని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి, ఎలా పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి జిల్లాలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా రైతు బజార్ లను ఏర్పాటు చేశామని, 35 లక్షలతో గాంధీ చౌక్ వద్ద మరో మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మరో నెల రోజులలో ఆ మార్కెట్ సిద్ధం చేస్తామని అన్నారు. ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆలయంలో మంత్రి పొంగులేటి పూజలు



ఖమ్మం -(లోకల్ గైడ్) కూసుమంచి : మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి రూ. 50వేలను విరాళంగా అందించారు.

**గోపాల్ రెడ్డి కుటుంబానికి పరామర్శ**

ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి గోపాల్ రెడ్డి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించి ఓదార్చారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మరువలేనిది


అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు.



నిర్మల్ **(లోకల్ గైడ్ )** : జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అదనపు కలెక్టర్, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధ్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య ముఖ్య భూమిక చేశాడని గుర్తు చేశారు. ఇటువంటి గొప్ప త్యాగధనులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడడం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప వ్యక్తి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం గొప్ప అభినందనీయమని పోరాట గాథలు భవిష్యత్తు తరాలు తెలుసుకుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, పలు కుల సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలిసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

ముధోల్ నియోజక వర్గానికి సి. ఐ. ఆర్. ఎఫ్. నిధులు ఇవ్వాలని వినతి



నిర్మల్ **(లోకల్ గైడ్ )** : ముధోల్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గురువారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలిశారు. మొన్న అసెంబ్లీ సమావేశాల్లో బాసర నుండి మహూర్ కు జాతీయ రహదారి కీ అనుసంధానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు పంపాలని కోరిన విషయం విధితమే. అందులో భాగంగా జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ముధోల్ నియోజకవర్గం లో రోడ్ల అభివృద్ధికి పెద్ద మొత్తంలో సిఐఆర్ఎఫ్ నిధులు కేటాయించాలన్నారు. అదేవిధంగా బాసర వంతెన ఆత్మహత్యలకు నిలయంగా మారిన తరుణంలో నిధులు కేటాయించి రక్షణ కంచె ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్యే తో పాటు కేంద్ర మంత్రిని కలిసిన వారిలో బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపి. నగేష్,అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు. ఉన్నారు.

## ఏప్రియల్ 5న జరిగే నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు జయప్రదం చేయండి - (సీపీఎం) పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్




ఖమ్మం- (లోకల్ గైడ్) : మాజీ %మీరాా% బోడేపూడి వెంకటేశ్వరరావు విజ్ఞాన కేంద్రం (బివికె) మరియు భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు (సీపీఎం) ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఏప్రియల్ 5వ తేదీ మొదటి శనివారం ఖమ్మం మంచికంటి హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు , ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి అని (సీపీఎం) పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, %దీఎఖ% ట్రస్ట్ మేనేజర్ వై.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు.గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి నెలా ఫస్ట్ శనివారం క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపు జరుగుతుంది అని తెలిపారు.మెడికల్ క్యాంపు లో ప్రముఖ డాక్టర్లు పర్యవేక్షణలో బిపి, షుగర్ , మూర్ఛ వ్యాధి, మరియు పక్షవాతం, కంటి , ముక్కు, చెవి, గొంతు తదితర అనారోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు. ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన విభాగం వైద్యులను పిలిచి ఉచితంగా పరిక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.వీరు సేవలను ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు.వైద్య పరీక్షలు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరుకు మెడికల్ క్యాంపు జరుగుతుంది అని, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ **(లోకల్ గైడ్ )** : జిల్లాలో బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలశక్తి కార్యక్రమం నిర్వహణపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన పలు రకాల వైద్య పరీక్షలు, గుర్తించిన అనారోగ్య సమస్యలు, అందిస్తున్న ప్రత్యేక పోషక ఆహార వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి హెల్త్ కార్డులను రూపొందించి, ఎప్పటికప్పుడు వాటిలో విద్యార్థుల ఆరోగ్య వివరాలను నమోదు చేయాలన్నారు. పౌష్టికాహార లోపం గుర్తించిన విద్యార్థులకు ప్రత్యేక పౌష్టికాహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. వేసవి సెలవుల్లో పోషకాహారం లోపం ఉన్న విద్యార్థులకు పౌష్టికాహారం, మందులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులందరికీ అవగాహన కలిగేలా క్షేత్రస్థాయిలో విద్యార్థులను అవగాహనా కల్పించాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులచే విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాలకు విహారయాత్రలకు తీసుకువెళ్లాలని, ప్రతి పాఠశాలలో సూచనలు, ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేసి, సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈఓ పి. రామారావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్, ఎల్. డి. ఎం రామ్ గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు హెచ్ సి యు భూముల పరిరక్షణకు కృషి




హైదరాబాద్ ,ప్రతినిధి **(లోకల్ గైడ్ )** : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విలువైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయు)భూములు అన్యాక్రాంతం కాకుండా,వాటి పరిరక్షణకు తన వంతు కృషి సల్పుతున్నారు. గచ్చిబౌలి వద్ద నెలకొన్న ఈ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ఉన్న భూముల్లో 400 ఎకరాలను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాల్సిందిగా కేంద్రాన్ని కోరారు.అత్యంత విలువైన ఈ భూములను పరిరక్షించాల్సిన అవసరం గురించి మొన్న రాజ్యసభలో మాట్లాడిన ఎంపీ రవిచంద్ర, నిన్న సహచర ఎంపీలు, బీఆర్ఎస్ నాయకులతో పాటు సంబంధిత శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిసి వినతిపత్రం అందజేయడం తెలిసిందే.అలాగే, ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో యూనివర్సిటీ భూముల అంశాన్ని తిరిగి లేవనెత్తారు.ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు అడ్డుకోవాలని చూసినా కూడా ఆయన ఏ మాత్రం వెనుకడు వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తప్పుడు వైఖరిని ఎండగట్టారు.విద్యా,పరిశోధనా, నైపుణ్యాభివృద్ధికి,విద్యార్థుల భవిష్యత్తు అవసరాల కోసం యూనివర్సిటీకి చెందిన విలువైన ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై, మనందరిపై ఉందని ఎంపీ వద్దిరాజు అన్నారు.హెచ్ సీయు క్యాంపస్ లోని ఈ భూముల్లో నీటి వనరులతో పాటు అరుదైన వృక్ష సంపద,పక్షి జాతులు,భారీ రాళ్ల వరుసలు, జింకలు,మన జాతీయ పక్షి అయిన నెమళ్లు,తాబేళ్లు, సరీసృపాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని,వాటి మనుగడకు ప్రమాదం వాటిల్లుతున్నదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.చక్కని జీవవైవిధ్యంతో కూడిన ఇక్కడ నుంచే కాంక్రీట్ జంగల్ గా మారిన పరిసర ప్రాంతాలకు సహజ వాయువు లభిస్తున్నదని తెలిపారు. ఇటువంటి భూముల్ని వేలం వేసేందుకు గాను అందులో ఉన్న భారీ వృక్షాలను రాత్రిపగలు అనే తేడా లేకుండా జేసీబీలు,ప్రొక్లైనర్లతో యధేచ్ఛగా నర్కేస్తున్నారని,వద్దని అడ్డుపడుతున్న విద్యార్థులు,అధ్యాపకులపై పోలీసులు లాఠీఛార్జ్ చేస్తూ భయాందోళన సృష్టిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను కూడా సభకు సమర్పిస్తానని ఆయన తెలిపారు.కూడా చెట్లను నర్కేస్తు పచ్చదనాన్ని, పర్యావరణాన్ని విధ్వంసం చేసే హక్కు ఎవరికి కూడా లేదని,ఈ భూములను వేలం వేయకుండా, అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేశారు.

లోకల్ గైడ్ తెలంగాణ
RIN NO.:APBIL/2013/50718
జనరల్ న్యూస్
శుక్రవారం - 04 - ఏప్రిల్ - 2025

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

## -ముందస్తు అరెస్టులు బాధాకరం
## -హెచ్ సీయులో 400 ఎకరాల భూమిని పరిరక్షించాలి.
## -పీడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్.



తాండూర్/ లోకల్ గైడ్: అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు, ముందస్తు అరెస్టులు చేయడం బాధాకరమని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ పేర్కొన్నారు. హెచ్ సియూ లోని 400 ఏకరాల భూమిని పరిరక్షించాలని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అప్రజాస్వామిక సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలి అంటూ.. గురువారం లెఫ్ట్ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఛలో సెక్రటేరియట్ పిలుపులో భాగంగా, హైదరాబాద్ సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లే తరుణంలో తాండూర్ టౌన్ పోలీస్లు జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ ను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భం జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, రాష్ట్ర ప్రభుత్వం పిడిఎస్యు , ప్రజా సంఘాల, లెఫ్ట్ విద్యార్థి సంఘాల నాయకులను అప్రజ స్వామి కంగా ముందస్తు అరెస్టులు చేస్తూ, ప్రశ్నించే గొంతుకులను నొక్కే ప్రయత్నం చేస్తున్నాయని ఆక్షేపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నియంత పాలనను తలపిస్తుందని ఇది సరైన విధానం కాదని వ్యాఖ్యానించారు. హెచ్ సి యూ లోని భూములను వేలంపాట వేయటాన్ని వెంటనే విరమించుకోవాలి అని హెచ్చరించారు. హెచ్సీయుకు సంబంధించిన భూములను వెంటనే హెచ్సీయూ యూనివర్సిటీ పేరిట రిజిస్ట్రేషన్ చేయాలి. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీలో తీసుకొచ్చిన సర్కులర్ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కాగా విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి లేదంటే భవిష్యత్తులో విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. అక్రమంగా విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపైన తక్షణమే చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో ప్రజాస్వామ్యత వాతావరణాన్ని నెలకొల్పటానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకోవాలి హితవు పలికారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించాలి-ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

లోకల్ గైడ్ దోమ : అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరుస్తున్నాయని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని పరిగి నియోజకవర్గంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పిసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, నార్మాక్స్ డైరెక్టర్ నరసింహారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు రాములు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంత కుమార్, తాసిల్దార్ పురుషోత్తం, మండల అభివృద్ధి అధికారి గ్యామా నాయక్, డిప్యూటీ తహశీల్దార్ నర్సింలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయుబ్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి అంతిరెడ్డి, మాజీ సర్పంచ్ సురేష్, జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ రాజేష్ రెడ్డి, గంజి రాములు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతిలో దొడ్డి కొమురయ్య 98వ జయంతి సభ

### హాజరైన దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, షఫర్డ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ సత్యనారాయణ.



కొత్తూరు. **(లోకల్ గైడ్ ) :** నేటితరం యువత దొడ్డి కొమరయ్య వారసత్వాన్ని అందించుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డి కొమరయ్య ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. దొడ్డి కొమరయ్య 98వ జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టింది. రవీంద్ర భారతి లో జరిగిన ఈ ఉత్సవాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కురుమ బాంధవులు ఆనాటి నుండి అంచవేతకు గురవుతున్నారని అన్నారు. కొమురయ్య జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కొమురయ్య త్యాగాలను గుర్తించిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆయన జ్ఞాపకాలు నెమరు వేసుకునేందుకు ఐదు ఎకరాల స్థలం ఐదు కోట్లు ఇవ్వడం గత ప్రభుత్వానికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కంచె ఐలయ్య, దొడ్డి కొమరయ్య ఉత్సవ కమిటీ రాష్ట్ర చైర్మన్ అరుణ్ కుమార్ కురుమ, ఉత్సవ కమిటీ సభ్యులు, రాష్ట్ర కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాతా, శిశు మరణాలు నియంత్రించడమే అమ్మరక్షిత కార్యక్రమ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ **(లోకల్ గైడ్ ) :** మాతా, శిశు మరణాలు నియంత్రించడమే అమ్మరక్షిత కార్యక్రమం లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మరక్షిత కార్యక్రమం అమలు తీరుపై వైద్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నేటివరకు నమోదు చేసుకున్న గర్భిణులకు సంబధించిన వివరాలు, వారిలోని ప్రమాదకర ఆరోగ్య స్థితి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గర్భస్థ మహిళల మరణాలు తగ్గించేందుకు ప్రత్యేకంగా అమ్మరక్షిత కార్యక్రమం ప్రారంభించామన్నారు. ప్రమాదకర ఆరోగ్య స్థితిని కలిగియున్న గర్భిణులకు తగిన మందులను ఇవ్వాలన్నారు. అంగన్వాడిల ద్వారా గర్భిణులకు నాణ్యమైన పోషకాహారం అందించాలన్నారు. ఎఎన్ఎం, ఆశాలు ఎప్పటికప్పుడు గర్భిణుల ఆరోగ్య స్థితిగతులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. వైద్యులు ప్రమాదకర ఆరోగ్య స్థితిని కలిగియున్న గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, జిల్లాలో గర్భిణుల, నవజాత శిశువుల మరణాలు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో రాజేందర్, వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాస్, సురేష్, సౌమ్య, రవీందర్ లు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ


## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.



నల్లగొండ జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. : భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్నబియ్యాన్ని ఇస్తున్నదని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు. గురువారం అయన నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని గుండ్లపల్లి మండలకేంద్రం డిండి లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ప్రారంభించారు. సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక కార్యక్రమని ఆయన అన్నారు .ప్రస్తుతం ఇస్తున్న దొడ్డు బియ్యం పథకంలో అనేక లోపాలు ఉన్నాయని, ముఖ్యంగా ఈ బియ్యం 90 శాతం రీసైక్లింగ్ అవుతున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేనివిధంగా సన్నబియాన్ని రేషన్ షాపుల ద్వారా ప్రతి మనిషికి 6 కిలోల చొప్పున ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతున్నదని, అందువలన రైతులు సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని ఆయన కోరారు. ఏదుల రిజర్వాయర్ నుండి చేపట్టిన దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ప్రభుత్వం సన్నధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని రైతులు పండించిన సన్న వడ్లను ప్రాసెసింగ్ చేసి సన్నబియ్యాన్ని చౌక ధర దుకాణాలు, రేషన్ షాపులు, హాస్టళ్లు, పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. చరిత్రలో ఎప్పుడు ఈ విధంగా ఇవ్వలేదని ,రైతులు సన్నధాన్యాన్ని పండిస్తే తిరిగి పేదవారికి పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం కింద పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఈ బీసీలకు 4 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం అందిస్తున్నదని, నిరుద్యోగ యువతీ యువకులందరూ స్వయం ఉపాధి పొందేందుకు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని ,ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సన్నధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, అందువల్ల రైతులు సన్నధాన్యాన్ని పండించాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యం పండించే రైతులను ప్రోత్సహిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, దేవరకొండ ఏఎస్పీ మౌనిక, తదితరులు మాట్లాడారు.

# మానవాళికి అమూల్య సేవలు అందిస్తున్న జిత్తులమారి ఎలుకలు

## (04 ఏప్రిల్ "ప్రపంచ ఎలుకల దినం" సందర్భంగా)



**(లోకల్ గైడ్ ) :** మానవుడి జన్యు డిఎన్ఏతో దాదాపు 99 శాతం పోలి ఉన్న చురుకైన జంతువు ఎలుక. ప్లేగ్ లాంటి భయానక వ్యాధుల వ్యాప్తికి కారణమైన ఎలుకలు, పర్యావరణ హితవరులుగా ప్రధాన భూమికను నిర్వహిస్తున్నప్పటికీ మన నిత్యజీవితంలో ద్వేషాన్ని మాత్రమే చవి చూస్తున్నాయి. ఇంట్లోని కన్నాల్లో లేదా పై కప్పులు లేదా స్టోర్ రూమ్‌లను తమ ఆవాసాలుగా చేసుకొని దొంగ చాటున ఆహార పదార్థాలను/ధాన్యాలను తినడం, పలు వస్తువులను కొరికి రంధ్రాలు చేయడంతో కుటుంబ సభ్యుల కోపానికి కారణం కావడం, రొటెంటిసైడ్ మందు పెట్టి చంపే వరకు వెళ్లడం జరుగుతోంది. వినాయకుడి వాహనంగా పూజలు అందుకుంటున్నప్పటికీ ఎలుకలు అంటే మనుషులు తమ ఆవేశాన్ని, ప్రతాపాన్ని వాటి పై చూపుతారు. ప్రత్యేక లక్షణాలు కలిగిన ఎలుకలు చాలా చురుకుగా కదులుతూ విలక్షణ గుణాలను ప్రదర్శిస్తాయి. పలు విధాలుగా మానవాళి సంక్షేమానికి కారణం అవుతున్న ఎలుకలను సాదు జంతువులుగా కూడా పెంచుకోవడం కొన్ని కుటుంబాల్లో జరుగుతుంది. ప్రత్యేక ప్రయోజనాలు కలిగిన ఎలుకల జాతి పట్ల ప్రేమ, సంరక్షణ, శ్రద్ధ లాంటివి చూపడం మన కర్తవ్యం అని తెలుసుకోవాలి.

ప్రపంచ ఎలుకల చరిత్ర:

పెద్ద తోకతో మధ్యస్థ ఆకారం కలిగిన ఎలుకలు జంతుశాస్త్ర పరంగా "మురాయిడే" అనే జాతికి చెందినవిగా వర్గీకరించబడింది. అద్భుత అలవాట్లు, చలాకీతనం కలిగిన ఎలుకలు 2 లక్షల ఏండ్ల క్రితంతో మొదలై డైనోసార్ల యుగం దాచుతూ నేటి వరకు మానవ ఆవాసాల్లో ఒక కుటుంబ సభ్యుడి వలె బతుకుతూ ఉన్నాయి.

ప్రపంచ ఎలుకల దినం:

అన్ని రకాలైన జంతువులు, వృక్ష జాతుల వలె ఎలుకలు కూడా పలు ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ ఎలుకల జాతి చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని ఎలుకలను కూడా సాదు కావడానికి ప్రయత్నాలు చేసే కుటుంబాలు కూడా ఉన్నాయి. ఈ విధంగా పలు ప్రయోజనాలు ఉన్న ఎలుకలను కాపాడుకోవడం, వాటికి తగు ఆహారం అందించడం లాంటి చర్యలను తీసుకోవలసిన అవసరాన్ని అవగాహన పర్చుడానికి ప్రతి ఏట 04 ఏప్రిల్‌న "ప్రపంచ ఎలుకల దినం లేదా వరల్డ్ ర్యాట్ డే" పాటించుట 2002 నుంచి ఆనవాయితీగా మారింది.

ఎలుకల వల్ల వ్యాపించే వ్యాధులు:

ఆసియా ప్రాంతాల్లో కనిపించినా ఎలుకలు కాల క్రమంలో మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా ప్రాంతాలకు వ్యాపించాయి. మానవ పరిణామ క్రమానికి సాక్షులుగా నిలబడిన ఎలుకల వల్ల మానవాళికి ప్లేగ్, హంటావైరస్ పల్మొనరీ సింద్రోమ్, హెప్టోస్పైరోసిస్, ర్యాట్-బైట్ ఫివర్, సాల్మనెల్లోసిస్, టైఫస్, ఎరినావారస్, తులరేమియా, లింఫోసైటిక్ క్లోరియోమెనింజైటిస్, లెస్సా ఫివర్ లాంటి వ్యాధులు వ్యాపిస్తాయి.

ఎలుకల ప్రధాన ప్రయోజనాలు:

మానవాళికి ఎలాంటి హానిని తలపెట్టని ఎలుకలు మనిషి కోపాన్ని మాత్రమే చూస్తూ వస్తున్న జంతువులు. సాదు ఎలుకల వల్ల ఎలాంటి హాని ఉండదు. వాచిని జాగ్రత్తగా పెంచుకునా వారికి ఎలాంటి వ్యాధులు వ్యాపించవు. పర్యావరణ, జీవ వైవిధ్యాలను కాపాడడంలో ఎలుకలు తమ బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. క్రిమి కీటకాలు జనాభా నియంత్రించడం, ఇతర జంతువులకు ఆహారంగా ఉపయోగపడడం, ఆహార చక్రం అదుప చేయడం, విత్తనాలను వ్యాప్తి చేయడం, జీవ వైవిధ్యాలను పెంచి పోషించడం, మానవ సంబంధ ఔషధాల పని తీరును నిర్ధారించడానికి ఎలుకలపై ప్రయోగించే పరిశోధనలకు ఉపకరించడం, జీవ వ్యవస్థలపై ఔషధాల ప్రభావాలను తెలుసు కోవడం, జన్యుపరమైన/న్యూరోబయాలజీ సంబంధ పరిశోధనలకు వాడడం లాంటి పలు ప్రయోజనాలు ఉన్నాయి. కొంత అసౌకర్యాన్ని కల్పిస్తున్నప్పటికీ ఎలుకల జాతికి ఆహారాన్ని అందిస్తూ కాపాడుకోవడం మన సనీస అవసరం అని తెలుసుకుందాం. జిత్తులమారి ఎలుకలను సాదు జంతువులుగా పెంచుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9939700037

# మంత్రివర్గ విస్తరణలో మరో ట్విస్ట్.. సోనియాతో ఆ నేతల భేటీ

## బీసీలకు మంత్రి పదవులపై చర్చ...
## నేతలు మరింత కష్టపడాలి..
## సోనియాగాంధీ దిశానిర్దేశం..
## మంత్రివర్గ విస్తరణపై సుదీర్ఘ చర్చ..



ఢిల్లీ: **(లోకల్ గైడ్ ) :**పార్లమెంట్‌లో ఇవాళ(గురువారం) కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీని తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం కలిశారు. జంతర్ మంతర్‌లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మరో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వివరించారు. మంత్రులు, ఎంపీలను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు. ఢిల్లీ పర్యటనలో తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం బిజీగా ఉన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీని కలిశారు. మర్యాదపూర్వకంగా అధిష్టానం పెద్దలను కలిశారు. అధిష్టానం పెద్దలతో తెలంగాణ రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై నేతలు చర్చించారు. 2008లో సోనియా గాంధీని కలిశానని పాత జ్ఞాపకాలను ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై జంతర్ మంతర్‌లో పాల్గొన్నట్లు సోనియాకు విప్ ఆదిశ్రీనివాస్ వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని ఈ సందర్భంగా నేతలకు సోనియా గాంధీ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజలు ఎప్పుడూ కాంగ్రెస్‌కు వెన్నంటే ఉన్నారని వారికి చేసే మేలు ప్రజలు మరవరని అన్నారు. బీసీ రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు లు తెస్తాయని ఉద్ఘాటించారు. నేతలు మరింత కష్టపడాలని.. అందరికి సంక్షేమ పథకాలు అందించాలని సోనియా గాంధీ సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై పార్లమెంట్‌లో మోదీ ప్రభుత్వంతో బలంగా కొట్లాడుతామని రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర వైఖరిని మీరు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ తెలిపారు. సోనియా , రాహుల్ గాంధీలతో భేటీ అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.

బీసీలకు మంత్రి పదవులపై చర్చ...

బీసీలకు మరో రెండు మంత్రిపదవులు ఇవ్వాలని కోరామని.. ఇద్దరికీ ఇచ్చే అవకాశం ఉందని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బీసీలకు మంచి చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని చెప్పారు. ఇవాళ సోషల్ జస్టిస్ మంత్రిని కలవనున్నామని, ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసే అవకాశం లేదని చెప్పారు. బీజేపీ నేతలు అపాయింట్‌మెంట్ తీసుకుంటే తాము భేషజాలు లేకుండా వారితో కలిసి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లు ఎవరికి ఇవ్వడం లేదన్నారు. ముస్లింలు ఈ దేశంలో భాగం కాదా అని ప్రశ్నించారు. ముస్లింలు బీసీల్లో ఉన్నారని.. దానిలో భాగంగానే రిజర్వేషన్లు కల్పిస్తున్నామని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు బిల్లు తీసుకువచ్చామని గుర్తుచేశారు. ఉగాదికి మంత్రివర్గ విస్తరణ చేస్తామని తాము ఎక్కడ చెప్పలేదని అన్నారు. ఏఐసీసీ పరిధిలో ఉన్న అంశం వారే నిర్ణయం తీసుకుంటారని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

మంత్రివర్గ విస్తరణపై సుదీర్ఘ చర్చ..

తమ అభిప్రాయాలను సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు తీసుకున్నారని.. తగిన సమయంలో మంత్రి వర్గ విస్తరణపై ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ముస్లింలను అడ్డంపెట్టుకుని బీసీలకు మోదీ ప్రభుత్వం అన్యాయం చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. గుజరాత్‌లో కూడా ముస్లింలకు రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయని.. మోదీ సీఎంగా ఉన్నప్పుడు కూడా అమల్లో ఉన్నాయని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లతో పాటు రాజకీయ, విద్య, ఉద్యోగాలు రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించామని తెలిపారు. బీసీ కుల సంఘాల నేతృత్వంలో జంతర్ మంతర్‌లో ధర్నా చేశామని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

### రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో ఉన్నాం..

కాంగ్రెస్ చిత్తశుద్ధితో 42 శాతం రిజర్వేషన్లు అమలుకు ఆమోదం తెలిపిందని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఓబీసీలు తెలంగాణలో 56 శాతం ఉన్నారని లెక్క తేలిందని అన్నారు. అన్ని కుల సంఘాలు చేసిన ధర్నాకు 18 పార్టీల నేతలు మద్దతు తెలిపారని చెప్పారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీని ఇవాళ కలిశామని రాష్ట అంశాలను వివరించామని అన్నారు. బీజేపీ నేతలు జంతర్ మంతర్ ధర్నాకు రాకుండా మొఖం చాటేశారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. 9వ షెడ్యూల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా ప్రధాని మోదీని తెలంగాణ బీజేపీ నేతలు ఒప్పించాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు..

## అమెరికా టారిఫ్‌లపై మీ వైఖరేంటి : రాహుల్ గాంధీ



**(లోకల్ గైడ్):**న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. అమెరికా సుంకాల పెంపుపై మోడీ ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలని అన్నారు. గురువారం లోక్‌సభలో జీరో అవర్‌లో రాహుల్‌గాంధీ మాట్లాడారు. అమెరికా విధించిన సుంకాలు భారత ఆర్థిక వ్యవస్థను ముఖ్యంగా ఆటో పరిశ్రమ, ఔషధాలు మరియు వ్యవసాయ రంగాలను పూర్తిగా నాశనం చేయనున్నాయని అన్నారు. ఎవరో ఒకసారి ఇందిరా గాంధీని అడిగారు. విదేశాంగ విధానంలో మీరు ఏవైపు మొగ్గుచూపుతారు. కుడి వైపుకా, ఎడమవైపుకా అని ప్రశ్నించారు. తాను భారతీయురాలినని, ఏవైపు మొగ్గ చూపనని, నేరుగా నిలబడతానని ఇందిరాగాంధీ సమాధానమిచ్చారని అన్నారు. కానీ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లకు భిన్నమైన మనస్తత్వమని, వారు కుడి, లేదా ఎడమ ఏ వైపుకి మొగ్గుచూపుతారని అడిగినప్పుడు .. తాము ప్రతి విదేశీయుడి ముందు తలవంచుతామని చెబుతారని అన్నారు. ఇది వారి సంస్కృతిలో, చరిత్రలో ఉన్న విషయమని, అందరికీ తెలుసునని అన్నారు. చైనా భారత్ భూభాగంలో 4,000 చ.కిమీ ఆక్రమించుకుందని ఆరోపించారు.

## తెలంగాణలో వానలు - పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్



**(లోకల్ గైడ్):**తెలంగాణ : తెలంగాణలోని పలు జిల్లాలో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో వడగండ్ల వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం కూడన్‌పల్లి సమీపంలో పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి చెందారు. మరికొందరికి గాయాలయ్యాయి. వ్యవసాయ పనులు చేస్తుండగా పిడుగుపడటంతో ఇద్దరు మహిళలు చనిపోయారు. నేటి నుంచి వచ్చే నాలుగు రోజుల వరకు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఒడిశా నుంచి కోమోరిన్ ప్రాంతం వరకూ ఉన్న ద్రోణి, చత్తీస్‌గఢ్‌లో ఏర్పడిన ఉన్నత వాయు చక్రవాత తుపాను ప్రభావంతో వాతావరణ మార్పులు చోటు చేసుకుంటాయని.. రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయన్నారు. ఇవాళ మధ్యాహ్నం 3 వరకు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో పాటుగా దట్టమైన మేఘాలు కమ్ముకుంటాయని చెప్పారు. ఇప్పటికే కొన్ని జిల్లాలకు ఐఎండీ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. నిజామాబాద్, కామారెడ్డి, హైదరాబాద్, ఆదిలాబాద్ పరిసరాల్లో గంటకు 30-50 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. నేడు, రేపు ఆదిలాబాద్, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో పిడుగులు పడతాయని హెచ్చరించారు. ప్రజలు బయట తిరగడం తగ్గించి, ఆశ్రయం కోసం సురక్షిత ప్రదేశాలను ఎంచుకోవాలని సూచించారు.

## కంచ గచ్చిబౌలి భూములపై నివేదిక ఇవ్వండి



**(లోకల్ గైడ్):**తెలంగాణ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో గురువారం విచారణ జరిగింది. ఇప్పటికే ఈ భూముల వేలంపై వర్సిటీ విద్యార్థులతోపాటు వట ఫౌండేషన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన సంగతి విదితమే. తాజాగా సుప్రీం కోర్టు కంచ గచ్చిబౌలి భూములపై సంచలన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం విక్రయించాలనుకున్న భూములను సందర్శించి మధ్యాహ్నం 3 గంటల 30 నిముషాలకు నివేదిక ఇవ్వాలని రిజిస్ట్రార్‌కు ఆదేశాలు జారీ చేసింది. అలాగే తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు గచ్చిబౌలి భూముల్లో ఎలాంటి చర్యలు చేపట్టకూడదని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఇదిలా ఉండగా . ఆ 400 ఎకరాల భూమి 30 సంవత్సరాలుగా వివాదంలో ఉందని ప్రభుత్వ తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఇప్పటికే ఈ భూముల వేలంపై విద్యార్థులతో పాటు పలు రాజకీయ పార్టీలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తూ.. ఆందోళనలు చేసిన సంగతి విదితమే. అయితే ప్రభుత్వ నిర్ణయంపై పలువురు తెలంగాణ హైకోర్టు తో పాటు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై వటా ఫౌండేషన్ కోర్టులో పిల్ దాఖలు చేసింది. ఈ భూమిలో ప్రభుత్వ వేలాన్ని నిలిపివేయాలని, వన్యప్రాణులకు ఆవాసమైన ఆ స్థలాన్ని జాతీయ పార్కు గా ప్రకటించాలని ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. ఈ పిల్ పై బుధవారం తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. నేడు కోర్టు మాట్లాడుతూ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేతలు నిలిపివేయాలని కీలక ఆదేశాలు జారీ చేసింది.

## గాజాపై ఇజ్రాయిల్ దళాలు దాడి : 80 మంది మృతి



గాజా : బుధవారం రాత్రి గాజాలోని ఖాన్ యూనస్ నగరంలోని నివాస భవనాలపై ఇజ్రాయిల్ సైన్యం వైమానిక దాడికి పాల్పడింది. ఇజ్రాయిల్ సైన్యం గాజా అంతటా జరిపిన బాంబు దాడుల్లో 80 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ దాడి తర్వాత శిథిలాల కింద చిక్కుకున్న పాలస్తీనియన్ల కోసం గాజా పౌర రక్షణ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. మరోవైపు జబాలియా శరణార్థి శిబిరంలోని ఐక్యరాజ్యసమితి వైద్య సౌకర్యాల స్థావరంపైనా ఇజ్రాయిల్ దాడి చేసిందని, ఈ దాడిలో మహిళలు, చిన్నారులతో సహా 22 మంది మృతి చెందారని ఆరోపణలను ఇజ్రాయిల్ ఖండించింది. సిరియా, డమాస్కస్, హమాస్ గవర్నరేట్‌లపై ఇజ్రాయిల్ సైన్యం దాడి చేసినట్లు ఇజ్రాయిల్ సైన్యం ధృవీకరించింది. కాగా, మరోవైపు సిరియాపై ఇజ్రాయిల్ సైన్యం దాడి చేసింది. ఇజ్రాయిల్ సైన్యం చేసిన తాజా దాడిలో 9 మంది పౌరులు మృతి చెందారని, పలువురు గాయపడ్డారని దక్షిణా సిరియాలోని డెరా గవర్నరేట్‌లోని ప్రావిన్షియల్ ప్రభుత్వం తెలిపింది. సిరియా రాజధాని డమాస్కస్, మధ్య ప్రావిన్స్ హమాపై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు బాంబు దాడికి పాల్పడ్డాయి. యెమెన్‌లోని హౌతి నియంత్రణలో ఉన్న ప్రాంతాలపై అమెరికా సైన్యం రాత్రిపూట దాడులు జరుపుతోంది. బుధవారం రాత్రి పౌరుల వాహనాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా దాడులకు పాల్పడుతోందని హౌతి మీడియా నివేదించింది.

# చాక్లెట్ పంట.. ధరలేక తంటా

**అంతర్జాతీయ మార్కెట్‌లో కోకో గింజల ధర కిలో రూ.770 పైమాటే**
**వర్షాకాలం పంట పేరిట రూ.200-250కి మించి ధర ఇవ్వని వ్యాపారులు**
**కొత్త పంటకు సైతం కిలోకు రూ.400-450 మాత్రమే చెల్లింపు**
**గతేడాది ఇదే సమయంలో కిలో రూ.1,050 పలికిన ధర**
**సిండికేట్‌గా ఏర్పడి రైతుల శ్రమను దోచేస్తున్న కంపెనీలు**
**పట్టనట్టు వ్యవహరిస్తున్న కూటమి సర్కారు**



**(లోకల్ గైడ్):**అమరావతి: చాక్లెట్ పంట అన్నదాతకు చేదును పంచుతోంది. కంపెనీలు సిండికేట్‌గా మారి కోకో గింజల ధరల్ని అమాతం తగ్గించేయడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. కష్టకాలంలో ఆదుకోవాల్సిన ప్రభుత్వం కంపెనీలకు కొమ్ముకాస్తూ తమని పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. రాష్ట్రంలో 1.12 లక్షల ఎకరాల్లో కోకో తోటలు ఉండగా.. ఎకరాకు 3-4 క్వింటాళ్ల చొప్పున ఏటా 12 వేల టన్నుల గింజల దిగుబడి వస్తోంది. ఇందులో 80 శాతం గింజల్ని క్యాడ్బరీ, మిగిలింది నెస్లే, క్యాంపో, లోటస్ తదితర కంపెనీలు సేకరిస్తున్నాయి. కోకో పంటకు నవంబర్ నుంచి జూన్ వరకు సీజన్. జూలై నుంచి అక్టోబర్ వరకు అన్ సీజన్. దిగుబడిలో రెండొంతులు సీజన్‌లోనూ, ఒక వంతు అన్ సీజన్‌లోనూ చేతికొస్తుంది. గతంలో సీజన్, అన్ సీజన్ అనే తేడా లేకుండా గింజలన్నింటినీ ఒకే రీతిలో అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా కంపెనీలు కొనుగోలు చేసేవి. ఇప్పుడా పరిస్థితి లేకపోవడంతో రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు.

### గతేడాది కిలో గింజల ధర రూ.1,050

గతేడాది ఇదే సమయంలో కిలో కోకో గింజలకు రూ.1,050 ధర లభించింది. ఈ ఏడాది కంపెనీలు సిండికేట్‌గా మారి అనూహ్యంగా ధరలు తగ్గించేయడంతో రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో కిలో గింజల ధర రూ.770కి పైగా పలుకుతుండగా, కంపెనీలు మాత్రం నాణ్యమైన (ప్రీమియం) గింజలకు సైతం రూ.400-450 మధ్య చెల్లిస్తున్నాయి. అన్‌సీజన్ గింజల్ని కొనేందుకు కంపెనీలు ఆసక్తి చూపడం లేదు. ఇదే అదునుగా ప్రైవేటు వ్యాపారులు కిలో రూ.200-250 మధ్య కొనుగోలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రస్తుతం కోతకు వచ్చిన సీజన్ పంటకు సైతం కంపెనీలు గిట్టుబాటు ధర చెల్లించేందుకు ముందుకు రావడం లేదు. కోతకు సిద్ధంగా ఉన్న పంట కాకుండా రైతుల వద్ద దాదాపు 1,500 టన్నులకు పైగా కోకో గింజల నిల్వలున్నాయి.

### దిగుమతుల వల్లే..

ఈ ఏడాది చాక్లెట్ కంపెనీలు విదేశాల నుంచి కోకో గింజలు, పొడి, బటర్ దిగుమతి చేసుకోవడంతో ఇక్కడి రైతులు పండించిన పంటకు డిమాండ్ లేకుండాపోయింది. కోకో రైతుల్లో అత్యధికులు కౌలుదారులే. ఎకరాకు రూ.1.10 లక్షల నుంచి రూ.1.50 లక్షల వరకు కౌలు చెల్లిస్తుంటారు. తెగుళ్లు, చీడపీడలు, యాజమాన్య పనుల కోసం ఏటా రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు పెట్టుబడి పెడుతుంటారు. ఆశించిన స్థాయిలో దిగుబడులు రాక సతమతమవుతున్న రైతులు కంపెనీల మాయాజాలం వల్ల తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. సీజన్, అన్‌సీజన్‌తో సంబంధం లేకుండా అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా కోకో గింజల్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా.. ప్రభుత్వం జోక్యం చేసుకుని కంపెనీల మాయాజాలాన్ని అడ్డుకోవాలని ఏపీ కోకో రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ధరల స్థిరీకరణ నిధి పథకాన్ని కోకో రైతులకూ వర్తింప చేయాలని కోరారు. కోకో రైతులను ఆదుకోకపోతే ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### ప్రభుత్వం స్పందించడం లేదు

ఎకరాకు రూ.1.40 లక్షల చొప్పున చెల్లించేలా 60 ఎకరాలను కౌలుకు తీసుకుని కోకో సాగు చేస్తున్నా. ఎకరాకు రూ.40 వేల వరకు పెట్టుబడులు అవుతున్నాయి. అన్‌సీజన్‌కు సంబంధించి 7 టన్నుల గింజలు ఉండగా.. కిలో రూ.330 చొప్పున 2.50 టన్నులు అమ్మాను. మిగిలిన 4.50 టన్నులు అమ్ముదామంటే కొనేవారు లేదు. సీజన్‌కు సంబంధించి 7 టన్నుల గింజల్ని కిలో రూ.550 చొప్పున కొన్నారు. ఇంకా 4 టన్నులు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పుడు కిలో రూ.450కు మించి కొనలేమని చెబుతున్నారు. మరో రెండు టన్నుల వరకు పంట రావాల్సి ఉంది. ఈ ఏడాది పెట్టుబడులు కూడా వచ్చేలా కనిపించడం లేదు. లీజుకు చెల్లించాల్సిన మొత్తం నష్టపోయినట్టే. పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. ఏమాత్రం స్పందించలేదు.

### రూ.45 లక్షలకు పైగా నష్టపోతున్నా

ఈ రైతు పేరు అవర్ని అనిల్‌కుమార్. ఏలూరు జిల్లా పెదవేగి మండలం రాయన్నపాలేనికి చెందిన ఈయన 150 ఎకరాలను కౌలుకు తీసుకుని.. ఎకరాకు రూ.1.40 లక్షల చొప్పున కౌలు చెల్లిస్తూ కోకో సాగు చేస్తున్నారు. ఎకరాకు రూ.40 వేల చొప్పున పెట్టుబడి అవుతోంది. ఎకరాకు 3.50 క్వింటాళ్ల చొప్పున కోకో గింజల దిగుబడి వచ్చింది. అన్ సీజన్(వర్షాకాలం)లో తీసిన పంటను కొనేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. బతిమాలుకుంటే కిలోకు రూ.200-250 మించి ధర ఇచ్చేది లేదంటున్నారు. గతేడాది ఇదే సమయంలో సీజన్, అన్ సీజన్‌తో సంబంధం లేకుండా కిలో గింజలకు రూ.1,050 చొప్పున ధర దక్కింది. ఈ ఏడాది అమాంతం ధర తగ్గిపోవడంతో ఎకరాకు రూ.30 వేల చొప్పున మొత్తంగా తాను రూ.45 లక్షల మేర నష్టపోతున్నట్టు రైతు అనిల్‌కుమార్ ఘొల్లుమంటున్నారు. కోకో గింజల్ని కొనుగోలు చేసే కంపెనీలు సిండికేట్‌గా మారి ధరల్ని దారుణంగా తగ్గించేయడంతో కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన చెందుతున్నారు.

# బిల్లుపై ఎవరి వాదనేమిటి?


**వక్ఫ్ ఆస్తులు కాజేసే కుట్రే పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం విపక్షాలు, ముస్లిం సంఘాలు**
**మెరుగైన నిర్వహణ కోసమే: కేంద్రం**

**(లోకల్ గైడ్):**వక్ఫ్. కొద్ది రోజులుగా దేశమంతటా చర్చనీయంగా మారిన అంశం. ఇస్లాం సంప్రదాయంలో ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానం లేదా విరాళాన్ని వక్ఫ్ అంటారు. వక్ఫ్ ఆస్తులన్నీ అల్లాకు చెందుతాయని భావిస్తారు. కనుక వాటి అమ్మకం, ఇతర ప్రయోజనాలకు వాడకం పూర్తిగా నిషిద్ధం. మసీదులు, మదర్సాలు, శ్మశానవాటికలు, అనాథాశ్రమాల నిర్మాణ నిర్వహణ తదితరాల నిమిత్తం ఉపయోగించాలి. భారత్‌లో వక్ఫ్ సంప్రదాయం 12వ శతాబ్దంలో దిల్లీ సుల్తానుల హయాంలో మొదలైంది. స్వాతంత్ర్యానంతరం 1954లో కేంద్ర వక్ఫ్ చట్టం వచ్చింది. దాని స్థానంలో 1995లో తెచ్చిన కొత్త చట్టం ద్వారా వక్ఫ్ బోర్డులకు మరిన్ని అధికారాలు దఖలు పడ్డాయి. వాటిని అపరిమితంగా

**వక్ఫ్ బిల్లులోని ముఖ్యాంశాలు...**

1. వక్ఫ్ బోర్డుల్లో ముస్లింలు మాత్రమే సభ్యులుగా ఉంటారు. వక్ఫ్ కౌన్సిల్‌తో పాటు రాష్ట్ర బోర్డుల్లో ఇద్దరు ముస్లిమేతరులకు స్థానం కల్పించాలి.
2. వక్ఫ్ బోర్డులో కనీసం ఇద్దరు మహిళలుండటం కూడా తప్పనిసరి
3. వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పులను 90 రోజుల్లోగా హైకోర్టులో సవాలు చేయవచ్చు.
4. వక్ఫ్ ట్రిబ్యునల్‌లో జిల్లా జడ్జితో పాటు రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి స్థాయి ఉన్నతాధికారి కూడా ఉండాలి.
5. ఏదైనా ఆస్తి వక్ఫ్ బోర్డుదా, కాదా అన్న వివాదం తలెత్తితే దానిపై ప్రభుత్వం నియమించే ఉన్నతాధికారి నిర్ణయమే అంతిమం.
6. నూతన వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిన ఆర్నెల్ల లోపు ప్రతి వక్ఫ్ ఆస్తినీ సెంట్రల్ డేటాబేస్‌లో విధిగా నమోదు చేయించాలి
7. ఇప్పటిదాకా ముస్లిమేతరులు కూడా వక్ఫ్ బోర్డులకు విరాళాలు, దానాలు ఇవ్వవచ్చు. ఇకపై కనీసం ఐదేళ్లుగా ఇస్లాంను అనుసరిస్తున్న వాళ్లు మాత్రమే వక్ఫ్ బోర్డులకు దానాలివ్వడానికి అర్హులు.

పెంచుతూ యూపీఏ ప్రభుత్వం 2013లో మరిన్ని సవరణలు చేసింది. దేశవ్యాప్తంగా 8.7 లక్షలకు పైగా వక్ఫ్ ఆస్తులున్నాయి! వీటన్నింటికీ కలిపి 9.4 లక్షల ఎకరాలున్నాయి! ఆ లెక్కన వక్ఫ్ బోర్డులు దేశంలో మూడో అతి పెద్ద భూ యజమానులుగా అవతరించాయి. వాటి భూముల మొత్తం విలువ కనీసం రూ.1.2 లక్షల కోట్ల పై చిలుకేనని అంచనా. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 వక్ఫ్ బోర్డులున్నాయి. వాటిలో అవినీతి తీవ్ర సమస్యేనని ముస్లిం సంఘాలు కూడా అంగీకరిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే దేశవ్యాప్తంగా 60 వేలకు పైగా వక్ఫ్ స్థలాలు అన్యాక్రాంతమయ్యాయి. 13 వేలకు పైగా



ఆస్తులు కోర్టు వివాదాల్లో ఉన్నాయి. ఇక 4.35 లక్షల ఆస్తుల గురించి

**బిల్లుపై అభ్యంతరాలివీ...**

- వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులకు, షియా, బోహ్రా, ఆగాఖానీ, ఓబీసీ వర్గాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించడం తమ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం.
- ఇది మత సంస్థలైన వక్ఫ్ బోర్డులను లౌకికీకరించే ప్రయత్నమే. ధార్మిక, సేవా కార్యక్రమాలకు సంస్థలను ఏర్పాటు చేసుకోవడం, నిర్వహించుకోవడం ఆర్టికల్ 26 ద్వారా రాజ్యాంగం కల్పించిన మతపరమైన హక్కును ఇది కాలరాస్తోంది.
- ఇతర మతాలకు చెందిన బోర్డులకు కూడా ఇదే ప్రాతిపదికను వర్తింపజేసి వాటిలో ముస్లింలను నియమిస్తారా?
- వక్ఫ్ బోర్డుల పనితీరును పారదర్శకంగా, మరింత సమర్థంగా మార్చేందుకే బిల్లు తెచ్చామని చెబుతున్నా, అందుకు ఏం చేస్తారో బిల్లులో ఎక్కడా ప్రస్తావన కూడా లేదు.
- ప్రతి వక్ఫ్ ఆస్తినీ ఆర్నెల్లలోపు సెంట్రల్ డేటాబేస్‌లో విధిగా నమోదు చేయని పక్షంలో వాటికి సంబంధించిన వివాదాల్లో కోర్టులను ఆశ్రయించే వీలుండదనడం దారుణం. అత్యధిక వక్ఫ్ ఆస్తులు దశాబ్దాల తరబడి వారి అనుభవంలో ఉన్నాయి. అలాంటి వాటిని ఆర్నెల్లలోగా నమోదు చేసుకోవడమెలా సాధ్యం?
- పేద ముస్లింలకు న్యాయం చేయాలన్న చిత్తశుద్ధే మోదీ సర్కారుకు ఉంటే ప్రస్తుత వక్ఫ్ చట్టాన్ని మరింత మెరుగుపరచాల్సింది. తద్వారా ఫెసిలిటేటర్‌గా వ్యవహరించాల్సింది పోయి వక్ఫ్ ఆస్తులపై హక్కులను లాక్కునేందుకు ప్రయత్నిస్తోంది.
- చిరకాలంగా మత, సేవాపరమైన కార్యక్రమాలకు వాడే ఆస్తిని సరైన డాక్యుమెంట్లు లేకున్నా వక్ఫ్ ఆస్తిగానే పరిగణించే 'వక్ఫ్ బై యూజర్' నిబంధన రద్దు ప్రతిపాదన కూడా సరికాదు.
- ఏదైనా ఆస్తి వక్ఫ్ బోర్డుకు చెందుతుందా, ప్రభుత్వానికా అన్న వివాదం తలెత్తితే దానిపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారి నిర్ణయమే అంతిమమన్న ప్రతిపాదనా వివక్షాపూరితమే. ఎందుకంటే ఆ తీర్పు ప్రభుత్వానికే అనుకూలంగా ఉంటుంది.
- వక్ఫ్ భూముల వివాదాలపై వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పు ఇప్పుడు అంతిమం కాదు. కోర్టుల్లో సవాలు చేయవచ్చు. అయినా పనిగట్టుకుని ఆ మేరకు కొత్తగా ప్రతిపాదన చేయడం వెనక దురుద్దేశాలు దాగున్నాయి.
- వక్ఫ్ ట్రిబ్యునల్‌లో జిల్లా జడ్జి, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారి ఉండాలనడం కూడా వాటిపై పెత్తనం చెలాయించే ప్రయత్నమే.

**ప్రభుత్వ వాదన**

- వక్ఫ్ బోర్డుల్లో అవినీతిని రూపుమాపి వాటి ఆస్తుల వినియోగంలో పూర్తి పారదర్శకత తీసుకురావడం.
- ఆగాఖానీలు, బోరాలు, పస్మాందా ముస్లింలు, ముస్లిం మహిళలకు కూడా వక్ఫ్ ఆస్తుల్లో సముచిత భాగస్వామ్యం కల్పించాం.
- వక్ఫ్ ఆస్తుల నమోదును తప్పనిసరి చేయడం వల్ల వాటి దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయవచ్చు.
- వక్ఫ్ బోర్డుల్లో మహిళలకు కూడా విధిగా స్థానం కల్పించడం ద్వారా లింగ సమానత్వం సాధ్యపడుతుంది.
- వక్ఫ్ ఆస్తులను డిజిటైజ్ చేయడం ద్వారా ఆర్థిక అవకతవకలను అడ్డుకట్ట పడుతుంది.
- ముస్లిం దేశాల్లో కూడా వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ పర్యవేక్షణ, నియంత్రణ ఉంటుంది.

సమాచారమే లేదు! వక్ఫ్ భూములను రక్షించాల్సిన ప్రభుత్వమే వాటిని అన్యాక్రాంతం చేస్తోందని సచార్ కమిటీ ఆక్షేపించింది కూడా. అయితే తీవ్ర వాద వివాదాల నడుమ వక్ఫ్ సవరణ బిల్లును లోక్‌సభ బుధవారం ఆమోదించింది. కేంద్ర వక్ఫ్ మండలి, రాష్ట్ర వక్ఫ్ బోర్డుల ఏర్పాటుకు ఈ బిల్లు వీలు కల్పిస్తోంది. ఈ బిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నది విపక్షాల ఆరోపణ. దీన్ని వక్ఫ్ భూములను ముస్లింల నుంచి లాక్కునేందుకు మోదీ సర్కారు కుట్రగా మజ్లిస్ వంటి పార్టీలు అభివర్ణిస్తున్నాయి. ఇందులోని పలు ప్రతిపాదనలు 14, 26, 26, 29 తదితర ఆర్టికల్స్‌కు పూర్తిగా విరుద్ధమని వాదిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వక్ఫ్ రగడపై ఇండియాటుడే న్యూస్ చానల్ కన్సల్టింగ్ ఎడిటర్ రాజ్‌దీప్ సర్దేశాయ్ బుధవారం చర్చా కార్యక్రమం నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా, వ్యతిరేకంగా పలు పార్టీల నేతలు తదితరులు, నిపుణులు వాదనలు విన్పించారు. వక్ఫ్ ఆస్తులు అంతిమంగా పేద ముస్లింల అభ్యున్నతికి దోహదపడాలన్నదే తాజా బిల్లు ఉద్దేశమని ప్రభుత్వం చెబుతుండగా అందులోని ప్రతిపాదనలను అంశాలవారీగా విపక్షాలు దుయ్యబట్టాయి.

# గాజాలో ఆకలి కేకలు- పిండీ లేదు.. తిండీ లేదు

**బేకరీలన్నీ మూసివేత**
**అంతర్జాతీయ సాయానికి ఇజ్రాయెల్ మోకాలడ్డు**

**(లోకల్ గైడ్):**రంజాన్ పండుగతో పాటే ప్రపంచవ్యాప్తంగా ముస్లింల ఉపవాస దీక్షలు ముగిసినా గాజాలో మాత్రం పాలస్తీనియన్లకు నిత్య ఉపవాసాలే కొనసాగుతున్నాయి. తినడానికి ఏమీ లేక ఖాళీ జనం డొక్కలెండుతున్నాయి. గాజాకు మానవతా సాయాన్ని, ఆహార సరఫరాను ఇజ్రాయెల్ పూర్తిగా అడ్డుకోవడంతో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడింది. ఐరాసతో పాటు అంతర్జాతీయ సమాజం భారీ పరిమాణంలో పంపిన ఆహార నిల్వలన్నీ సరిహద్దుల వద్దే కుళ్లిపోతున్నాయి. గాజా ఏమో నిస్సహాయ స్థితిలో ఆకలితో యుద్ధం చేస్తోంది. రంజాన్ పండుగ సందర్భంగా కూడా కనీసం రొట్టెముక్కయినా దొరకని కుటుంబాలెన్నో...! ఇది చాలదన్నట్టు పిండి నిల్వలు కూడా పూర్తిగా నిండుకోవడంతో తాజాగా గాజాలో బేకరీలన్నీ మూతబడ్డాయి!! ఈద్. పవిత్ర రంజాన్ మాసానికి ముగింపు. సాధారణంగా అయితే గాజావాసులకూ వేడుకే. కుటుంబాలన్నీ కలిసి ఆనందంగా పండుగ జరుపుకొంటాయి. కానీ గతేడాది మాదిరిగానే ఈసారి కూడా అక్కడ ఈద్ పాలస్తీనావాసుల ఆకలి కేకలు, ఇజ్రాయిల్ బాంబు దాడుల నడుమే ముగిసింది. యుద్ధం దెబ్బకు గాజా ఆహారోత్పత్తి సామర్థ్యం పూర్తిగా పడకేసింది. దాంతో తిండికి కూడా అంతర్జాతీయ సాయంపైనే ఆధారపడుతోంది. ఇజ్రాయెల్ మాత్రం తమ బందీల విడుదల కోసం హమాస్‌పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాల్లో భాగంగా మార్చి నుంచే గాజాకు ఆహారం, మానవతా సాయం సరఫరాను పూర్తిగా నిలిపివేసింది. దాంతో సహాయక ట్రక్కులు గాజాలో అడుగు పెట్టి మూడు వారాలు దాటింది. 18 నెలల క్రితం యుద్ధం మొదలైనప్పటి నుంచీ గాజాకు ఇంతకాలం పాటు ఎలాంటి ఆహార సరఫరాలూ అందకపోవడం ఇదే తొలిసారి. దాంతో ఇంధనం తదితరాల కొరత తారస్థాయికి చేరింది. అంతేకాదు, కనీసం పిండి నిల్వలు కూడా లేని పరిస్థితి! దాంతో బుధవారం గాజాలోని బేకరీలన్నీ మూతబడ్డాయి. స్థానిక బేకరీ యజమానుల సంఘం చీఫ్ అబ్దెల్ నాసర్ అల్-అజ్రామి ఈ మేరకు ప్రకటించారు. "గిడ్డంగుల్లో పిండి పూర్తిగా అయిపోయినట్టు వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం (డబ్ల్యూఎఫ్‌పీ) మాకు తెలిపింది. ఇజ్రాయిల్ రఫా క్రాసింగ్ తదితరాలను తెరిచి సహాయక సామగ్రి, మానవతా సాయాలను తిరిగి గాజాలోకి అనుమతించేదాకా బేకరీలు పనిచేయబోవు"అని వెల్లడించారు.



### అబద్ధాలతో నిద్రపుచ్చుతూ...

పాలస్తీనియన్ల ఆకలిని తీరుస్తున్న ప్రధాన వనరు రొట్టె మాత్రమే. చికెన్, మాంసం, కూరగాయలు అందుబాటులో లేకపోవడమే ఇందుకు కారణం. అందుబాటులో ఉన్న ఇతర ఆహార పదార్థాలను రొట్టెను తింటూ రోజులు వెళ్లదీస్తున్నారు. "పరిస్థితి వివరించలేనంత దారుణంగా ఉంది. నా కుటుంబసభ్యులకు బ్రెడ్ కోసం ఉదయం 8 గంటల నుంచీ వెతుకుతున్నాను. డెయిర్ అల్-బలాహ్‌లోని అన్ని బేకరీల చుట్టూ తిరిగా. ఒక్కటి కూడా పనిచేయడం లేదు. పిండి లేదు. కట్టె లేదు. ఏమీ లేవు. కనీసం తాగేందుకు నీళ్లు కూడా లేవు. ఇంత దారుణం చూస్తామని ఎన్నడూ అనుకోలేదు"అని ఇబ్రహీం అల్ కుర్ద్ అనే స్థానికుడు వాపోయాడు. "పిల్లలు రాత్రి భోజనం చేయకుండానే పడుకుంటున్నారు. ఈ ఒక్క రాత్రికి ఓపిక పట్టండి, ఉదయాన్నే పిండి తెచ్చుకుందామని వారికి అబద్ధాలు చెబుతూ నిద్రపుచ్చుతున్నాం"అంటూ కన్నీటిపర్యంతమయ్యాడు. రఫా తదితర క్రాసింగ్‌లను తిరిగి తెరిచేలా ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయ సమాజం ఒత్తిడి తేవాలని ఆయన వేడుకుంటున్నాడు.

### చుక్కల్లో పిండి ధరలు...

రొట్టెతో పాటు గాజావాసులకు వంట కోసం గ్యాస్‌ను కూడా బేకరీలే అందించేవి. అవి మూతబడటంతో తిండి వండుకోవడానికి కలపనే ఆశ్రయిస్తున్నారు. కానీ దానికీ తీవ్ర కొరతే ఉంది. కలపను బ్లాక్ మార్కెట్లో అడ్డగోలు ధరలకు అమ్ముతున్నారు. దాంతో అదీ జనానికి అందుబాటులో లేకుండా పోయింది. నూనె, ఈస్ట్ వంటి బేకింగ్ పదార్థాలు కూడా కొనలేని పరిస్థితి! బేకరీలు మూతబడటంతో పిండి ధరలకు అమాంతం రెక్కలొచ్చాయి. ఒక్క సంచీ ఏకంగా 400 షెకెల్స్ (115 డాలర్ల)కు అమ్ముతున్నారు. యుద్ధానికి ముందు 25 షెకెల్స్ ఉండేది. గత జనవరిలో స్వల్పకాలిక కాల్పుల విరమణ సందర్భంగా కూడా 35 షెకెల్స్‌కు దొరికేది. "ప్రజలు ఇప్పుడు యుద్ధ భయాన్ని, బాంబు దాడులను, వలస కష్టాలను, అన్నింటినీ మర్చిపోయారు. వారి ఆలోచనలన్నీ ఏ పూటకు ఆ పూట పిండి ఎలా దొరుకుతుందా అన్నదాని మీదే ఉన్నాయి"అని ఉత్తర గాజాకు చెందిన ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ అహ్మద్ డ్రెమ్లీ ఆవేదన వెలిబుచ్చారు. "యుద్ధం మొదలైనప్పుడు ప్రజలు ఆరోగ్యంగా, దేన్నయినా తట్టుకునే సామర్థ్యంతో ఉన్నారు. ఇప్పుడంతా మారిపోయింది. రొట్టెకు కూడా దిక్కు లేదు! దాంతో జనం ఏది దొరికినా తిని కడుపు నింపుకుంటున్నారు. కానీ కొద్ది రోజులుగా చాలామందికి తినేందుకు ఏమీ దొరకడం లేదు. బియ్యం కొనడానికి అప్పు చేస్తున్నారు. ఇంట్లో ఉన్నవన్నీ అమ్ముకుంటున్నారు. చాలామంది పాలస్తీనియన్లు రద్దీగా ఉన్న గుడారాల్లో బతుకీడుస్తున్నారు. కొందరైతే వీధుల్లోనే నిద్రపోతున్నారు. తిండి వండుకునే పరిస్థితులు కూడా లేవు"అంటూ గాజాలోని దైన్యాన్ని ఆయన వివరించారు.

### దారుణ సంక్షోభం: ఐరాస

"కాల్పుల విరమణ సమయంలో గాజాలోకి రోజుకు 500 నుంచి 600 ట్రక్కుల్లో సహాయక సామగ్రి వచ్చేది. ఇప్పుడవన్నీ ఆగిపోయాయి. కాల్పుల విరమణ ముగిసి యుద్ధం తిరిగి మొదలైనప్పటినుంచీ ఘోరమైన మానవతా సంక్షోభం నెలకొంది. మార్చి 2 నుంచి గాజాలోకి మానవతా సాయాన్ని ఇజ్రాయెల్ పూర్తిగా ఆపేసింది. ముఖ్యంగా బేకరీల మూతతో ఆహారం కోసం కేవలం వాటిపైనే ఆధారపడ్డ లక్షలాది మంది అల్లాడుతున్నారు. దిగ్బంధాన్ని తక్షణం ఎత్తేయకపోతే గాజాలో త్వరలోనే మరణమృదంగం తప్పదు"అని ఐక్యరాజ్యసమితి పాలస్తీనా శరణార్థుల ఏజెన్సీ (యూఎన్‌ఆర్డబ్ల్యూఏ) కమిషనర్ జనరల్ ఫిలిప్ లజారి హెచ్చరించారు.

## రాజ్యాంగంపై దారుణమైన దాడి : సోనియాగాంధీ



**(లోకల్ గైడ్):**న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో వక్ఫ్‌బిల్లును ఆమోదింపజేసుకుంది. ఈవిధమైన కేంద్ర ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సిపిపి) ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ తీవ్రంగా విమర్శించారు. ఈ బిల్లును రాజ్యాంగంపై దారుణమైన దాడిగా ఆమె అభివర్ణించారు. నేడు పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వక్ఫ్‌బిల్లుపై రాజ్యసభలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఆ పార్టీ సభ్యులతో చర్చించారు. ఈ బిల్లుపై 12 గంటలపాటు చర్చించినప్పటికీ సభలో ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా లోక్‌సభ ప్రొసీడింగ్స్‌ని బుల్డోజ్ చేశారని ఆమె ఆరోపించారు. దేశాన్ని శాశ్వతంగా అగాధంలోకి నెట్టే వ్యూహాత్మక చర్యల్లో భాగంగానే మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని సోనియా విమర్శించారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్, రాజ్యసభలో ఖర్గేజీని మాట్లాడేందుకు అవకాశమివ్వకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా ప్రతిపక్షాల నిరసనల్ని నిరోధించడానికే ఈవిధమైన చర్యలకు పాల్పడుతున్నట్లు ఆమె ఆరోపించారు.

## మమతా బెనర్జీ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ



**(లోకల్ గైడ్):**న్యూఢిల్లీ : పశ్చిమబెంగాల్ మమతా బెనర్జీ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పశ్చిమబెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ కింద 25,000కు పైగా టీచర్స్, బోధనేతర సిబ్బంది నియామకాన్ని రద్దు చేస్తున్నట్లు కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పుని సుప్రీంకోర్టు సమర్థించింది. మొత్తం ఎంపిక ప్రక్రియ తారుమారు మరియు మోసంతో ప్రభావితమైందని, నియామక ప్రక్రియ విశ్వసనీయత , చట్టబద్ధత ఉల్లంఘనకు గురైందని సుప్రీంకోర్టు పేర్కొంది. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి కారణం కనిపించడం లేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ పి.వి.సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ నియామకాలు మోసంతో జరిగాయని, వంచనపూరితమని పేర్కొంది. మూడు నెలల్లోగా తాజా ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2016లో నియమితులైన వారు అప్పటి నుండి పొందిన జీతాన్ని తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొంది. విభిన్నప్రతిభావంతులకు కోర్టు సడలింపు ఇచ్చింది. వారు ప్రస్తుత పోస్టుల్లో కొనసాగవచ్చని తెలిపింది. కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ మమతా బెనర్జీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర ప్రభుత్వం సృష్టించిన సూపర్ న్యూమరీ పోస్టులు ఈ కేసులో కీలకంగా మారాయి. 2016లో రాష్ట్రస్థాయి ఎంపిక పరీక్షకు 23 లక్షలకు పైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఖాళీగా ఉన్న పోస్టుల సంఖ్య 24,640. అయితే టిఎంసి ప్రభుత్వం 25,753 నియామక పత్రాలు జారీ చేసింది. కొన్ని నియామకాలు సూపర్ న్యూమరిక్ పోస్టుల్లో జరిగాయి. ఈ సూపర్ న్యూమరిక్ పోస్టులు అక్రమ నియామకాలకు అవకాశం కల్పించాయని రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. ఉపాధ్యాయ నియామకాల అవకతవకల కేసులో ఇప్పటికే మాజీ విద్యామంత్రి పార్థ ఛటర్జీ, మమతా బెనర్జీకి విశ్వసనీయుడైన నేత ఫిర్హాద్ హాకిమ్ సహా పలువురు జైలులో ఉన్న సంగతి తెలిసిందే.

## ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు : ఐఎండి



**(లోకల్ గైడ్):**న్యూఢిల్లీ : రాబోయే రోజుల్లో ఢిల్లీ, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో ఇళ్ల నుంచి బయటకు రావద్దని ప్రజలకు వాతావరణశాఖ సూచించింది. ఏప్రిల్ 7 నాటికి ఢిల్లీలో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది. దేశ రాజధాని ప్రాంతంలో తీవ్రమైన వేడిగాలులు వీచే అవకాశం ఉందని, రాబోయే రోజుల్లో ప్రత్యేకించి దేశ రాజధాని ప్రాంతంలో 40 డిగ్రీల కంటే పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేశారు. కాగా, రాబోయే వారం రోజుల్లో రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో ఎండలు మండుతాయని ఐఎండి అంచనా వేసింది. గుజరాత్‌లోని సౌరాష్ట్ర, కచ్‌లలో రాబోయే ఏడు రోజుల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. ఇక ఏప్రిల్ 5 నుంచి 8 వరకు పశ్చిమ రాజస్థాన్‌లో, ఏప్రిల్ 7-8 వరకు తూర్పు రాజస్థాన్‌లో కూడా తీవ్రమైన ఎండలతోపాటు వేడిగాలలు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఒకవైపు ఎండలు మండుతుంటే మరోవైపు అనూహ్యంగా తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. ఏప్రిల్ 3 నుంచి 5 వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ క్రమంలో కర్ణాటక తీరప్రాంత కనుమల వెంబడి భారీ వర్షాలు కురుస్తాయి. ఏప్రిల్ 3 నుంచి 6 వరకు కేరళ, పుదుచ్చేరిలో మహే నగరాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. ఏప్రిల్ 3-4 తేదీల్లో మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, జార?ండ్, ఒడిశా రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి.

## 3 వేలు దాటిన మయన్మార్ భూకంప మృతుల సంఖ్య..!



**(లోకల్ గైడ్):**మయన్మార్ : మయన్మార్ భూకంప మహా విపత్తులో మరణించినవారి సంఖ్య 3 వేలు దాటింది. వేల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. నిమిషాల వ్యవధిలోనే 7.7, 6.3 తీవ్రతతో భూమి కంపించడంతో . అక్కడి రోడ్లు, వంతెనలు, ఇండ్లు శిథిలమైపోయాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించే కొద్దీ మఅతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటి వరకూ 3,085 మంది మరణించినట్లు మయన్మార్ సైన్యం గురువారం ప్రకటించింది. దాదాపు 4,715 మంది గాయపడినట్లు పేర్కొంది. మరో 341 మంది గల్లంతైనట్లు ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దేశంలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించింది. 17 దేశాల నుంచి వచ్చిన సహాయ సిబ్బంది శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని రక్షించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. ఈ విపత్తులో అండగా నిలబడి అవసరమైన సాయాన్ని అందిస్తున్న దేశాలకు ఈ సందర్భంగా సైన్యం కఅతజ్ఞతలు తెలిపింది. మరోవైపు ప్రస్తుత విపత్తు కారణంగా మఅతుల సంఖ్య 10 వేలు దాటే అవకాశముందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేసిన సంగతి తెలిసిందే.

# ఇకనైనా అరాచకం ఆగేనా!






**(లోకల్ గైడ్):**రాచరికాల్లో అధికారానికీ, దర్పానికీ, దానిద్వారా లభించే న్యాయానికీ రాజదండం చిహ్నం. ఈమధ్యకాలంలో బుల్‌డోజర్ అలాంటి పాత్ర పోషిస్తున్న వైనం కనబడుతోంది. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ పాలన మొదలయ్యాక బుల్‌డోజర్ అర్థం, దాని పరమార్థం మారిపోయాయి. ఆ రాష్ట్రాన్ని చూసి మరికొన్ని రాష్ట్రాలు వాతలు పెట్టుకోవటం కూడా మొదలైంది. ఈ నేపథ్యంలో 2021 మార్చిలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అమానవీయంగా, చట్టవిరుద్ధంగా ఆవాసాలను కూల్చేసిన అధికారగణంపై మంగళవారం సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయటంతోపాటు, ఇళ్లు కోల్పోయిన ఆరుగురు పిటిషనర్లకూ ఆరువారాల్లో రూ. 10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అంతేకాదు... ఈ ఉదంతం తమ అంతరాత్మను తీవ్రంగా కలవరపరిచిందని ధర్మాసనం తెలియజేసింది. అధికారమంటే ఇష్టానుసారం ఏదైనా చేయడానికి దొరికిన లైసెన్స్‌గా భావించే సంస్కృతి దేశంలో ముదిరిపోయింది. ఒక్క యూపీలోనేకాదు... మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ వగైరాల్లో ఇలాంటి ఉదంతాలు చోటుచేసుకున్న తీరు గమనిస్తే ఇదో అంటువ్యాధిగా మారిందన్న అభిప్రాయం కలుగుతుంది. ఏదైనా కేసులో నిందితులుగా ఉన్నా లేదా శిక్షపడినా... అధికార పక్షానికి అనుకూలంగా లేకపోయినా అలాంటివారి ఇళ్లూ, దుకాణాలూ కూల్చేయడానికి బుల్‌డోజర్‌లు అత్యుత్సాహంతో ఉరుకుతున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. నిర్మాణ నిబంధనల్ని తీవ్రంగా ఉల్లంఘించారని తేలినా, ప్రభుత్వ భూమినో, మరొకరి భూమినో దురా క్రమించి కట్టారని తేలినా అలాంటివాటిని కూల్చేయటాన్ని ఎవరూ తప్పుబట్టరు. కానీ అందుకొక విధానం ఉండాలి. చట్ట నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి. తప్పు చేశారని ఆరోపణ లొచ్చినవారికి తగిన నోటీసులిచ్చి వారి సంజాయిషీ కోరాలి. సంతృప్తి చెందనట్టయితే ఆక్రమణ దారులకు హేతుబద్ధమైన వ్యవధినిచ్చి కూల్చివేత ప్రక్రియ ప్రారంభించాలి. ఇప్పుడు సుప్రీంకోర్టు విచారిస్తున్న కేసు సంగతే తీసుకుంటే 2021 మార్చి 1న మొదటిసారి అక్కడ నివాసముంటున్నవారికి నోటీసులు వచ్చాయి. వారికి అంతకు దాదాపు మూణ్ణెల్ల ముందే... అంటే జనవరి 8న నోటీసులిచ్చినట్టు, అందులో ఆ నెల 27లోగా ఎవరికివారు సొంత ఖర్చులతో ఇళ్లు కూల్చేయాలని ఆదేశించినట్టు ఉంది. దానికి స్పందన రాకపోవటంతో తాజాగా నోటీసులు జారీచేశామని అందులో పేర్కొన్నారు. మరో ఆరు రోజుల్లో బుల్‌డోజర్‌లతో వచ్చి ఇళ్లు కూల్చేశారు. తొలుత నోటీసులు వ్యక్తిగతంగా ఇవ్వటానికి చేసిన ప్రయత్నం విఫలం కావటంతో ఇళ్ల దగ్గర అతికించామన్న ప్రభుత్వ వాదనను న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ లతో కూడిన బెంచ్ విశ్వసించలేదు. పిటిషనర్లకు సహేతుకమైన వ్యవధినిచ్చిన దాఖలా కనబడటం లేదని, ఇది పౌరులకు రాజ్యాంగంలోని 21వ అధికరణ ద్వారా సమకూరిన ఆవాస హక్కును ఉల్లంఘించటమేనని తేల్చిచెప్పింది. ఈ తీర్పు అనేకవిధాల ఎన్నదగినది. పిటిషనర్లకు ఆ స్థలంపై చట్టబద్ధమైన హక్కుందా లేదా అన్న అంశంలోకి ధర్మాసనం పోలేదు. దానిపై వారు విడిగా న్యాయస్థానాల్లో తేల్చుకోవాల్సిందే! 2023 ఏప్రిల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన రాజకీయ నాయకుడు, పలు కేసుల్లో నింది తుడైన అతీఖ్ అహ్మద్ అక్రమంగా ఆక్రమించుకున్న భూమిలో ఈ ఇళ్లున్నాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఎన్నడో 1906లో అప్పటి అలహాబాద్ జిల్లా కలెక్టర్ షకీర్ అహ్మద్ అనే వ్యక్తికి 30 ఏళ్లకు లీజుకిచ్చి మరో రెండు దఫాలు పొడిగించుకునే వీలు కల్పించారని రికార్డులు చెబు తున్నాయి. 1960లో జిల్లా మేజిస్ట్రేట్ అనుమతితో షకీర్ దాని హక్కుల్ని వేరేవారికి బదలాయించాడు. ఆ తర్వాత క్రమంలో అది మరికొందరి చేతులు మారింది. చివరకు ప్రస్తుత పిటిషనర్లు దాన్ని కొనుగోలు చేశారు. ప్రభుత్వం వాదిస్తున్నట్టు ఆ కొనుగోలు చెల్లకపోవచ్చు. అది ప్రజా ప్రయోజనం కోసం వినియోగించాల్సిన భూమే కావొచ్చు. అంతమాత్రాన నిబంధనలకు తిలోదకాలిచ్చి ఇళ్లు కూల్చటం సరైన చర్య కాదు. సుప్రీంకోర్టు తీర్పు దీన్ని తేటతెల్లం చేసింది. ఈ సందర్భంగా వేరేచోట బుల్‌డోజర్ కూల్చివేతలు సాగిస్తుండగా ఒకటో తరగతి బాలిక అనన్యా యాదవ్ తన స్కూల్ బ్యాగ్‌ను రక్షించుకోవటానికి మంటలంటుకున్న షెడ్ సమీపానికి వెళ్లిన వీడియోను న్యాయమూర్తులు ప్రస్తావించటం గమనార్హం. అలాంటి ఉదంతాలు అందరినీ దిగ్భ్రాంతిపరుస్తాయన్న వారి వ్యాఖ్యలతో ఏకీభవించని వారుండరు. గత నవంబర్‌లో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సైతం ఇటువంటి వ్యాఖ్యలే చేసింది. 'ఇళ్లు కూల్చినప్పుడల్లా నిశిరాత్రిలో నడిరోడ్లపై చిన్నారులూ, మహిళలూ విలపిస్తున్న దృశ్యాలు అరాచకానికి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి' అని ధర్మాసనం గుర్తు చేసింది. ఇలాంటి సంద ర్భాల్లో కూల్చివేతలకు పాల్పడిన అధికారుల నుంచి ఇళ్ల, దుకాణాల పునర్నిర్మాణానికి అయ్యే వ్యయం వసూలు చేయాలని కూడా చెప్పింది. ఇతర మార్గదర్శకాలు కూడా రూపొందించింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలైనా ప్రభుత్వాల కళ్లు తెరిపించాలి. కేవలం అయిదేళ్ల కోసం ఎన్నికై అధి కారంలోకొచ్చిన ప్రభుత్వాలు శాశ్వతంగా నిలిచే రాజ్యాంగ విలువలను కాలరాయటం, ఇష్టాను సారం ప్రవర్తించటం తప్పుడు సంకేతాలిస్తుంది. సాధారణ పౌరుల్ని కూడా చట్ట ఉల్లంఘనలకు ప్రోత్సహిస్తుంది. అందుకే ప్రభుత్వాలు ఎంత త్వరగా మేల్కొంటే అంత మంచిది. నాలుగేళ్లు ఆలస్యమైనా సర్వోన్నత న్యాయస్థానంలో బాధితులకు సరైన న్యాయం దక్కటం హర్షించదగ్గది.

# ఈ రాతగాళ్లు సవ్యసాచులు




**(లోకల్ గైడ్):**రెండు చేతులతో సంపాదించే వాళ్లను చూశాం కానీ.. రెండు చేతులతో రాసేపిల్లల్ని చూడాలంటే మధ్యప్రదేశ్ వెళ్లాల్సిందే. సింగ్రౌలీ జిల్లాకు 15 కిలోమీటర్ల దూరంలోని బుధేలా గ్రామంలో వీణావాదిని పబ్లిక్ స్కూల్ ఉంది. 1999 జూలై 8న ఈ పాఠశాలను స్థాపించారు. ఇక్కడి విద్యార్థుల ప్రత్యేకత ఏమిటంటే ఒకేసారి ఐదు భాషల్లో రెండు చేతులను ఉపయోగించి రాయగలరు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు ఈ ద్విచేతి విద్యలో ఆరితేరారు. హిందీ, ఇంగ్లిష్, సంస్కృతం, ఉర్దూ, స్పానిష్ భాషల్లోప్రావీణ్యులు. అలాంటి శిక్షణ పొంది ఇప్పటివరకు 500 మందికి పైగా ఉత్తీర్ణత సాధించారు.. ఇది భారతదేశంలోనే తొలి సవ్యసాచి పాఠశాలగా గుర్తింపు పొందింది. మహాత్మాగాంధీ, మదర్ థెరిస్సా, ఆల్బర్ట్ ఐన్ స్టీన్, రతన్ టాటా, బిల్‌గేట్స్, సచిన్ టెండుల్కర్, బరాక్ ఒబామా వంటి ప్రముఖులు ఎడమ చేత్తో రాసేవారు. పూర్వ రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ రెండు చేతులతో రాయగల నేర్పరి. ఆయన స్ఫూర్తితో తమ విద్యార్థులకు ఈ సృజనను నేర్పినట్లు ప్రిన్సిపాల్ వృంగద్ శర్మ అంటారు. తొలుత సైనికుడిగా ఉన్న ఆయన రాజీనామా చేసి ద్విచేతి విద్యలో శిక్షణ పొందారు. అప్పుడే ఈ పాఠశాలను నెలకొల్పి చిన్న వయసు విద్యార్థులకు రెండు చేతులతో రాయడం నేర్పించడంప్రారంభించారు. నిరంతర సాధనతో ఈ పాఠశాల విద్యార్థులు కేవలం 11 గంటల్లో 24 వేల పదాలు రాయగలరు. రెండు చేతులతో రాయడం వల్ల గుర్తుంచుకునే సామర్థ్యం పెరుగుతుంది. సమయం కూడా ఆదా అవుతుంది. దీన్ని ఆధ్యాత్మిక సాధనగా ఆయన అభివర్ణించారు. యోగ, ధ్యానం ద్వారా ఇది సాధ్యమవుతుంది. అందుకే రోజూ గంట సేపు స్కూల్లో వీటిని సాధన చేయిస్తారు.

### అనువాద బ్రహ్మలు

విద్యార్థులు ఒకటి నుంచి 100 పదాలు ఉర్దూలో 45 సెకన్లు, రోమన్ లో ఒక నిమిషంలో, దేవనాగరి లిపి ఒక నిమిషంలో రాయగలరు. ఒక నిమిషంలో రెండు భాషల నుంచి 250 పదాలను అనువదించగలరు. నిమిషంలో 17 పదాల వరకు రాయగలరు. వారికి ఒక చేత్తో రెండు పదాల పట్టికను, మరో చేత్తో మూడు పదాల పట్టికను రాస్తే సత్తా ఉంది. కొంతమంది పిల్లలను పలకరించినప్పుడు వారు తమ అనుభవాలను పంచుకున్నారు. మూడోతరగతిలో ఉన్నప్పుడు కుడిచేత్తోనే రాసేవారట. తర్వాత ఎడమచేతి వాటం నేర్చుకున్నారు. ఎనిమిదో తరగతికి వచ్చేసరికి ఒకేసారి రెండు చేతులతో.. అది కూడా ఐదు భాషలను మార్చి మార్చి రాసేప్రావీణ్యతను సంపాదించినట్లు చె?్పరు. మానవ మెదడు రెండు భాగాలుగా విభజించి ఉంటుంది. ఆ రెండింటినీ ఒకేసారి ఉపయోగించగలిగేలా ఉపాధ్యాయులు పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అందుకే ఏకకాలంలో రెండు చేతులతో రాయగలరని మనస్తత్వవేత్తలు చెబుతున్నారు.

# ఇదీ యుద్ధమే!



**(లోకల్ గైడ్):**'ట్రంపె'ట్ ఎప్పుడో ఊదాడు. ఈ రోజుతో గడువు ముగిసింది. కేంద్ర బడ్జెట్ నుండే మెల్లిగా వంగడం ప్రారంభించిన మోడీ సర్కార్ పూర్తిగా పాదాభివందనం చేస్తుందో లేదో చూడాలి. కోట్లాది భారతీయ రైతులకు, పాల ఉత్పత్తిదారులకు నష్టం చేసే విధానం అవలంభిస్తుందో లేదో చూడాలి. ఈ బడ్జెట్‌లోనే కొన్నిరకాల అమెరికన్ ఉత్పత్తులపై పన్నులు తగ్గించిన మోడీ ప్రభుత్వం ఎంతకైనా తెగించవచ్చు. చివరికి కొలంబియా వంటి చిన్న లాటిన్ అమెరికా దేశం తన విద్యార్థులకు సంకెళ్ళు వేయకుండా, అమెరికా యుద్ధ విమానం తన దేశంలోకి రాకుండా, తానే యుద్ధ విమానం పంపి తమ దేశ పౌరులను గౌరవప్రదంగా వెనక్కి తెచ్చుకున్న ఘటన చూస్తే మన సర్కార్ ఎంతకైనా దిగజారుతుందేమో అనిపిస్తుంది. మల్లయుద్ధంలాగా, కత్తి యుద్ధంలాగా ఇదీ టారిఫ్‌ల యుద్ధం. మరో ప్రపంచ యుద్ధానికి దారితియ్యొచ్చని కొందరం టున్నారు. ఇప్పుడే జోస్యం చెప్పలేము. కానీ ఒక నిజాన్ని బయటపెట్టింది. ప్రపంచీకరణ నిత్యమనీ, సత్యమనీ నయా ఉదారవాద విధానాలు అన్ని దేశాల్ని కష్టాల వైతరణిని దాటిస్తాయన్న ప్రచారం పరమ బూతుమాట అని తేలిపోయింది. ప్రపంచీకరణంటే పేద, ధనిక దేశాలకు ఉభయ తారకంగా ఉంటుందని ఊదరగొట్టిన మాటలు వట్టివేనని తేల్చేసింది. నేటి ట్రంపు కంపు మాటలు చూస్తే గత 30 ఏండ్లలో అమెరికానే మునిగిపోయిందట. ఆ పేరు మీద ట్రంప్ ప్రారంభించిన టారిఫ్‌ల యుద్ధంగాని, సరైన డాక్యుమెంట్లు లేవని మన దేశంతో సహా అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల పిల్లలను, కార్మికులను గొలుసులతో బంధించి వెనక్కి పంపడంగాని, కెనడా, గ్రీన్‌ల్యాండ్, పనామా, గాజాలను ఆక్రమించుకుంటాననే వలసవాద కోరికను బహిర్గతం చేయటం అమెరికా ఇంతకాలం చెప్పిన సుద్దులన్నీ పోసుకోలు మాటలేనని తేల్చిచెప్తోంది. గ్లోబలైజేషన్ భజన రాయిళ్లు అంతా ఏదో మోటు సామెత చెప్పినట్టు గమ్మున కూచున్నారు. అమెరికాను చూసి 'ఆహా', 'ఓహో' అన్న వారి నోళ్లు పడిపోయినాయి. గ్లోబలైజేషన్‌పై భారతదేశంలో మొదట్నించి పోరాటం చేస్తున్న వర్గ సంఘాలకు నేడు పైచేయి సాధించే అవకాశం వచ్చింది. ఏప్రిల్ 2 నుండి టారిఫ్‌లు వేస్తామన్న దేశాల్లో మనదీ ఒకటి. ముందే చెప్పినట్టు బడ్జెట్ నుండే 55 రకాల అమెరికన్ సరుకులపై టారిఫ్‌లు తగ్గిస్తూ వస్తున్నారు మోడీ సర్కారు వారు. బోర్బన్ విస్కీ, హార్లేడే విడ్‌సన్ మోటారు బైక్‌లపై తగ్గించారు. మొన్న మార్చి 25న ప్రవేశపెట్టిన ఫైనాన్స్ బిల్ సవరణలో గూగుల్ కోసం డిజిటల్ టాక్స్ తగ్గించారు. అనేకరకాల సరుకులపై ఈ పన్ను తగ్గింపును నిర్మలా సీతారామన్ సమర్థించుకున్నారు. అమెరికా నుండి భారత్‌లోకి వచ్చే పెట్రోలియం క్రూడ్‌పై టన్నుకు కేవలం ఒక రూపాయి పన్ను. మొత్తం దిగుమతయ్యే క్రూడ్ పెద్ద మొత్తంలో ఉన్నా దానిపై పన్ను ముష్టి టన్నుకు రూపాయి. అలానే అమెరికా నుండి దిగుమతయ్యే బొగ్గు, ఎల్‌ఎన్‌జీ, విమానాలు మొదలైన వాటిపై కేవలం 2.5 శాతమే పన్ను. నేడు అమెరికా కోరేదేమంటే తన వ్యవసాయ ఉత్పత్తులపైనా, డెయిరీ ఉత్పత్తులపైనా, కొన్ని ముఖ్యమైన మాన్యుఫాక్చర్డ్ సరుకులపైనా పన్నులు తగ్గించాలని పెద్దఎత్తున వత్తిడి చేస్తున్నది. అంటే దేశ జనాభాలో 45శాతం మంది ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారన్న వాస్తవాన్ని గమనంలో పెట్టుకుంటే దీని ప్రభావం ఏమేరకుంటుందో గమనించవచ్చు. తలదించుకుని ఉండే మోడీ సర్కార్‌ని చూసి ట్రంప్ మరిన్ని రాయితీలు డిమాండ్ చేస్తున్నాడు. ఇటీవల అమెరికా కామర్స్ మంత్రి మోడీతో ఏమన్నారంటే నూటనలభై కోట్ల జనం ఉన్నారంటారు, గొప్ప ఆర్థిక వ్యవస్థ ఉందంటారు, మా దగ్గర్నించి నాలుగు జొన్న కంకులు కొనలేరా? అమెరికా రైతులు మీ దగ్గరికి రాలేరు. మీ రైతులు మా దగ్గరికి వస్తారు. అదెలా? అని దబాయిస్తే మొహం కిందికేసుకున్నది మన ప్రతినిధి బృందం. ఇప్పటికే మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, బియ్యం, పప్పులపై టారిఫ్‌లు తగ్గించడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది. అమెరికా కోరినవన్నీ ఇస్తే మన ఫార్మారంగం, ఆటోమొబైల్ రంగం బాగా దెబ్బతింటుంది. పైగా వెనిజులా నుండి ఆయిల్ కొనేవారి నెత్తిన ఇంకో 25 శాతం అదనంగా పన్ను వేస్తామంటున్నాడు ట్రంప్. మన దేశానికి ఇది అదనపు పన్ను పోటు. తోటి జి7 దేశాల్లో ఒకటైన కెనడా అమెరికాకు ఎదురునిలిచింది. మెక్సికో, ఈయూ దేశాలు, చైనా అమెరికాను ఎదిరించి నిలిచాయి. చిన్న, పెద్ద దేశాలు అమెరికా దాష్టీకాన్ని ఏదో ఒక రూపంలో ఎదిరించి నిలుస్తుంటే మన దేశం మన ప్రజల కోసం, ముఖ్యంగా రైతుల కోసం అమెరికా ముందు సాష్టాంగపడరాదు. ఈ యుద్ధంలో గెలవాలి. అమెరికా దాష్టీకాన్ని ఎదిరించి నిలవాలి.



# ఈ లక్షణాలు షుగర్?

## వ్యాధికి సంకేతాలు కావొచ్చు... జాగ్రత్త!

మారిన జీవన శైలితో చాలా మందిలో మధుమేహం సమస్య

మొదట్లో దీనిని గుర్తించలేక తీవ్ర అనారోగ్యాల బారినపడుతున్న ప్రజలు

కొన్ని లక్షణాలను గుర్తించి జాగ్రత్త పడాలని సూచిస్తున్న నిపుణులు

మారిన ఆహార అలవాట్లు, సరిగా నిద్ర లేకపోవడం, శరీరానికి వ్యాయామం లేకపోవడంతో చాలా మంది షుగర్ (మధుమేహం) బారిన పడుతున్నారు. ఇది సైలెంట్ కిల్లర్. పైకి కనబడకుండానే శరీరాన్ని గుల్ల చేసే మహమ్మారి. మధుమేహం ఉన్నవారికి తరచూ మూత్రం రావడం, ఎప్పుడూ దాహంగా అనిపిస్తుండటం వంటి కొన్ని లక్షణాలు ఉంటాయన్న విషయం చాలా మందికి తెలుసు. కానీ మధుమేహనికి మరికొన్ని లక్షణాలు కూడా ఉంటాయని... వాటిని గమనిస్తే, ముందే జాగ్రత్త పడవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.







### చర్మంలో మార్పులు

మధుమేహం బారినపడిన వారి చర్మంలో మార్పులు వస్తాయి. చర్మంపై నల్లటి ప్యాచ్‌లు ఏర్పడతాయి. ముఖ్యంగా చర్మం ముడత పడే భాగాలైన మెడ వెనుక, బాహుమూలాలు, జననేంద్రియాల వంటి చోట చర్మం నల్లగా, మందంగా, గరుకుగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. తరచూ ఇన్ఫెక్షన్లు సోకుతుండటం రక్తంలో అధికంగా చక్కెర స్థాయిలు ఉంటే... శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ పనితీరు దెబ్బతింటుంతతదని నిపుణులు చెబుతున్నారు. దీనితో మధుమేహం బారినపడినవారు తరచూ ఇన్ఫెక్షన్లకు లోనవుతుంటారు. ముఖ్యంగా మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, స్కిన్ ఇన్ఫెక్షన్లు వంటివి తరచూ వస్తుంటాయి. జలుబు కూడా త్వరగా వస్తుందని వివరిస్తున్నారు. ఈ లక్షణాలు తరచూ కనిపిస్తుంటే... వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.

### చిగుళ్ల నుంచి రక్తం కారడం...

దంతాలు, చిగుళ్ల మధ్య సందు పెరగడం, చిగుళ్ల నుంచి తరచూ రక్తం కారడం, నోటి దుర్వాసన వంటివి 'పెరియోడాంటైటిస్' అనే వ్యాధి లక్షణాలు. మధుమేహం ఉన్నవారిలో ఈ సమస్య వచ్చే అవకాశం ఎక్కువని నిపుణులు చెబుతున్నారు. అలాంటి వారు వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

### కంటి చూపులో మార్పులు...

రక్తంలో షుగర్ స్థాయిలు తరచూ హెచ్చుతగ్గులకు గురవుతుండటం వల్ల కంటి చూపులో మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. దృశ్యం మసకగా కనిపించడం, సరిగా ఫోకస్ చేయలేకపోవడం వంటివి అకస్మాత్తుగా మొదలవుతాయని సూచిస్తున్నారు. ఇలాంటప్పుడు నిర్లక్ష్యంగా ఉంటే కంటి చూపు దెబ్బతినే ప్రమాదం ఉంటుందని... తగిన పరీక్షలు చేయించుకుని, మందులు వాడాలని స్పష్టం చేస్తున్నారు.

### వినికిడిలో మార్పులు...

మధుమేహం, అధిక రక్తపోటు కారణంగా చెవి అంతర్భాగంలోని సూక్ష్మ రక్తనాళాలు దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఉన్నట్టుండి వినికిడికి సంబంధించిన మార్పులు తలెత్తుతాయని వివరిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని రకాల ధ్వనులు సరిగా వినపడవని చెబుతున్నారు. మధుమేహానికి సంబంధించిన ఇతర లక్షణాలు కూడా ఉంటే... ముందు జాగ్రత్తగా పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.

### మానసిక స్థితిలో మార్పులు...

మధుమేహం కేవలం శారీరకంగానే కాదు మానసికంగా కూడా సమస్యలను తెస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రక్తంలో షుగర్ స్థాయిలు తరచూ మారిపోతుండటం వల్ల... ఉన్నట్టుండి మూడ్ మారిపోతుండటం (మూడ్ స్వింగ్), చిరాకు, కోపం, దేనిపైనా సరిగా దృష్టిపెట్టలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరిస్తున్నారు.

### తరచూ తిమ్మిర్లు రావడం...

చూడటానికి చిన్న సమస్యే అయినా తరచూ కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు రావడం, సూదులతో గుచ్చుతున్నట్టుగా ఇబ్బంది అనిపించడం కూడా మధుమేహం లక్షణాలేనని నిపుణులు చెబుతున్నారు.

### ఈ విషయం మాత్రం మరవొద్దు

పైన చెప్పినవన్నీ మధుమేహం లక్షణాలే అయినా... మరికొన్ని ఇతర ఆరోగ్య సమస్యలు, వ్యాధుల కారణంగా కూడా తలెత్తే అవకాశం ఉంటుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల ఈ లక్షణాలు కనిపించగానే మధుమేహం అని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచిస్తున్నారు. అలాగని ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని, వైద్య పరీక్షలు చేయించుకుని సమస్యను గుర్తించాలని, మందులు వాడాలని స్పష్టం చేస్తున్నారు.

# రోజుకు అరగంట వ్యాయామంతో జ్ఞాపకశక్తి మెరుగు:


తాజా అధ్యయనంలో వెల్లడి

లండన్ యూనివర్సిటీ కాలేజీ శాస్త్రవేత్తల తాజా అధ్యయనం

50 నుంచి 83 ఏళ్ల వయసున్న 76 మందిపై అధ్యయనం

రోజుకు అరగంట వ్యాయాయం, ఆరు గంటల నిద్ర తర్వాత జ్ఞాపశక్తి మెరుగైనట్టు గుర్తింపు

ది ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ బిహేవియరల్ న్యూట్రిషన్ అండ్ ఫిజికల్ యాక్టివిటీ'లో అధ్యయన వివరాలు



క్రమం తప్పకుండా చేసే వ్యాయామంతో ఒనగూరే ప్రయోజనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రతి రోజూ చేసే వ్యాయామం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతోపాటు టైప్2 డయాబెటిస్ వంటివాటిని దూరంగా ఉంచుతుంది. శరీర బరువును కూడా అదుపులో పెట్టుకోవచ్చు. అయితే, కేవలం అరగంటపాటు వ్యాయామం .. బ్రిస్క్ వాకింగ్, సైక్లింగ్, డ్యాన్సింగ్ వంటివి చేయడం ద్వారా మధ్యవయసు వారు తమ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. గంటల తరబడి వ్యాయామం తర్వాత వారి జ్ఞాపకశక్తి మెరుగవుతుందని గత అధ్యయనాలు చెప్పినప్పటికీ అది ఎంతకాలం అన్న విషయంలో స్పష్టత లేదు. తాజాగా 'ది ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ బిహేవియరల్ న్యూట్రిషన్ అండ్ ఫిజికల్ యాక్టివిటీ'లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. సగటున 50 నుంచి 83 ఏళ్ల మధ్య వయసున్న వారు మధ్యస్థం నుంచి కఠినమైన వ్యాయామం తర్వాత వారి మెదడు చురుకుదానాన్ని పొంది, జ్ఞాపకశక్తిలో గణనీయమైన మార్పును శాస్త్రవేత్తలు గుర్తించారు. తక్కువ సేపు కూర్చోవడం, ఆరుగంటలు, అంతకుమించి హాయిగా నిద్రపోవడం ద్వారా ఒక రోజల్లా వారిలో జ్ఞాపకశక్తి మెరుగైనట్టు లండన్ యూనివర్సిటీ కాలేజీ శాస్త్రవేత్తలు తెలిపారు. మొత్తం 76 మందిపై 8 రోజులపాటు నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయాన్ని వారు గుర్తించారు. రోజుకు అరగంటపాటు వ్యాయాయం, కంటి నిండా నిద్ర తర్వాత వారి జ్ఞాపకశక్తిని పరీక్షించేందుకు ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహించగా మంచి స్కోరు సాధించినట్టు అధ్యయనకారులు తెలిపారు.




## సరైన పోషకాహారం లేక రక్తహీనతతో బాధపడుతున్నవారు ఎందరో...

## ముఖ్యంగా స్త్రీలలో రక్త హీనత సమస్య మరింత ఎక్కువ

## కొన్ని రకాల పళ్లను తరచూ తీసుకుంటే ప్రయోజనం ఉంటుందంటున్న నిపుణులు

మన ఆహార అలవాట్లలో చాలా మార్పులు వచ్చాయి. జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ తినడం ఎక్కువైంది. పైగా ఆల్కాహాల్ వంటి అలవాట్లతో మనం తినే ఆహారం నుంచి పోషకాలు శరీరానికి అందకుండా పోతున్నాయి. దానితో చాలా మందిలో ఐరన్ లోపం ఉంటోంది. ఇది రక్త హీనత సమస్యకు దారి తీస్తోంది. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్య అధికం. రక్త హీనత కారణంగా శరీరంలో నిస్సత్తువ ఆవహిస్తుంది. రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అందువల్ల మనం తీసుకునే ఆహారంలో భాగంగా కొన్ని రకాల పళ్లను చేర్చుకుంటే... ఐరన్ లోపం నుంచి బయటపడొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ వివరాలివిగో...

మల్బరి పళ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా మాంసాహారం తీసుకోనివారికి ఇవి ఎక్కువ ప్రయోజనకరం. ప్రతి 100 గ్రాముల మల్బరి పళ్లలో 2.6 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. రైజిన్స్ (ఎండు ద్రాక్ష)లలో ప్రతి వంద గ్రాములకు 1.9 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలోనూ చక్కెరలు ఎక్కువ. అయితే వీటి విషయంలో మధుమేహం వంటివి ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. ప్రతి వంద గ్రాముల ఖర్జూరాలలో 0.9 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలో సహజ చక్కెరలు ఎక్కువ. ఉదయం పూట స్నాక్స్ గా తీసుకుంటే బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. యాపిల్స్ తోనూ ఐరన్ బాగానే అందుతుంది. ప్రతి వందగ్రాములకు 0.5 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. పుచ్చకాయ (వాటర్ మెలన్)లో ఐరన్ ఎక్కువే. ప్రతి 100 గ్రాముల వాటర్ మెలన్ లో 0.4 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. పైగా శరీరానికి అదనపు పోషకాలు కూడా అందుతాయి. ప్రతి వంద గ్రాముల దానిమ్మ గింజల్లో 0.3 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. అంతేకాదు విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువ. ఇవి శరీరం ఐరన్ ను బాగా సంగ్రహించేందుకు తోడ్పడుతాయి. కివీ పళ్లలోనూ ప్రతి వంద గ్రాములకు 0.3 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలో విటమిన్ సీ చాలా ఎక్కువ. అంజీర్ (ఫిగ్స్)లో ప్రతి వంద గ్రాములకు 0.2 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. దీనిలోని ఫైబర్, ఇతర పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. ఇదే ఎండబెట్టిన అంజీర్ లో ఐరన్ మరింత ఎక్కువగా లభిస్తుంది. ఎండబెట్టిన (డ్రై) ఆప్రికాట్స్ లో ప్రతి వంద గ్రాములకు 2.7 గ్రాముల ఐరన్ లభిస్తుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు ఐరన్ శరీరానికి బాగా అందేలా తోడ్పడతాయి.

## మారిన జీవన శైలితో చాలా మందిలో ఊబకాయం సమస్య

## ముఖ్యంగా పొట్ట, నడుము చుట్టూ పేరుకుపోతున్న కొవ్వుతో ఇబ్బందులు

## కొన్ని రకాల పళ్లలోని పోషకాలు, రసాయన సమ్మేళనాలతో ఆ కొవ్వు కరుగుతుందంటున్న ఆరోగ్య నిపుణులు

## డైటింగ్, వ్యాయామంతోపాటు వీటిని అదనంగా చేర్చుకుంటేనే ప్రయోజనమని స్పష్టీకరణ




మారిన జీవన శైలితో చాలా మంది బరువు పెరిగిపోతున్నారు. ముఖ్యంగా పొట్టచుట్టూ, నడుము వద్ద కొవ్వు పేరుకుపోతోంది. ఊబకాయం ముసురుకుంటోంది. అలాంటివారు బరువు తగ్గేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. మొత్తంగా బరువు తగ్గినా... పొట్ట చుట్టూ ఉన్న కొవ్వు (బెల్లీ ఫ్యాట్) తగ్గడం మాత్రం కష్టమే. అయితే కొన్ని రకాల పళ్లను రోజూ మన ఆహారంలో చేర్చుకుంటే... బెల్లీ ఫ్యాట్ ను కరిగించడానికి తోడ్పడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మొత్తంగా బరువు తగ్గడానికి కూడా వీలవుతుందని సూచిస్తున్నారు. అయితే డైటింగ్, వ్యాయామంతోపాటు అదనంగా ఈ పళ్లను తీసుకుంటేనే ప్రయోజనమని... వాటిని మానేస్తే లాభం ఉండదని స్పష్టం చేస్తున్నారు.

బెర్రీ జాతికి చెందిన పళ్లు... దానిమ్మ

స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప బెర్రీలు వంటి బెర్రీ జాతికి చెందిన పళ్లలో, దానిమ్మ పళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఎక్కువ. ఇవి జీర్ణవ్యవస్థను సరిదిద్దుతాయి. కొవ్వు తగ్గే ప్రక్రియను వేగవంతం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు వాటి గ్లైసిమిక్ ఇండెక్స్ కూడా తక్కువని వివరిస్తున్నారు. ఇక దానిమ్మలోని పాలీఫెనాల్స్ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తాయని చెబుతున్నారు.



### యాపిల్స్...

యాపిల్స్ లో ఫైబర్ ఎక్కువగా, కేలరీలు తక్కువగా ఉంటాయని.. దీనితో కడుపు నిండుగా ఉన్నట్టు అనిపిస్తుందని, శరీరానికి శక్తి తక్కువగా అందుతుందని నిపుణులు చెబుతున్నారు. యాపిల్స్ లో ఉండే పెక్టిన్ అనే ప్రత్యేకమైన ఫైబర్ ఆహారం జీర్ణమయ్యే వేగాన్ని తగ్గించి, ఆకలిని నివారిస్తుందని వివరిస్తున్నారు.

### అవకాడోలు...

వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, ఇతర రసాయన సమ్మేళనాలు శరీరంలో ఇన్ ఫ్లమేషన్‌ను తగ్గించి, కొవ్వులను కరిగించే హార్మోన్ల ఉత్పత్తిని పెంచుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### నారింజ పళ్లు...

వీటిలో కేలరీలు తక్కువ, విటమిన్ సీ చాలా ఎక్కువని... శరీరంలో జీవక్రియలను వేగవంతం చేసి కొవ్వు తగ్గేందుకు తోడ్పడుతాయని నిపుణులు చెబుతున్నారు. నారింజ పళ్లలో అధికంగా ఉండే ఫైబర్... కడుపు నిండుగా ఉన్న భావన కలిగించి, ఆకలిని తగ్గిస్తుందని వివరిస్తున్నారు. బొప్పాయిలోని పాపైన్ అనే ఎంజైమ్ మన జీర్ణ వ్యవస్థను సరిదిద్ది, పొట్టచుట్టూ ఉన్న కొవ్వును తగ్గించేందుకు దోహదపడుతుందని వివరిస్తున్నారు.

దబ్బపండు (గ్రేప్ ఫ్రూట్)లో ఉండే ఎంజైమ్ లు శరీరంలో షుగర్ స్థాయిలు, ఇన్సులిన్ విడుదలను నియంత్రిస్తాయని.. కొవ్వు కరిగేందుకు తోడ్పడుతాయని నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయ (వాటర్ మెలన్)లో ఉండే అర్జినైన్ అనే అమైనో యాసిడ్ శరీరంలో కొవ్వును కరిగించే ప్రక్రియను వేగవంతం చేస్తుందని వివరిస్తున్నారు. పైనాపిల్ లో ఉండే బ్రమెలీన్ ఎంజైమ్ మన జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపర్చి, కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుందని... కొవ్వు తగ్గేందుకు తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# 20 ఏళ్లు అయినా అదే అందం..!

మిల్కీ బ్యూటీ తమన్నా టాలీవుడ్ లో శ్రీ సినిమాతో ఎంట్రీ ఇచ్చి దాదాపుగా 20 ఏళ్లు అవుతుంది. ఇప్పటి వరకు ఆమె అందం ఏమాత్రం తగ్గలేదు అంటూ తాజా ఫోటోలను చూస్తే అర్థం అవుతుంది. మొదటి సినిమా తో పోల్చితే ఇప్పుడు అంతకు మించి అందంగా ఉంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఎక్కువగా పాపులారిటీని సొంతం చేసుకుంది. సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఎక్కువ సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ దూసుకు పోతుంది అంటూ కామెంట్స్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. బాహుబలి తర్వాత తమన్నా పనైపోయిందని అనుకుంటున్న సమయంలో ఎప్పటికప్పుడు తన క్రేజ్ ను, తన స్టార్‌డంను నిరూపించుకుంటూ వరుసగా సినిమాల్లో నటిస్తూ వస్తుంది. తాజాగా ఈ అమ్మడు స్త్రీ 2, వేద సినిమాల్లో నటించడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆ రెండు సినిమాల్లోనూ స్పెషల్ అప్పియరెన్స్ అయినప్పటికీ ఆ సినిమాల క్రెడిట్ ఈమె స్థాయిని మరింతగా పెంచాయి అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు చూసి చాలా మంది ఫ్యాన్స్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి 20 ఏళ్లు కావస్తోంది, నాలుగు పదుల వయసుకు చేరువ అయినా ఇంతటి అందం ఏంట్రా బాబు అంటూ ప్రతి ఒక్కరూ షాక్ అవుతున్నారు. స్టార్ హీరోలకు ఇప్పటికీ సరి జోడీ అన్నట్లుగా అందంగా ఉన్న తమన్నా ను స్టార్ హీరోలు ఎక్కువగా పరిగణలోకి తీసుకోకున్నా ఎప్పుడు బిజీగానే ఉంటుంది. ఈ మధ్య కాలంలో ఈమె తెలుగు లో కంటే ఎక్కువ ఇతర భాషల్లో కనిపిస్తూ ఉంది. హీరోయిన్ గానే కాకుండా ఇతర ముఖ్య పాత్రల్లో, ఐటెం సాంగ్స్ లో నటించడం ద్వారా ఈ అమ్మడు రెగ్యులర్ గా వైరల్ అవుతూనే ఉంది. ఇప్పుడు అందమైన ఫోటోలతో వైరల్ అవుతోంది. మిల్కీ బ్యూటీ తమన్నా మెరుపుల డ్రెస్ లో మెరుపులు మెరిపిస్తోంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. క్లీ వేజ్ షో తో అదరగొట్టిన ఈ అమ్మడు పాతికేళ్ల పడుచు అమ్మాయి మాదిరిగా ఉంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. నెట్టింట ఈ అమ్మడు షేర్ చేస్తున్న ఫోటోలు, వీడియోలు మరోసారి ఆమె స్థాయిని పెంచాయి అనడంలో సందేహం లేదు. టాలీవుడ్ లో సుదీర్ఘ ఇన్నింగ్స్ తో సినిమాలు చేసిన హీరోయిన్స్ చాలా తక్కువ మంది ఉన్నారు. వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. ప్రస్తుతం టాలీవుడ్ లో పెద్ద సినిమాలు చేయడం లేదు, కానీ భవిష్యత్తులో వరుసగా సినిమాలు చేస్తుందనే నమ్మకం ను వ్యక్తం చేస్తున్నారు ఆమె ఫ్యాన్స్. మరి ఫ్యాన్స్ కోరుకున్నట్లుగా తమన్నా మళ్లీ బిజీ అయ్యేనా చూడాలి.





# నాని 'ప్యారడైజ్'..

## మామూలు కౌంటర్ ఇవ్వలేదుగా..




టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని.. వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. అందులో ఒకటి ప్యారడైజ్. దసరాతో మంచి హిట్ ను నానికి అందించిన శ్రీకాంత్ ఓదెల.. ప్యారడైజ్ కు దర్శకత్వం వహిస్తున్నారు. సికింద్రాబాద్ బ్యాక్ డ్రాప్ తో తెరకెక్కుతున్న ఆ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో సుధాకర్ చెరుకూరి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి మేకర్స్ రిలీజ్ చేసిన రా స్టేట్ మెంట్ (వీడియో) వేరే లెవెల్ రెస్పాన్స్ అందుకుంది. యూట్యూబ్ లో అత్యధిక వ్యూస్ సాధించి రికార్డు సృష్టించింది. సినిమాపై అంచనాలు పెంచేసింది. తిరుగుబాటు, నాయకత్వంతో పాటు తల్లీ కొడుకుల అనుబంధం నేపథ్యంలో మూవీ తెరకెక్కిస్తున్నట్లు క్లారిటీ ఇచ్చేసింది. ముఖ్యంగా నానిని రెండు జళ్లతో చూపించిన తీరు ఆకర్షణగా నిలిచింది. నేచురల్ స్టార్ రా రస్టిక్ లుక్ అదిరిపోయింది. అయితే తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ, బెంగాలీ భాషలతో పాటు ఇంగ్లీష్, స్పానిష్ లాంటి విదేశీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 26న సినిమా విడుదల కానుంది. ఆ విషయాన్ని మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. కానీ కొద్ది రోజులుగా సినిమాపై సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. స్క్రిప్ట్ విషయంలో నాని ఆసక్తిగా లేరని, బడ్జెట్ కూడా ఎక్కువ కావడం వల్ల ప్రాజెక్ట్ ఆగిపోయిందంటూ వార్తలు వచ్చాయి. దీంతో మూవీ టీమ్ రెస్పాండ్ అయింది. కాస్త ఘాటుగానే స్పందించింది. రూమర్స్ క్రియేట్ చేసే వారిని జోకర్స్ తో పోల్చింది. ది ప్యారడైజ్ మూవీ వర్క్స్ అనుకున్న విధంగా జరుగుతున్నాయని మూవీ టీమ్ చెప్పింది. ఎంత గొప్పగా మూవీ రెడీ అవుతుందో త్వరలో చూద్దురు.. అప్పటి వరకు రూమర్స్ క్రియేట్ చేస్తూ బతకండని ఎద్దేవా చేసింది. గజరాజు నడుస్తుంటే గజ్జి కుక్కలు అరుస్తుంటాయి కదా! అంటూ సామెతను గుర్తు చేసింది. సినిమాపై అభిమానులు చూపిస్తున్న ప్రేమను గమనిస్తున్నామని చెప్పింది. అదే సమయంలో రూమర్స్ క్రియేట్ చేసేవారిని కూడా అబ్జర్వ్ చేస్తున్నామని, వాటితో ఒక శక్తిగా ఎదుగుతామని తెలిపింది. టాలీవుడ్ గర్వించే సినిమాగా ప్యారడైజ్ ఉంటుందని చెప్పింది. తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారంతా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు పేర్కొంది. మంచి అవుట్ పుట్ తో వస్తామని, తామంతా మూవీ కోసం అంతా కష్టపడుతున్నట్లు వెల్లడించింది. ప్రేక్షకులను కొత్త వరల్డ్ లోకి తీసుకెళ్తామని హామీ ఇచ్చింది. మరి ప్యారడైజ్ ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# అప్పుడే 29 ఏళ్లా? అసలు నమ్మబుద్ధి కావడం లేదు!



హీరోయిన్ రష్మిక మందన్నా చలనచిత్ర పరిశ్రమలో బిజీ హీరోయిన్‌గా మారిపోయింది. యానిమల్, పుష్ప 2: ద రూల్, ఛావా.. ఇలా వరుస బ్లాక్‌బస్టర్స్ అందుకుని బాక్సాఫీస్ క్వీన్‌గానూ మారింది. అయితే రంజాన్ పండక్కి రిలీజైన హిందీ సినిమా సికందర్ మాత్రం అంచనాలను అందుకోలేకపోయింది.

### నా విషయంలో నిజం కాదు

అయితేనేం.. ఈ బ్యూటీ చేతిలో ప్రస్తుతం మూడు సినిమాలున్నాయి. ఎంత బిజీగా ఉన్నా సరే సోషల్ మీడియా ద్వారా అభిమానులతో నిత్యం టచ్‌లో ఉంటుంది. మరో మూడు రోజుల్లో రష్మిక మందన్నా బర్త్‌డే (ఏప్రిల్ 4). ఈ సందర్భంగా ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఓ పోస్ట్ పెట్టింది. 'ఇది నా బర్త్‌డే మంత్.. చాలా ఎగ్జయిట్‌గా ఉన్నాను. వయసు పెరిగే కొద్దీ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలన్న ఆసక్తి సన్నగిల్లుతుందని విన్నాను.

### నమ్మబుద్ధి కావట్లే

కానీ నా విషయంలో మాత్రం అది నిజం కాదు. ఏ యేటికాయేడు నా బర్త్‌డే జరుపుకునేందుకు మరింత సంతోషంగా, ఆతృతగా ఎదురుచూస్తున్నాను. అప్పుడే నాకు 29 ఏళ్లు వచ్చేస్తున్నాయంటే నమ్మబుద్ధి కావడం లేదు. గడిచిన ఏడాదిలో సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్నాను. అందుకోసమైనా ఈ బర్త్‌డే సెలబ్రేట్ చేసుకోవాల్సిందే!' అని రాసుకొచ్చింది.

# ఫూల్ సైడ్ నటాషా ఒంపుల్ సొంపుల్

ఫూల్ సైడ్ పార్టీల్లో చెలరేగిపోవడం నటాషా స్టాంకోవిక్ కి కొత్తేమీ కాదు. హార్దిక్ పాండ్యాతో



ప్రేమాయణానికి ముందు ఈ బ్యూటీ హిందీ చిత్రసీమ, బుల్లితెర అనుబంధంతో అప్పట్లోనే రెచ్చిపోయేది. ఇక పెళ్లి తర్వాత నటాషా స్టాంకోవిక్ కొంత ప్రయివేట్ లైఫ్ ని స్థబ్దుగా గడిపేసింది కానీ, ఇప్పుడు మరోసారి తిరిగి చెలరేగిపోతోందని తాజాగా విడుదలైన సోషల్ మీడియా ఫోటోలు వీడియోలు చెబుతున్నాయి. తాజాగా పూల్ సైడ్ ట్రీట్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. హార్థిక్ పాండ్యా నుంచి విడిపోయిన తర్వాత నటాషా పూర్తిగా క్రైసిస్ లో పడిందన్న వాదనకు ఇది చెక్ పెడుతోంది. నటాషా ఫుల్ స్వింగ్ లో ఉంది. పూర్తిగా చిల్లింగ్ గా కనిపించింది. ఒంటరిగా ఉన్నా కానీ, తన ప్రయివేట్ లైఫ్ ని నచ్చినట్టు ఎంజాయ్ చేస్తోంది. ప్రస్తుతం నటాషా పూల్ సైడ్ ట్రీట్ కి సంబంధించిన ప్రత్యేక ఫోటోలను యువతరం అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. నటాషా ఒంపు సొంపుల విందు కళ్ల ముందు సాక్ష్యాత్కరించగా, దీనిపై అభిమానుల నుంచి ఘాటైన కామెంట్లు వచ్చి పడుతున్నాయ్. నటాషా టూ హాట్ గా ఉందంటూ పలువురు కామెంట్ చేస్తున్నారు. క్రికెటర్ హార్థిక్ పాండ్యా నుంచి విడిపోయిన నటాషా, ఇటీవలే వారి కుమారుడు అగస్త్యను హార్థిక్ చెంత విడిచి వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి బీచ్ సైడ్ వెకేషన్ ని నటాషా ఒక రేంజులో ఎంజాయ్ చేస్తోంది.

# టూపీస్ లో సింగ్ బ్యూటీ రంజు రంజుగా!



సామాజిక మాధ్యమాల వెల్లువలో పరిచయం లేని భామలు కూడా ఊహించని రీతిలో పాపులర్ అవుతు న్నారు. పరిశ్రమలో పాక్షికంగా కెరీర్ ని సాగించే భామలు తమని ఇన స్టా..ట్విటర్ లో ప్రచారం చేసుకుం టూ కొత్త అవకాశాలు అందుకుంటున్నారు. ఇండస్ట్రీతో ఆమాత్రం పరిచయమున్న భామలైతే అదనపు పాపులారిటీ కోసం సామాజిక మాధ్యమాల్ని ఆశ్రయిస్తున్నారు. వెడెక్కించే హాట్ ఫోటో షూట్లను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసి యువతరంలో హాట్ టాపిక్ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఎందరో టాప్ మోడల్స్ హీరోయిన్లగా ప్రమోట్ అయ్యారు. తాజాగా హాట్ మోడల్ గా పేరు గాంచిన టీవీ నటి..సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్స్ ర్ రుహి సింగ్ మరో ఫోటోతో వేడెక్కించే పని పెట్టుకుంది. హీటెక్కించే టూపీస్ ఫోటోని స్పా స్పేస్ నుంచి ఇన్ స్టాగ్రమ్ లో కి వదిలిందిలా. డార్క్ కలర్ టూపీస్ లో ఇలా పాలరాతి అందంపై పరిమళించింది. తలను నేలపై పెట్టి, వెన్ను పూసను పైకి లేపింది. కాళ్లను సగం మడత పెట్టింది. తల వెనుక వైపుగా చేతులు చాచుకుంది. రెండు కళ్లు మూసి అలా కాసేపు భూలోకం వదిలి మరో లోకానికి వెళ్లిపోయింది. ఇందులో అమ్మడు స్కిన్ షోని హైలైట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. రుహి ఫాలోవర్స్ అమ్మడి అందాలు తనివి తీరా ఆస్వాదిస్తున్నారు. రుహిసింగ్ ఇప్పటికే అడపాదడపా వెబ్ సిరీస్ లు చేసింది. కానీ అవేవి అమ్మడని పెద్దగా హైలైట్ చేయలేదు. సరైన హాట్ సిరీస్ ఒకటి పడితే! రుహి సత్తా చాటుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే మ్యూజిక్ వీడియోల్లోనూ మెరుస్తోంది. ఈ ఏడాది %-%సోషల్ కరెన్సీ%-% అనే రియాలిటీ షోలో కంటెస్టెంట్ గా సందడి చేసింది.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499